అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :74 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ గురువారం- 06 - నవంబర్- 2025

## రేవంత్ రెడ్డి సవాల్‌పై కిషన్ రెడ్డి ఘాటు స్పందన



- ముందు ఆరు గ్యారంటీల అమలుపై చర్చకు రావాలని కిషన్ రెడ్డి డిమాండ్
- కాళేశ్వరం విచారణ తమ ఎన్నికల హామీ కాదని వ్యాఖ్య
- తమపై అనవసర ఆరోపణలు మానుకోవాలని రేవంత్‌కు హితవు
- కేసీఆర్, హరీశ్‌ను అరెస్ట్ చేయాలంటూ గతంలో సవాల్ విసిరిన సీఎం

## బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఒప్పందం ఉందన్న ముఖ్యమంత్రి

**జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ మైనారిటీలకు భరోసా ఇచ్చారని వెల్లడి**

- బీజేపీలో బీఆర్ఎస్ విలీనమయ్యే పరిస్థితి ఉంది.. ఈ విషయాన్ని కవిత చెప్పారు
- బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ బీజేపీకి తాకట్టు పెట్టారని విమర్శ



మిగతాది 2లో

హైదరాబాద్ : బీజేపీలో బీఆర్ఎస్ విలీనమయ్యే అవకాశం ఉందని, ఈ విషయాన్ని గతంలో కల్వకుంట్ల కవిత చెప్పారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ బీజేపీకి తాకట్టు పెట్టారని ఆయన విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో మైనార్టీలను మభ్యపెట్టడానికి కుట్ర జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు బుధవారం ముఖ్యమంత్రిని కలిసి తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.

## 'జూబ్లీహిల్స్ ప్రగతి నివేదిక' విడుదల చేసిన కేటీఆర్...

- కేసీఆర్ నిర్మించిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోనే ఈరోజు కూర్చుంటున్నారన్న కేటీఆర్
- హైదరాబాద్ నగరాన్ని కేసీఆర్ అత్యంత భద్రత కలిగిన నగరంగా తయారు చేశారన్న కేటీఆర్
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక క్రైమ్ రేట్ పెరిగిందన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

### రేవంత్ రెడ్డికి సవాల్



హైదరాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జూబ్లీహిల్స్‌లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక నివేదికను విడుదల చేశారు. 'జూబ్లీహిల్స్ ప్రగతి నివేదిక' పేరుతో తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా, గత రెండేళ్లలో నగరంలో ఒక్క ఫ్లైఓవర్ అయినా నిర్మించారా అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ నాయకత్వంలో నిర్మించిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోనే రేవంత్ రెడ్డి మిగతా..2లో

## ఓటు చోరీతోనే బిహార్‌లో ప్రభుత్వ ఏర్పాటు



- బిహార్ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ప్రియాంక గాంధీ
- 20 ఏళ్ల పాలనపై ప్రజలు విసుగుచెందారని తెలుసుకున్న ఎన్‌డీఏ,

## తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో 100 శాతం టీవీకేదే గెలుపు



- అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ డీఎంకే, టీవీకే మధ్యే ఉంటుంది
- నటుడు విజయ్ ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవాలనే అంశంపై నిర్ణయం విజయ్‌దే: టీవీకే

ఢిల్లీ : తమిళనాడులో అధికార డీఎంకే పార్టీకి బలమైన ప్రత్యామ్నాయం టీవీకే అని ఆ పార్టీ చీఫ్ , సినీ నటుడు విజయ్ అన్నారు. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ డీఎంకే, టీవీకే మధ్యే ఉంటుందని తెలిపారు. ఆ పోరులో టీవీకే 100 శాతం గెలుపొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. కరూర్ తొక్కిసలాట ఘటనపై ఏక సభ్య కమిషన్‌ను తొందపాటుగా నియమించడాన్ని ప్రజలు ప్రశ్నిస్తున్నారని వ్యాఖ్యానించారు. మహాబలిపురంలో టీవీకే పార్టీ ప్రత్యేక జనరల్ కౌన్సిల్ మీటింగ్‌లో మిగతా..2లో

## 1,314 మంది అభ్యర్థులు 3.75కోట్ల మంది ఓటర్లు

**బిహార్ తొలి విడత సమరానికి అంతా రెడీ**

- తొలిసారి బిహార్ బరిలో రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ సారథ్యంలోని జనసురాజ్ పార్టీ
- అధికారం నిలబెట్టుకోవాలని పావులు కదుపుతున్న




బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే, మళ్లీ పీఠం దక్కించుకోవాలని

ఢిల్లీ : బిహార్ తొలి విడత సమరానికి రంగం సిద్ధమైంది. 243 స్థానాలకుగాను తొలి దశలో 121 నియోజకవర్గాలకు గురువారం ఓటింగ్ జరగనుంది. ఇందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. అధికారం నిలబెట్టుకోవాలని పావులు కదుపుతున్న బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే, మళ్లీ పీఠం దక్కించుకోవాలని సర్వశక్తులు ఒడ్డుతున్న నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ మధ్య గట్టిపోటీ నెలకొంది. అయితే రాజకీయ వ్యూహకర్త మిగతా..2లో

## కూటమి ప్రభుత్వంలోనే రైతుకు న్యాయం

- ఖరీఫ్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు
- రైతులకు 24 గంటల్లోనే నగదు జమ చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్న మంత్రి
- గత ప్రభుత్వం రూ.1,670 కోట్ల బకాయిలు పెట్టిందని ఆరోపణ
- జనవరి నుంచి కార్డుదారులకు రూ.18కే కిలో గోధుమపిండి పంపిణీ
- రైతులకు ఉచితంగా 50 వేల టార్పాలిన్‌లు అందజేత
- ఈ-క్రాప్ నమోదు చేసినా ధాన్యం కొంటామని రైతులకు భరోసా



అమరావతి : కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతోనే రైతులకు నిజమైన న్యాయం జరుగుతోందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మిగతా..2లో

## భారత మహిళల ప్రపంచకప్ విజయంపై పాక్ మాజీ కెప్టెన్ రషీద్ లతీఫ్ ప్రశంసలు

- ఈ గెలుపు పాకిస్థాన్‌లోని అమ్మాయిలకు కూడా స్ఫూర్తినిస్తుందని వ్యాఖ్య
- క్రీడలకు దూరంగా ఉంచే కుటుంబాల ఆలోచనలో మార్పు వస్తుందని ఆశాభావం
- బీసీసీఐ మద్దతుతో మహిళల క్రికెట్ మరింత ఉన్నత స్థాయికి చేరుతుందని వెల్లడి
- రిచా ఘోష్ పవర్‌ఫుల్ హిట్టర్ అని, మ్యాచ్‌ను మలుపు తిప్పగలదని కితాబు
- ఫైనల్లో 5 వికెట్లు తీసిన దీప్తి శర్మ ప్రదర్శన అద్భుతమన్న లతీఫ్




భారత మహిళల క్రికెట్ జట్టు వన్డే ప్రపంచకప్ గెలవడంపై పాకిస్థాన్ మాజీ కెప్టెన్ రషీద్ లతీఫ్ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ చారిత్రక విజయం కేవలం భారత్‌లోనే కాకుండా, పాకిస్థాన్ వంటి దేశాల్లోని ఎందరో వర్ధమాన క్రీడాకారిణులకు స్ఫూర్తినిస్తుందని అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా, క్రీడల్లోకి రావడానికి కుటుంబాల నుంచి ఆంక్షలు ఎదుర్కొనే అమ్మాయిలకు ఈ గెలుపు ఒక కొత్త మార్గాన్ని చూపుతుందని అన్నాడు. మిగతా..2లో

## విజయవాడలో 'వసంతం-2025' చేనేత ఎగ్జిబిషన్ ప్రారంభం



- ముఖ్య అతిథిగా మంత్రి నారా లోకేశ్
- 'కొత్తూరు వసంత వర్ణ' నూతన బ్రాండ్ ఆవిష్కరణ
- సహజసిద్ధ రంగులతో తయారైన కొత్త బ్రాండ్

## అభివృద్ధి పనులపై ఫోకస్ పెట్టండి.. అధికారులకి పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు

- ఏపీలో జరుగనున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.
- ఏపీ సచివాలయంలో మొంథా తుపాను నష్టం, అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.



మిగతాది 2లో

అమరావతి, నవంబరు5 : ఏపీలో జరుగనున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఏపీ సచివాలయంలో మొంథా తుపాను నష్టం, అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇవాళ(బుధవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకి డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదిపై హై లెవెల్ వంతెనతో దీవుల్లోని గ్రామాలు అనుసంధానం చేసేలా వంతెన నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు పవన్ కల్యాణ్. ఏపీ ప్రభుత్వ నిధులతోపాటు, సాస్కీ పథకం నిధులు మంజూరుకు నిర్ణయం తీసుకున్నామని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో అవనిగడ్డ పరిధిలో అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల పునరుద్ధరణ చేసినట్లు తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పుకొచ్చారు. అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిన అభివృద్ధి పనులకూ మోక్షం

## జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై ఏపీ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై స్పెషల్ ఫోకస్ పెట్టింది.
- ఇందులో భాగంగానే ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో అమరావతి సచివాలయంలో జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై మంత్రుల బృందం బుధవారం సమావేశమైంది.
- ఈ నేపథ్యంలో గత జగన్ ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజనను సరిదిద్దడంపై మంత్రులు చర్చిస్తున్నారు.

అమరావతి, నవంబరు5 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్ వ్యవస్థీకరణ పై స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో అమరావతి సచివాలయంలో జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై మంత్రుల బృందం ... (గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్) ఇవాళ(బుధవారం) సమావేశమైంది. ఈ భేటీకి మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, నిమ్మల రామానాయుడు,



మొదటి పేజి తరువాయి

## జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై ఏపీ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్

బీసీ జనార్దన్ రెడ్డి, వంగలపూడి అనిత పాల్గొన్నారు. వర్చువల్‌గా మంత్రి నారాయణ, సత్య కుమార్ యాదవ్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రులు చర్చిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత జగన్ ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజనను సరిదిద్దడంపై మంత్రులు మాట్లాడుతున్నారు. జిల్లాల విభజన వల్ల ఉన్న ఇబ్బందులను తీరుస్తామని ఎన్నికల సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ మేరకు జీవోఎం (గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్) ఏర్పాటు చేసి కార్యాచరణ చేపట్టారు. ఇప్పటికే జీఎంవో ప్రాథమికంగా ఇచ్చిన నివేదికపై కొన్ని మార్గదర్శకాలు సీఎం చంద్రబాబు ఇచ్చిన విషయం తెలిసిందే. మండలాలు, పంచాతీయలు విభజన చేయకుండా నియోజకవర్గమంతా ఒకే డివిజన్‌లో ఉండాలని ఇప్పటికే జీఎంవో నిర్ణయించింది. ఈరోజు మంత్రుల బృందం సమావేశమై తుది నివేదికను రూపొందించి సీఎం చంద్రబాబుకు మంత్రివర్గ ఉప సంఘం అందజేయనుంది. కేంద్ర ప్రభుత్వం చేయబోయే జనగణనకు ముందే నివేదిక ఇచ్చేందుకు జీవోఎం ప్రయత్నిస్తోంది. ఈ నెల 10వ తేదీన జరిగే కేబినెట్ సమావేశంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణపై కీలక చర్చలు జరిపి మంత్రివర్గ ఉప సంఘం సిఫారసులకు ఆమోదం తెలిపే అవకాశాలు ఉన్నాయి.

## విజయవాడలో 'వసంతం -2025' చేనేత ఎగ్జిబిషన్ ప్రారంభం

అమరావతి : విజయవాడ నగరంలోని ఎంజీ రోడ్డులో ఉన్న శ్రీ శేషసాయి కల్యాణ వేదికలో ఏర్పాటు చేసిన 'వసంతం-2025' చేనేత, చేతివృత్తుల ప్రదర్శనను రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ బుధవారం ప్రారంభించారు. క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన సహజ రంగులతో తయారుచేసిన 'కొత్తూరు వసంత వర్ణ' అనే నూతన చేనేత బ్రాండ్‌ను ఆవిష్కరించారు. ఈ ప్రదర్శనలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన చేనేత కళాకారులు, చేతివృత్తుల వారు రూపొందించిన ఉత్పత్తులను 70కి పైగా స్టాళ్లలో ప్రదర్శనకు ఉంచారు. ప్రదర్శనను ప్రారంభించిన అనంతరం మంత్రి లోకేశ్ అక్కడి స్టాళ్లను సందర్శించి, ఉత్పత్తులను పరిశీలించారు. కళాకారులతో మాట్లాడి వారి నైపుణ్యాన్ని అభినందించారు. దీనిపై మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ, "క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను ప్రారంభించడం సంతోషంగా ఉంది. ఇక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించాను. మన కళాకారుల ప్రతిభ అద్భుతంగా ఉంది. ప్రకృతి సహజసిద్ధ రంగులతో తయారుచేసిన 'కొత్తూరు వసంత వర్ణ' బ్రాండ్‌ను ఆవిష్కరించడం ఆనందదాయకం" అని తెలిపారు. చేనేత కళకు, చేతివృత్తుల వారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

## భారత మహిళల ప్రపంచకప్ విజయంపై పాక్ మాజీ కెప్టెన్ రషీద్ లతీఫ్ ప్రశంసలు

నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో ఆదివారం రాత్రి జరిగిన ఫైనల్లో హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత జట్టు, దక్షిణాఫ్రికాను ఓడించి తొలిసారి విశ్వవిజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఐఏఎన్ఎస్‌తో మాట్లాడుతూ రషీద్ లతీఫ్ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "భారత మహిళలు అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. వారికి మా తరపున అభినందనలు. పాకిస్థాన్‌లో ఇప్పటికీ చాలా మంది అమ్మాయిలు క్రీడల్లోకి రావడానికి కుటుంబాల నుంచి ఆంక్షలు ఎదుర్కొంటున్నారు. భారత్‌లోని కొన్ని ప్రాంతాల్లో కూడా ఇలాంటి పరిస్థితి ఉండవచ్చు. కానీ, టీమిండియా విజయం అలాంటి పరిస్థితులను మెరుగుపరచడానికి సహాయపడుతుంది" అని వివరించాడు. బీసీసీఐకి ఉన్న సామర్థ్యంతో మహిళల క్రికెట్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లగలదని లతీఫ్ విశ్వాసం వ్యక్తం చేశాడు. "సచిన్ టెండూల్కర్, రోహిత్ శర్మ వంటి దిగ్గజాలు ఫైనల్‌కు హాజరుకావడం మహిళల క్రికెట్‌కు ఎంత ప్రాధాన్యత పెరిగిందో చూపిస్తోంది. ఇది ఆరంభం మాత్రమే. ఈ విజయం ఒక్కదానితోనే సరిపెట్టుకోకుండా, భవిష్యత్తులో వారు మరిన్ని గొప్ప విజయాలు సాధించాలి" అని ఆకాంక్షించాడు. ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్‌లో టీమిండియా రికార్డు ఛేదనను లతీఫ్ ప్రత్యేకంగా ప్రస్తావించాడు. "రిచా ఘోష్ చాలా పవర్‌ఫుల్ ప్లేయర్. ఆమె ఆడిన చిన్న ఇన్నింగ్స్‌లే మ్యాచ్ గమనాన్ని మార్చేశాయి. ఆమె జట్టుకు విజయాలు అందించగల స్టార్ ప్లేయర్" అని కొనియాడాడు. ఇక ఫైనల్లో దీప్తి శర్మ ప్రదర్శనను అద్భుతమని అభివర్ణించాడు. "దీప్తి 5 వికెట్లు పడగొట్టింది. కీలక సమయంలో భాగస్వామ్యాన్ని విడదీసి భారత్‌ను తిరిగి పోటీలోకి తెచ్చింది. ఆమె సరైన సమయంలో వికెట్లు తీయడం వల్లే భారత్ సునాయాసంగా గెలిచింది" అని లతీఫ్ విశ్లేషించాడు

## బీజేపీలో బీఆర్ఎస్ విలీనమయ్యే పరిస్థితి ఉంది.. ఈ విషయాన్ని కవిత చెప్పారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్ జోడో యాత్ర ద్వారా దేశంలోని మైనారిటీలకు రాహుల్ గాంధీ భరోసా ఇచ్చారని అన్నారు. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించి 3 నెలలైనా స్పందించలేదని విమర్శించారు. ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ ఇంకా అనుమతి ఇవ్వలేదని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఒప్పందం లేకపోతే ఎందుకు అనుమతించడం లేదని ప్రశ్నించారు.

## బ్లీహిల్స్ ప్రగతి నివేదిక' విడుదల చేసిన కేటీఆర్...

ఈరోజు కూర్చుని మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. హైదరాబాద్ నగరాన్ని అత్యంత భద్రత కలిగిన నగరంగా బీఆర్ఎస్ ప్రభుత్వం తీర్చిదిద్దిందని అన్నారు. అయితే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో క్రైమ్ రేటు 41 శాతం, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 60 శాతం పెరిగిందని ఆయన ఆరోపించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పట్టపగలు నేరాలు జరుగుతున్నాయని, పారిశ్రామికవేత్తల తలకు తుపాకులు పెట్టి బెదిరించే పరిస్థితులు నెలకొన్నాయని ఆయన అన్నారు. నగరంలో తుపాకీ సంస్కృతి పెరిగిందని విమర్శించారు. రాష్ట్రానికి రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రి, హోంమంత్రి అయినా, ఆయన చేతిలో పవర్ కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. ముంబై పోలీసులు వచ్చి చర్లపల్లిలో రూ. 12 వేల కోట్ల డ్రగ్స్ పట్టుకున్నారంటే ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. హైదరాబాద్ నగరాన్ని ఎవరు చెత్త నగరంగా మార్చారో చర్చకు రావాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ లేకుంటే ముస్లింలు లేరనే అభిప్రాయం రేవంత్ రెడ్డికి ఉందని, ఈ భ్రమ నుంచి ముఖ్యమంత్రి బయటకు వస్తే మంచిదని హితవు పలికారు. మనది లౌకికవాద దేశమని అన్నారు. దీనిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నా లేకపోయినా ముస్లింలు ఉంటారని అన్నారు.

## రేవంత్ రెడ్డి సవాల్‌పై కిషన్ రెడ్డి ఘాటు స్పందన

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు అరెస్టుల సంగతి పక్కనపెట్టి, ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై చర్చకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. తమపై అనవసర ఆరోపణలు చేయడం మానుకుని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. "కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన డిక్లరేషన్లు, 420 హామీలపై చర్చకు సిద్ధమా? కాళేశ్వరం కేసుపై విచారణ జరిపిస్తామని మేం ఎన్నికల్లో హామీ ఇవ్వలేదు. ముందు మీరు ఇచ్చిన హామీల గురించి మాట్లాడండి. ఆ తర్వాత మిగతా విషయాలు చర్చిద్దాం" అని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య రహస్య ఒప్పందం ఉందని, అందుకే కాళేశ్వరం కేసులో కేసీఆర్, హరీశ్‌రావులను సీబీఐ అరెస్ట్ చేయడం లేదని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ నెల 11వ తేదీలోగా వారిద్దరినీ సీబీఐతో అరెస్ట్ చేయించి బీజేపీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన కిషన్‌రెడ్డికి సవాల్ విసిరారు. కేసును సీబీఐకి అప్పగించి మూడు నెలలు గడుస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. ఈ ఆరోపణల నేపథ్యంలోనే కిషన్‌రెడ్డి పైవిధంగా స్పందించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వేళ అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఈ సవాళ్లు, ప్రతిసవాళ్లతో తెలంగాణ రాజకీయాలు మరింత వేడెక్కాయి.

## ప్రజా పాలన నిజానిజాలు

బ్రిటిష్ వారి నుంచి స్వాతంత్ర్యం పొందిన అమెరికాకు 16వ అధ్యక్షుడైన అబ్రహాం లింకన్ ప్రజాస్వామ్యాన్ని ఈ విధంగా నిర్వచించాడు. 'ప్రజల చేత, ప్రజల కోసం, ప్రజలు ఏర్పర్చుకున్నది ప్రజాస్వామ్యం' అని. అయితే, ప్రస్తుతం ప్రపంచంలో నడుస్తున్న ప్రజాస్వామ్యాల దేశాలను పరిపాలించే ప్రభుత్వాలు ఈ విధంగా నడుస్తున్నాయా అన్నది సందేహాస్పదమే! ఎందుకు ఈ అనుమానాలు కలుగుతున్నాయో విశ్లేషిద్దాం! అగ్రరాజ్యాన్ని అనుకునే ఉగ్రరాజ్యం, అమెరికా సంగతి మొట్టమొదట తీసుకుందాం. మిగతా దేశాలన్నీ తమ తమ పరిశ్రమలు రూపొందించిన లేక వ్యవసాయం ద్వారా పండించిన వస్తువులను, పంటలను విదేశాలకు ఎగుమతి చేసి ధనం సంపాదించుకుంటే, అమెరికా ముఖ్యంగా యుద్ధ సామగ్రి అమ్మి బతుకుతుంది. మరి, ఏ దేశంలోనైనా ఆ ప్రజలే వారి ప్రభుత్వాలను ఎంచుకొని మనుగడ సాగించాలన్నది ప్రజాస్వామ్య సిద్ధాంతమైతే, వేరే దేశాల అంతర్గత విషయాల్లో కల్పించుకోవటం, రెండు దేశాల మధ్య యుద్ధ వాతావరణం సృష్టించటం, లేదా రెండు దేశాల మధ్య వైరం ఉంటే వాటిలో ఒక దేశాన్ని ఎగదొయ్యడానికి అమెరికాకు హక్కు ఎలా ఉంటుంది? ఏ విధంగా తన యుద్ధ సామగ్రి అమ్ముకోవటానికి ఆ దేశాల ప్రజాస్వామ్య ప్రక్రియకు భంగం కలిగించవచ్చు? ఇక మన దేశ ప్రస్తుత పరిస్థితి చూద్దాం. మేధావులు చెప్పినట్టు ఒక దేశం, జాతి పరాయి పాలన నుంచి బయటపడగానే స్వాతంత్ర్యం రాగానే, ప్రజాస్వామ్య దేశం అయిపోదు. ఆ స్వాతంత్ర్యం రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, వ్యక్తిగత స్వేచ్ఛలను సాధించినప్పుడే ఆ దేశాన్ని ప్రజాస్వామ్య దేశం అనవచ్చు. దేశంలోని ప్రకృతి వనరులు, సృష్టించుకున్న సంపద బ్రిటిష్ వాడు దోచుకుంటే ఏమిటి, అదానీ, అంబానీ దోచుకుంటే ఏమిటి వ్యత్యాసం? సామాన్య ప్రజల కష్టాలు అలాగే ఉంటాయి కదా! మరి ఈ కోట్లాది సామాన్య ప్రజలకు నష్టం కలిగే విధానాలు ఎన్నుకున్న నాయకులు పాటిస్తుంటే వారిని నిలదీసే హక్కు లేనప్పుడు ఇది ప్రజాస్వామ్యం ఎలా అవుతుంది? ఐదేండ్లకు ఎన్నుకున్నా, ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకున్నప్పుడు వాటిని ఆపే హక్కు ఇవ్వని రాజ్యాంగం ఎంతవరకు ప్రజాస్వామ్యాన్ని కాపాడగలదు? అక్రమ సంపాదనతో బలిసిన బడా వ్యాపారస్థుల బ్యాంకు రుణాలు లక్షల్లో మాఫీ చేసి, సామాన్యుల రోజువారీ అవసరాలను తీర్చే వస్తువుల మీద జీఎస్టీలు వేయడం ప్రజాస్వామ్యమా?

## అభివృద్ధి పనులపై ఫోకస్ పెట్టండి.. అధికారులకి పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

ఏపీలో జరుగనున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

ఏపీ సచివాలయంలో మొంథా తుపాను నష్టం, అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.

అమరావతి, నవంబరు5 : ఏపీలో జరుగనున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఏపీ సచివాలయంలో మొంథా తుపాను నష్టం, అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇవాళ(బుధవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకి డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదిపై హై లెవెల్ వంతెనతో దీవుల్లోని గ్రామాలు అనుసంధానం చేసేలా వంతెన నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు పవన్ కల్యాణ్. ఏపీ ప్రభుత్వ నిధులతోపాటు, సాస్కీ



పథకం నిధులు మంజూరుకు నిర్ణయం తీసుకున్నామని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో అవనిగడ్డ పరిధిలో అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల పునరుద్ధరణ చేసినట్లు తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పుకొచ్చారు. అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిన అభివృద్ధి పనులకూ మోక్షం లభించనుందని తెలిపారు. మొంథా తుఫానులో నష్టపోయిన కౌలు రైతుల వివరాలతో వెంటనే నివేదిక ఇవ్వాలని అధికారులకి ఆదేశాలు జారీ చేశారు పవన్ కల్యాణ్.

## 1,314 మంది అభ్యర్థులు- 3.75కోట్ల మంది ఓటర్లు

మొదటి పేజి తరువాయి

ప్రశాంత్ కిషోర్ సారథ్యంలోని జనసురాజ్ పార్టీ తొలిసారి బిహార్ బరిలో దిగింది. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ ప్రభావంపై ఉత్కంఠ నెలకొంది.

1,314 మంది అభ్యర్థులు- 3.75కోట్ల మంది ఓటర్లు

బిహార్? 243 నియోజకవర్గాలు ఉండగా 18జిల్లాల పరిధిలోని 121 స్థానాలకు గురువారం పోలింగ్ జరగనుంది. ఉదయం 7 గంటలకు ప్రారంభం కానున్న ఓటింగ్, సాయంత్రం 6గంటలకు ముగియనుంది. భద్రతా కారణాలతో సిమ్రిబఖ్తియార్‌పుర్, మహిషి, తారాపుర్, ముంగర్, జమల్‌పుర్, సూర్యగర్హ్ నియోజకవర్గంలోని 56 పోలింగ్ బూత్‌ల్లో ఓటింగ్ సాయంత్రం 5గంటలకే ముగియనుంది. తొలి విడతలో 1,314 మంది అభ్యర్థులు బరిలో ఉండగా 3.75కోట్ల మంది బిహారీలు వారి భవితన్యాన్ని తేల్చనున్నారు. అందులో 122 మంది మహిళా అభ్యర్థులు కాగా జన్ సురాజ్ పార్టీ తరఫున ఓ ట్రాన్స్‌జెండర్ కూడా బరిలో ఉన్నారు. తొలి విడతలో ఓటువేయనున్న 3.75 కోట్లమంది కోసం కేంద్ర ఎన్నికల సంఘం 45వేల 341పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అందులో 36వేల 733 గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. 10.72లక్షల మంది తొలిసారి ఓటు వేయనున్నారు. ఈ విడతలో ఎన్డీయే భాగస్వామ్యపక్షం జేడీయూ అత్యధికంగా 57 స్థానాల్లో పోటీ చేస్తుండగా నుంచి 48 మంది, తరఫున 14 మంది, రాష్ట్రీయ లోక్‌మోర్చా తరఫున ఇద్దరు బరిలో




ఉన్నారు. మహాగట్‌బంధన్‌కు సంబంధించి అత్యధికంగా 73చోట్ల పోటీచేస్తుండగా కాంగ్రెస్ నుంచి 24మంది, తరఫున 14 మంది రంగంలో ఉన్నారు. తొలిసారి బిహార్ ఎన్నికల బరిలో దిగిన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సారథ్యంలోని జన్‌సురాజ్ పార్టీ నుంచి 119 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. రాజపకర్, బచ్వారా, బెల్దార్, గౌరాబొరం, బిహార్ షరీఫ్ స్థానాల్లో మహాగట్‌బంధన్‌లోని భాగస్వామ్య పార్టీలైన ఆర్జేడీ, కాంగ్రెస్, కూటమి అభ్యర్థులతో పరస్పరం తలపడుతున్నాయి.

### బరిలో 16 మంది మంత్రులు

బిహార్ తొలి విడతలో ప్రధాన కూటముల తరఫున పలువురు ప్రముఖులు బరిలో ఉన్నారు. నీతీశ్‌కుమార్ సర్కార్‌లోని 16 మంది మంత్రులు మరోసారి తమ అదృష్టం పరీక్షించుకుంటున్నారు. అందులో ఉపముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హాసహా బీజేపీకి చెందిన 11మంది మంత్రులు ఉన్నారు. సామ్రాట్ చౌదరీ తారాపూర్ నుంచి, విజయ్‌కుమార్ సిన్హా లఖిసరాయ్ నుంచి పోటీ చేస్తున్నారు. మహాగట్‌బంధన్ సీఎం అభ్యర్థి, ఆర్జేడీ అగ్రనేత తేజస్వీయాదవ్ మూడోసారి రాఘోపూర్ నుంచి బరిలో నిలిచారు. ఆయన సోదరుడు, మాజీమంత్రి తేజ్‌ప్రతాప్‌యాదవ్ మహువా నుంచి పోటీచేస్తున్నారు. రఘునాథ్‌పూర్‌లో రాజకీయనేతగా మారిన గ్యాంగ్‌స్టర్ దివంగత మహ్మద్ షాబుద్దీన్ కుమారుడు ఒసామా సాహెబ్ ఆర్జేడీ తరఫున పోటీ చేస్తున్నారు. నలందలో జేడీయూ తరఫున ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన శ్రవణ్‌కుమార్ ఎనిమిదోసారి రంగంలో ఉన్నారు. తొలిసారి ఎన్నికల బరిలో దిగిన జానపద కళాకారిణి మైథిలీ ఠాకూర్ బీజేపీ అభ్యర్థిగా అలీనగర్ నుంచి, కేసరిలాల్ యాదవ్‌గా సుపరిచితుడైన భోజ్‌పూర్ నటుడు-గాయకుడు శత్రుఘన్ యాదవ్ చాప్రా నుంచి పోటీలో ఉన్నారు. ఈనెల 11న మిగతా 122స్థానాలకు రెండోవిడతలో పోలింగ్ జరగనుంది. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ తర్వాత తొలిసారి బిహార్‌లో ఎన్నికలు జరుగుతున్నాయి. 2020 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 125 స్థానాలు గెలుపొంది అధికారం చేపట్టగా మహాగట్‌బంధన్ 110సీట్లతో ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది.

## తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో 100 శాతం టీవీకేదే గెలుపు

మొదటి పేజి తరువాయి

పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తొక్కిసలాట జరిగిన తర్వాత పార్టీ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటుందని, కానీ ఇవన్నీ తాత్కాలికమేనని చెప్పారు. వీటన్నింటిని పరిష్కరించుకుందామని తెలిపారు. ప్రజల రూపంలో దేవుడు, ప్రకృతి మనతో ఉన్నారని, ఇంకెవ్వరూ మనల్ని ఆపరేలని అన్నారు. తొక్కిసలాట ఘటన తనను ఎంతో కలిచి వేసిందని చెప్పారు. జనరల్ కౌన్సిల్ మీటింగ్ ప్రారంభానికి ముందు తొక్కిసలాట మృతులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అంతకుముందు ఈ సమావేశంలోనే 12 తీర్మానాలను పార్టీ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇందులో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా విజయ్?ను ఎన్నుకుంటూ చేసిన తీర్మానం కూడా ఉంది. ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవాలనే అంశంపై నిర్ణయాన్ని పూర్తిగా విజయ్‌కే అప్పగిస్తూ తీర్మానించింది. సెప్టెంబర్? 27న టీవీకే పార్టీ అధ్యక్షుడు, సినీనటుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార సభ తీవ్ర విషాదాన్ని నింపింది. విజయ్ ర్యాలీలో తొక్కిసలాటలో జరిగి 41 మంది మృతి చెందగా, మరో 60 మందికిపైగా గాయపడ్డారు. మద్రాసు హైకోర్టు ఆదేశాల మేరకు ఈ ఘటనపై దర్యాప్తును తొలుత సిట్ చేపట్టింది. అయితే, దీనిని సవాల్ చేస్తూ టీవీకే సుప్రీం కోర్టును ఆశ్రయించింది. సిట్‌పై తమకు నమ్మకంలేదని, ఈ ఘటనపై %జదీ×% దర్యాప్తునకు ఆదేశించాలని కోరింది. పిటిషన్‌పై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం దర్యాప్తు బాధ్యతను సీబీఐకి అప్పగిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది.

### ప్రధాన కార్యాలయానికి సీబీఐ

కాగా, ప్రస్తుతం ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ అధికారులు బాధిత కుటుంబాలు, ప్రత్యక్ష సాక్షులతోపాటు స్థానికుల నుంచి వాంగ్మూలాలను సేకరిస్తున్నారు. తాజాగా సోమవారం సీబీఐ అధికారులు తమిళగ వెట్రి కళగం ప్రధాన కార్యాలయానికి వెళ్లినట్లు తెలుస్తోంది. తొక్కిసలాట ఘటన జరిగిన సందర్భంలో పార్టీ ప్రచారానికి హాజరైన నేతలకు సంబంధించిన వివరాలు, కార్యక్రమానికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు టీవీకే పార్టీ నేత నిర్మల్ కుమార్ వెల్లడించారు. ఇంకా పలువురు నేతలను కూడా వారు విచారించినట్లు సమాచారం. ప్రచార సమయంలో తొక్కిసలాటకు గల కారణాలు తెలుసుకోవడానికి సీబీఐ అధికారులు అధునాతన 3%ణ% లేజర్ స్కానింగ్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నట్లు సంబంధిత వర్గాలు వివరించాయి. మరోవైపు ఈ ఘటనపై క్షుణ్ణంగా దర్యాప్తు జరపడానికి దాదాపు 306 మందిని విచారించనున్నామని, ఇందుకుగాను వారందరికీ సమన్లు జారీ చేశామని అధికారులు తెలిపారు.




## ఓటు చోరీతోనే బిహార్‌లో ప్రభుత్వ ఏర్పాటు

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ: బిహార్‌లో ఓటు చోరీ ద్వారా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ఎన్‌డీఏ కోరుకుంటోందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా ఆరోపించారు. 20 ఏళ్ల పాలనపై ప్రజలు విసుగుచెందారని తెలుసుకున్న ఎన్‌డీఏ, ఓట్లు చోరీ పాల్పడుతోందని విమర్శించారు. బిహార్‌లోని చంపారణ్ జిల్లాలో వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ప్రియాంక గాంధీ, ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'దేశంలోని ప్రస్తుత పరిస్థితి బ్రిటిష్ రాజు కాలాన్ని తలపిస్తోంది. హరియాణాలో జరిగిన ఓటు చోరీ ఉదంతాన్ని ప్రజలకు నా సోదరుడు రాహుల్ వివరించారు. ఎన్‌డీఏ ప్రతిదీ నాశనం చేస్తుంది. భవిష్యత్తులో ఎన్నికలు కూడా జరుగుతాయా లేదా అన్న అనుమానం కలుగుతోంది. మీరు ఎందుకు మౌనంగా ఉన్నారు? వారిని అధికారం నుంచి తరిమికొట్టండి. బిహార్‌లో నేరాలు, అవినీతి, యువత విద్యపై దృష్టి పెట్టడం కన్నా, కాంగ్రెస్ పోస్టర్‌లో తేజస్వీ యాదవ్ ఫోటో ఎందుకు లేదన్నదానిపైనే ప్రధాని మోదీ ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారు. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్?ను ప్రధాని మోదీ తన ఎన్నికల ర్యాలీల వేదికలపై కూడా పక్కన ఉంచుకోరు' అని ప్రియాంకా వ్యాఖ్యానించారు.



గుజరాత్‌లోనే పరిశ్రమలు- బిహార్ నిర్లక్ష్యం : ప్రియాంక గాంధీ

ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సొంత రాష్ట్రమైన గుజరాత్?లోనే పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయని, బిహార్?ను నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రియంకా గాంధీ ఆరోపించారు. 'గుజరాత్‌లోనే పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయంటేనే వారి ఉద్దేశం అర్థం చేసుకోండి. భూమి, వనరులను కార్పొరేట్లకు అప్పగించే వారు పేదల కోసం ఎప్పటికీ పనిచేయరు. మోదీ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు అంబానీ, అదానీల కోసం పని చేస్తుంది. ఎన్నికలు సమీపిస్తేనే ప్రజల దగ్గరకు వస్తుంది. పన్నులు, వ్యవసాయంలో అధిక ఖర్చులు కారణంగా బిహార్? రైతులు ఆదాయాన్ని పెంచుకోలేపోతున్నారు. మోదీ పాలనలో రైతులకు కనీస మద్దతు ధర దొరకడం లేదు. అప్పులు తీర్చడంలో జీవితమంతా గడుస్తోంది. అయితే కొందరు పెద్ద వ్యాపారుల అప్పులు మాత్రం మాఫీ అవుతున్నాయి' అని ప్రియాంక గాంధీ విమర్శించారు బిహార్ నిరుద్యోగం అధికంగా ఉండటం వల్లే యువత రాష్ట్రాన్ని విడిచి వలస వెళ్తున్నారని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. ఇక ఎన్?డీఏ తీసుకొచ్చిన అగ్నిపథ్? పథకం యువత భవిష్యత్తును నాశనం చేస్తోందని ఆరోపించారు. నాలుగేళ్ల తర్వాత వారు నిరుద్యోగులవుతున్నారని అన్నారు. బిహార్?లో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని ప్రియంకా గాంధీ తెలిపారు. ప్రతి పేద కుటుంబంలో కనీసం ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని చెప్పారు. అలాగే ప్రభుత్వ విభాగాల్లో లక్షల కొద్దీ ఖాళీలను భర్తీ చేస్తామని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి ఒక ఇల్లు లేదా 3.5 డెసిమల్ భూమి ఇస్తామని అన్నారు. అది మహిళల పేరు మీదనే ఉంటుందని తెలిపారు. ఉపాధి హామీ పథకం పనిదినాలను రెండింతలు పెంచుతామని, అలాగే పాత పెన్షన్ పథకాన్ని తిరిగి తీసుకొస్తామని చెప్పారు.

## కూటమి ప్రభుత్వంలోనే రైతుకు న్యాయం

మొదటి పేజి తరువాయి

మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని ఆయన వెల్లడించారు. విజయవాడలోని సివిల్ సప్లై భవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సుమారు రూ.12,200 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 4,041 రైతు సేవా కేంద్రాలు, 3,803 ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేశామని, 16,700 మంది సిబ్బంది ఈ ప్రక్రియలో పాల్గొంటారని వివరించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని 6 కోట్ల గోతాలను అందుబాటులో ఉంచామన్నారు.

### గత ప్రభుత్వ నిర్వాకం.. మా ప్రభుత్వ పారదర్శకత

గత ప్రభుత్వం రైతులకు రూ.1,670 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లిందని, ధాన్యం డబ్బులను 6 నుంచి 9 నెలల వరకు చెల్లించకుండా ఇబ్బంది పెట్టిందని నాదెండ్ల మనోహర్ విమర్శించారు. అయితే, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 87 శాతం ధాన్యం డబ్బులను కేవలం




48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేసిందని గుర్తుచేశారు. ఈసారి ఆ సమయాన్ని 24 గంటలకు తగ్గించేందుకు కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. తేమ శాతం కొలతలో పారదర్శకత కోసం ఒకే కంపెనీకి చెందిన యంత్రాలను వాడతామని, అవసరమైతే బ్లూటూత్ ద్వారా రీడింగ్ తీసుకునే వ్యవస్థ ఏర్పాటు చేస్తామని చెప్పారు. వాట్సాప్‌లో "%ఎ×%" అని మెసేజ్ చేయడం ద్వారా రైతులు తమ ధాన్యం అమ్మకం షెడ్యూల్ చేసుకునే సౌకర్యాన్ని కూడా కల్పించామన్నారు.

### కొత్త పథకాలు, రైతులకు భరోసా

జనవరి నుంచి రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి కిలో గోధుమపిండిని రూ.18కే అందిస్తామని మంత్రి ప్రకటించారు. ఇందుకోసం 2,400 మెట్రిక్ టన్నుల గోధుమపిండిని సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. నవంబర్ మాసంలో వర్ష సూచన ఉన్న నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు 50 వేల టార్పాలిన్‌లను ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. ఈ-క్రాప్‌లో పంట నష్టాన్ని నమోదు చేస్తే ప్రభుత్వం ధాన్యం కొనదంటూ కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దాన్ని ఎవరూ నమ్మవద్దని మంత్రి కోరారు. ఈ-క్రాప్‌లో నమోదైన ప్రతి గింజనూ నూటికి నూరు శాతం కొనుగోలు చేసి తీరుతామని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ఇప్పటికే 39.51 లక్షల ఎకరాల్లో ఈ-క్రాప్ నమోదు పూర్తయిందని, 85 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై కార్పొరేషన్ వైస్ చైర్మన్-ఎండీ ఢిల్లీ రావు, డైరెక్టర్ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నాగలింగేశ్వర స్వామి రెడ్డి గుడిలో స్వామివారి కల్యాణ లగ్నపత్రిక

### కార్తీక మాసంలోపార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం





**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక కాకతీయుల కళాక్షేత్రం శ్రీ నాగలింగేశ్వర స్వామి రెడ్డి గుడి దేవాలయంలో నవంబర్ 9 2025 ఆదివారం రోజున సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు అరువు నక్షత్ర యుక్త వృషభ లగ్న పుష్కరాంశ ముహూర్తమున శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం జరుపబడును స్వామివారి కళ్యాణానంతరం మహా అన్నదానకార్యక్రమం నిర్వహించబడును అదేవిధంగా నవంబర్ 10 2025 సోమవారం రోజున సాయింత్రం 4 గంటలకు గణపురంపుర వీధులలో స్వామివారి శోభాయాత్ర జరుపుటకు ఈరోజు బుధవారం కల్యాణకర్త అన్నదాత మోతపోతుల సరిత రవీందర్ దంపతుల ఆద్వర్యంలో శ్రీనాగలింగేశ్వరస్వామి రెడ్డి గుడి దేవాలయ పూజారి కొలనుపాక భద్రయ్య చేతుల మీదగా స్వామి వారి లగ్నపత్రిక రాసి కళ్యాణ దాతలకు లగ్నపత్రిక ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు గణపురం గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొనడం జరిగింది. స్వామివారి కల్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించి అన్న ప్రసాదాన్ని స్వీకరించి స్వామివారి ఆశీర్వచనాలు పొందగలరని శ్రీ నాగ లింగేశ్వర స్వామి ఆలయ కమిటీ కోరారు.

# కార్తీక పౌర్ణమి సందర్బంగా ఆ పరమ శివుడి ప్రత్యేక పూజలో భూక్యా సురేష్ నాయక్




**అక్షర విజేత ఖమ్మం:-** పవిత్ర కార్తీకపౌర్ణమి సందర్భంగా కూసుమంచి గణపేశ్వర ఆలయంలో ఈరోజు.. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాధురిదంపతుల పేరుమీద ప్రత్యేకపూజలు నిర్వహించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ . అలాగే తెలంగాణ ప్రజాప్రభుత్వం పాలన సుభిక్షంగాసాగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు ఆత్మ కమిటీ డైరెక్టర్ చారి, వెంపటి వెంకన్న, కళ్లెం శేషరెడ్డి, భద్ర చారి, కూసుమంచి మండల నాయకులు బెల్లంకొండ కిరణ్, అంతోటి వెంకన్న, మీరాబాయి తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నంలో నూతన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మార్కెట్ యార్డ్ లో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఐకేపీ సెంటర్ ద్వారా ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రంను ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్మడానికి వచ్చిన సందర్భంలో రైతులకు నాణ్యమైన తూకం వేసి సరైన మద్దతు ధర కల్పించడం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి భూపతి గల్ల మైపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన శ్రీనిధి విద్యార్థులు



**అక్షరవిజేత, మధిర :** స్థానిక శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి అండర్ 17 బాలికల కబడ్డీ పోటీలకి ఎంపికైన సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులలో అభినందించారు. డిస్టిక్ లెవెల్ కబడ్డీ మధిర జోన్ లో మొదటి స్థానం సాధించి, ఖమ్మం-భద్రాద్రి ఉమ్మడి జిల్లా సెలక్షన్లలో పాల్గొని ఉమ్మడి జిల్లా టీంలో స్థానం సంపాదించిన బి.ఉదయశ్రీ మరియు ఎం.మౌనికలునవంబర్ 8, 9, 10 తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏడూళ్ళ బయ్యారంలో జరుగనున్న రాష్ట్ర స్థాయి బాలికల కబడ్డీ పోటీల్లో పాల్గొనబోతున్నారు. ఈ సందర్భంగా పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బి.అంజన్ బాబు సిహెచ్.చందు, విద్యార్థులకు అభినందనలు తెలియజేసి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు, ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు గారు, పీ.డీ, ప్రవీణ్ కుమార్, పి.ఈ.టీ, కరిష్మా తదితరులు విద్యార్థులను అభినందిస్తూ, రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ చాటి జాతీయస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థులను అభినందించారు.

# సామినేని రామారావు కుటుంబానికి మాజీ ఎంపీ నామ పరామర్శ



**అక్షర విజేత ఖమ్మం:-** ఇటీవల దారుణ హత్యకు గురైన చింతకాని మండలం పాతర్లపాడు గ్రామ మాజీ సర్పంచ్, సీపీఎం సీనియర్ నేత సామినేని రామారావు కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఫోన్ ద్వారా పరామర్శించారు. బుధవారం నాడు మండల బీ.ఆర్.యస్ పార్టీ నాయకులు మంకెన రమేష్, వంకాయలపాటి లచ్చయ్య, గురిజాల హనుమంతరావు, బొడ్డు వెంకట్రామయ్య, సామినేని అప్పారావు, పాపిటి రంగారావు, సామినేని బాబురావు, గడ్డం శ్రీనివాసరావు, వేముల నర్సయ్య తదితరులు రామారావు నివాసానికి వెళ్లిన సందర్భంలో అక్కడ నుండి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు కు ఫోన్ చేసి రామారావు కుమారుడు సామినేని విజయ్‌తో మాట్లాడించారు. మాజీ ఎంపీ నామ వారితో మాట్లాడుతూ జరిగిన ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురి చేసిందని, కుటుంబ సభ్యులు అందరూ ధైర్యంగా ఉండాలని సూచించారు. రామారావు వంటి సీనియర్ రాజకీయ నాయకుడిని కోల్పోవడం అటు పార్టీకి, ప్రజా ఉద్యమానికి పెద్ద నష్టం అని అన్నారు. తనతో ఫోన్‌లో మాట్లాడిన రామారావు కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యం కల్పించారు. రామారావు హత్యను నామ తీవ్రంగా ఖండిస్తూ, దోషులను త్వరితగతిన పట్టుకుని కఠినంగా శిక్షించాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు. ప్రజా నాయకులపై ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యానికి మచ్చ అని వ్యాఖ్యానించారు. రామారావు ఆత్మకు శాంతి చేకూరాలని నామ ఆకాంక్షించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఎం ఆర్ పి ఎస్ వికారాబాద్ హడహాగ్ కమిటీ అధ్యక్షునిగా ఎర్ర అమర్ నాథ్

### 17న చలో ఢిల్లీ కార్యక్రమానికి సిద్ధం కావాలి

### ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాదిగ




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ఎమ్మార్పీఎస్ ను సంస్థాగతంగా మరింత బలపరచుటకు నూతన నిర్మాణం దృష్టిలో పెట్టుకొని బుధవారం స్థానిక వికారాబాద్ జిల్లా కేంద్రంలో క్లబ్ ఫంక్షన్ హాల్ లో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ వికారాబాద్ మండల కమిటీని వేసి అధ్యక్షునిగా ఎర్ర అమర్నాథ్ ను కోయించార్జిలుగా ఎం ప్రకాష్, పి నవీన్, సి పరమేష్, జి రమేష్, పి రాకేష్, పి పరమేశ్ ను సలహాదారునిగా నియమించమని ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాదిగ అన్నారు. ఈనెల 17న చలో ఢిల్లీ కార్యక్రమానికి సిద్ధం కావాలీ ఈ సందర్భంగా ఆనంద్ మాదిగ మాట్లాడుతూ దళితుల ఆత్మగౌరవం ఏమాత్రం సన్నగిల్లిన సహించేది లేదని ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాది తలపెట్టబోతున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గవాయి పైన జరిగిన దాడి యావత్ దళిత జాతి పైన జరిగిన దాడిగా చూడాలని,అదేవిధంగా న్యాయ వ్యవస్థ పైన,రాజ్యాంగం పైన, జరిగిన దాడిగానే పరిగణించాల్సిన అవసరం ఉందనీ అన్నారు. చీకటి ప్రపంచాన్ని చీల్చి అందరికీ వెలుగునిచ్చేది ప్రజాస్వామ్యం, ఆ ప్రజాస్వామ్యానికి తలవంపోస్తే ఈ దేశంలో బడుగు బలహీన వర్గాల ఉనికి అనేది ఉండదనే ప్రమాదాన్ని గుర్తుచేసుకొని గవాయి పైన జరిగిన దాడి చేసిన అగంతకున్ని శిక్షించే దాకా ఎమ్మార్పీఎస్ ఆగదని దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేసి న్యాయవ్యవస్థను ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటామని అన్నారు.

# ప్రజాక్షేత్రంలో జర్నలిస్టులు పాత్ర కీలకం..

### ప్రజా సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులు కృషి చేయండి

### ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ అనుమోలు భాస్కరరావు రిటైర్డ్ ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరరావు..

### మధిరలో జర్నలిస్టులకు కేరాఫ్ అడ్రస్ గా ప్రెస్ క్లబ్ కార్యాలయం ఏర్పాటు చేసిన మెయిన్ ప్రెస్ క్లబ్ కమిటీకి అభినందనలు తెలిపిన ముఖ్య అతిథులు.









**అక్షరవిజేత, మధిర :** ప్రజాక్షేత్రంలో నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నీతి నిజాయితీ నిబద్ధత తో జర్నలిస్టులు పనిచేయాలని అప్పుడే ప్రజాక్షేత్రంలో జర్నలిస్టులకు గౌరవ ఉంటుందని రిటైర్డ్ ఎంఈఓ అనుమోలు భాస్కరరావు రిటైర్డ్ ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జీవి అధ్యక్షతన జరిగిన ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సమాజంలోని ఫోర్త్ ఎస్టేట్ గా జర్నలిస్టులకు కీలకమైన పాత్ర ఉందని ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలపై ప్రశ్నించి ప్రజల సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులు కృషి చేయాలని సూచించారు. అదే విధంగా రిటైర్డ్ ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరరావు మాట్లాడుతూ జర్నలిస్టులు నిరంతరం ప్రజా సమస్యల గురించి తెలుసుకోవాలని, కొంతమంది జర్నలిస్టులు జర్నలిజం డిప్లమా లాంటి కోర్సులు చేసి జర్నలిజం పట్ల మరింత అవగాహన పెంచుకోవాలని సూచించారు. మధిర నియోజకవర్గ కేంద్రంలో జర్నలిస్టులకు ఒక కార్యాలయం ఏర్పాటు చేసి ప్రజా సమస్యల కోసం పనిచేస్తున్న మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ కమిటీ ని ఈ సందర్భంగా అభినందించారు. ముందుగా మధిర ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ ను రిటైర్డ్ ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరావు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్య అతిథులను ప్రెస్ క్లబ్ కమిటీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సెక్రెటరీ అరుణ్ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు నాళ్ల శ్రీనివాసరావు గౌరవ సలహాదారులు తమ్మారపు బ్రహ్మం ప్రెస్ క్లబ్ కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు ఉప కోశాధికారి శ్రీధర్ ప్రచార కార్యదర్శి అర్జున్ ఉపాధ్యక్షులు వంగూరు గోపి లిక్కి రవీందర్ సహాయ కార్యదర్శులు చల్ల నరసింహారెడ్డి వాసు సుధీర్ బాణాల రామకృష్ణ మహంకాళి వెంకట శ్రీనివాసరావు చారుగొండ్ల నరసింహమూర్తి బాణాల శంకరాచారి, గౌతమ్ మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లివర్ కాన్సర్ నివారణ అంశంలో అశోక్ కు పేటెంట్ హక్కులు



**అక్షర విజేత కమ్మరపల్లి :** మండలంలోని హాసకొత్తూరు గ్రామానికి చెందిన బాస అశోక్ కు ప్రయోగ శాలలో లివర్ కాన్సర్ నివారణ కు రూపొందించిన నానో కంపొసిట్ ల పై రెండు దేశాలలో పేటెంట్ హక్కులు లభించాయి. యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగంలో గడిచిన వంద సంవత్సరాలలో ఎవరికీ పేటెంట్ హక్కులు రాలేదు. ఆశ కొత్తూరు కు చెందిన అశోక్ ఆ ఘనత సాధించిన తొలి వ్యక్తి గా గుర్తింపు పొందడం తో ప్రశంశలు అందుతున్నాయి. గతంలోనే తాయిలాండ్ దేశం లో పేటెంట్ హక్కులు పొందిన అశోక్ ను తాజాగా మన భారత దేశం లోను పేటెంట్ హక్కులు పొందడం తో ఉస్మానియా యూనివర్సిటీ లో వివిధ విభాగల అధిపతులు ప్రొఫెసర్లు ఆయన ను సన్మానించి అభినందించారు. యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ ఫిజిక్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న అశోక్ నూతన పరిశోదనలు అంటే అమిత ఆసక్తి. ఉస్మానియా యూనివర్సిటీ లోనే ఎమ్మెసి ఫిజిక్స్ చేసిన అక్కడే పి హెచ్ డి చేసారు ప్రేపరషన్ అండ్ క్యారెక్టరిజషన్ అఫ్ సమ్ పాలిమర్ గ్రీన్ కాంపొసైట్స్ యూసింగ్ బయోఫీలర్స్ అనే అంశం లో గౌరవ డాక్టరేట్ పట్టా పొందారు. దేశం లో కాలేయా కాన్సర్ ఎక్కువగా ఇబ్బందులు గురి చేస్తున్న నేపథ్యంలో దాని నివరించడానికి అశోక్ నానో కాంపొసిట్ టర్మరిక్ పౌడర్ విత్ ఇన్ ఎస్ ఐ టీ యూ జనరేటెడ్ మెటల్ నానోపార్టికల్స్ అనే అంశం పై పరిశోదన చేసారు. ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం లేబరటరీ సెల్ లైన్ స్టడీస్ ఇండికేటెడ్ ఇట్స్ ఎఫిసైన్సీ ఇన్ ఇంచిబిటింగ్ మరియు అపోపీతోసిస్ అఫ్ హేపీజీ 2 కాన్సర్ సెల్స్ అని, లివర్ కాన్సర్ ని నివారించేందుకు ఏంతో ఉపయోగం పడుతుందని బాస అశోక్ తెలిపారు. ఈ అంశం విషయంలో ఇప్పటికె తాయిలాండ్ దేశం లో పేటెంట్ పొందిన అశోక్ మన దేశం లో కూడ పేటెంట్ పొందారు. రెండు దేశాలలో పేటెంట్ హక్కులు పొందడంతో యూనివర్సిటీ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ లు సిబ్బంది అశోక్ ను ఘనంగా సన్మానించారు. చిన్ననాటి నుండి చదువు అంటే ఆసక్తి చూపిన అశోక్ హాస కొత్తూరు ఉన్నత పాఠశాల లో పిల్లలకు విద్యా వాలంటీర్ గా ఫిజిక్స్ పాఠాలు చెప్పారు. ఉన్నత చదువులు చదివిన అశోక్ వివిధ అంశాలలో రాసిన ఆర్టికల్ లు అంతర్జాతీయ జర్నల్ లలో ప్రచూరణకు ఎంపికయ్యాయి. ఎందరో ఉన్నత విద్యావంతులు ఉన్నత శ్రేణి అధికారులు ఉన్న ఈ గ్రామం లోనే జన్మించిన బాస అశోక్ అదే స్థాయిలో పరిశోదనలు చేస్తూ ప్రశంశలు పొందడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు



# మృతుడి దహన సంస్కారానికి వనపర్తి ఎమ్మెల్యే తూడీ మేఘా రెడ్డి ఆర్థిక చేయూత



**అక్షరవిజేత,పెబ్బేరు :** పెబ్బేరు మున్సిపాలిటీ పరిధి లోని 1 వ వార్డ్, అంబేద్కర్ నగర్ కు చెందిన యువకుడు గంధం రవి ప్రమాదవశాత్తు పాము కాటుకు గురి అయ్యి మృతి చెందగా ఇట్టి విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎస్సీ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ గంధం రాజశేఖర్ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకెళ్లగ దహన సంస్కారాల నిమిత్తం మేఘన్న ఆర్థిక చేయూత 5 వేలు ఇవ్వగ ఇట్టి చేయూతను నేడు మృతుడి ఇంటికి వెళ్లి 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అడ్డాకుల రాజు చేతుల మీదుగా కుటుంబ పెద్ద పకీరయ్యకి అందచేశారు. ఈ కార్యక్రమం లో 1 వ వార్డు అధ్యక్షులు అడ్డాకుల రాజ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు అక్కిశ్రీనివాస్ గౌడ్ టౌన్ ఉపధ్యక్షులు గంధం సునీల్ కుమార్, సిద్ది అశోక్ మ,గంధం పాండు యుగేంధర్ రెడ్డి,కొట్టిడీ వినయ్ కుమార్, మహిళా కాంగ్రెస్ నాయకురాల్లు మరియు పట్టణ యువ నాయకులు గంధం ఉత్తమ్ కుమార్ మరియు కుటుంబ సభ్యులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలి

### నాగన్ పల్లి రోడ్డును మరమ్మత్తులు చేయాలి.

### బి.ఎస్.పి పార్టీ జిల్లా కార్యదర్శి గ్యార మల్లేష్ డిమాండ్.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** బహుజన్ సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కమిటీ అధ్యక్షులు వంగాల కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేషానికి ముఖ్య అతిథిగా జిల్లా పార్టీ ఇంచార్జ్ పల్లాటి రాములు, అతిథులుగా జిల్లా కార్యదర్శి గ్యార మల్లేష్, మహిళా ఇంచార్జీ కంబాలపల్లి శాంత హాజరై బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని బుధవారం ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో వాల్ పోస్టర్ లను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఇబ్రహీంపట్నం నుండి నాగన్ పల్లి వెళ్లే మార్గంలో ఉన్న రోడ్లను అదేవిధంగా మూలమలుపు దగ్గర ఉన్న భయంకరమైన చెరువు నీ సందర్శించి వెంటనే రోడ్లను అదేవిధంగా చెరువుకి అడ్డంగా ఏదైనా ప్రమాదం జరగకుండా బారికేడ్లను ఏర్పాటు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శిగా ధార సిరి (లావణ్య) తుర్క యంజాల్ మున్సిపాలిటీ పరిధిలో మునుగనూరు వార్డు అధ్యక్షులుగా జానీ తదితరులకు పదవి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఉపాధ్యక్షులు గుండె శ్రీనివాస్, కోశాధికారి బంగారీగల్ల మహేందర్, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు మంద రాజు, ఉపాధ్యక్షులు చెరుకూరి కరుణాకర్, తుర్క యంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ, కమిటీ సభ్యులు చిత్రం కృష్ణ, గోరటి కుమార్, మేడిపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

సావనపెల్లి రాకేష్



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది,ఈ సందర్భంగా సామాజిక ఉద్యమ కారుడు, ఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప మండలం అభివృద్ధి చెందడం లేదన్నారు,కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నేటికీ మండల ప్రజా సమస్యలు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని అన్నారు,రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో అతి పెద్ద మండలం ఇల్లంతకుంట,కానీ అభివృద్ధి లో శూన్యం,స్వార్ధ రాజకీయ నాయకులకు ప్రజల ఓట్ల మీద ఉన్న శ్రద్ధ సమస్యలపై లేకపోవడం సిగ్గు చేటు,ఇల్లంతకుంట నుండి రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి వెళ్లే రహదారులు గుంతలమయం కావడం తో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని బస్ లో ప్రయాణం చేయడానికి ప్రజలు భయందోళనకు గురవుతున్నారని అన్నారు,ఇల్లంతకుంట మండల ప్రజా సమస్యల పరిష్కారానికి కై ఈ నెల 9న మండల కేంద్రంలో రాజకీయ పార్టీలకు అతీతంగా రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని,మండల ప్రజా సమస్యలపై సామాజిక స్పృహ కలిగిన మేధావులు,మాజీ ప్రజా ప్రతినిధులు,ప్రజా సంఘాల నాయకులు,యువజన,విద్యార్థి సంఘాల నాయకులు,రౌండ్ టేబుల్ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు,ఈ కార్యక్రమం లో రైతు సంఘం జిల్లా కార్యదర్శి తీపిరెడ్డి తిరుపతి రెడ్డి,యువజన సంఘాల జేఏసీ మండల కన్వీనర్ మామిడి విజయ్,బీసీ సంఘాల సీనియర్ నాయకులు మ్యాకల మల్లేశం, ఏనుగుల లింగయ్య,ప్రజా సంఘాల నాయకులు సామ నర్సింహా రెడ్డి,రమేష్,తిరుపతి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన నిర్వాహకులకు ఘన సన్మానం



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రతి పౌర్ణమి రోజు నిర్వహించే అన్నప్రసాద వితరణ కార్యక్రమం గ్రామంలో స్ఫూర్తిదాయక సేవా కార్యక్రమంగా నిలుస్తోందని కాంగ్రెస్ నాయకుడు కాసుపాక శంకర్ అభిప్రాయపడ్డారు,ఈ సందర్భంగా వారు కార్యక్రమ నిర్వాహకులను శాలువాలతో సన్మానిస్తూ, సమాజ సేవలో వారి పాత్రను ప్రశంసించారు. మొదటిసారే ఎంబీబీఎస్ సీటు సాధించిన బొంగోని నిశితను కూడా ఘనంగా సత్కరించారు,గౌడ సంఘ అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య, ఉపాధ్యక్షుడు అంతటి రమేష్ ఇద్దరిని కూడా సన్మానం చేశారు. రేణుక ఎల్లమ్మ గుడి ప్రాంగణంలో ప్రతి పౌర్ణమి నాడు కొనసాగుతున్న ఈ అన్నదాన కార్యక్రమం భక్తి,సేవ, సానుభూతి సమ్మేళనంగా మారిందని వారు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు,

## ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన సుదర్శన్ రెడ్డి

పుష్పగుచ్చాలతో అభినందనలు తెలిపిన టీపిసిసి, పార్టీ నేతలు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారుగా నియామకమైన పి.సుదర్శన్ రెడ్డిని సచివాలయంలో బుధవారం తన ఛాంబర్ లో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలు పుష్ప గుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు. బోధన్ శాసనసభ్యుడు సుదర్శన్ రెడ్డి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ హోదాతో ప్రభుత్వ సలహాదారుగా నియమించిన విషయం విదితమే. తన ఛాంబర్ లో బాధ్యతలు చేపట్టిన సుదర్శన్ రెడ్డిని టిపిసిసి చీఫ్ తోపాటు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, మాజీ మంత్రి జానారెడ్డితో పాటు జిల్లాకు చెందిన ఛైర్మన్లు తాహెర్ బిన్ హందాన్, మోహన్ రెడ్డి, ఈరవత్రి అనిల్, గడుగు గంగాధర్, కేశ వేణు, రత్నాకర్ తదితరులు సుదర్శన్ రెడ్డిని కలిసి పుష్ప గుచ్చం అందించి అభినందనలు తెలిపారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ గుర్తు తెలియని వ్యక్తి (50) బుధవారం మృతి చెందినట్లు వన్ టౌన్ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గత నెల 19న సాయంత్రం నిజామాబాద్ తిలక్ గార్డెన్ రూప్ ఛాయా ఫోటో షాప్ వద్ద ఒక గుర్తు తెలియని వ్యక్తి కింద పడి ఉండగా పక్కన ఉన్న వారు అతన్ని గమనించి పోలీస్ వారికి సమాచారం ఇవ్వగా పోలీస్ సిబ్బంది 108 ద్వారా ప్రభుత్వ హాస్పిటల్ నిజామాబాద్ కు చికిత్స గురించి తరలించారు. వెంటనే డాక్టర్లు పరిశీలించి అడ్మిట్ చేసి చికిత్స చేస్తుండగా బుధవారం ఉదయం 9గంటలకు మృతి చెందినట్లు నిర్ధారించారు. అతని వయసు సుమారు 50నుండి 55వరకు ఉంటుందని, వ్యక్తి వాలకం బట్టి భిక్షాటన చేసుకునే వ్యక్తిగా కనపడుతున్నది, ఇతని యొక్క జేబులు చెక్ చేయగా అతని జేబులో ఎటువంటి ఆధారాలు లభించలేదని, గుర్తుతెలియని వ్యక్తి గురించి ఏమైనా సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సంప్రదించవలసిన (ఫోన్ నెం 8712659714) నంబర్ కు తెలియచేయాలని ఆయన కోరారు.

## బీఎస్పీ పార్టీ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శిగా ధర లావణ్య ఎన్నిక





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** బహుజన్ సమాజ్ పార్టీ అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం బుధవారం ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రం బాబు జగ్జీవన్ రామ్ భవనంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ధర లావణ్య (సిరి) ని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శిగా నియమించి, నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన ధర లావణ్య( సిరి) మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించినందుకు సంతోషంగా ఉందని ఇకనుండి పార్టీ పరంగా కష్టపడి పనిచేసి పార్టీకి, ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా పార్టీ ఇంచార్జ్ పల్లాటి రాములు, కార్యదర్శి గ్యార మల్లేష్, మహిళా ఇంచార్జీ కంబాలపల్లి శాంత, అసెంబ్లీ కమిటీ అధ్యక్షులు వంగాల కృష్ణ ప్రసాద్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు గుండె శ్రీనివాస్, కోశాధికారి బంగారీగల్ల మహేందర్, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు మంద రాజు, ఉపాధ్యక్షులు చెరుకూరి కరుణాకర్, తుర్క యంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ, కమిటీ సభ్యులు చిత్రం కృష్ణ, గోరటి కుమార్, మేడిపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.


## రెండు దశాబ్దాల ట్రాఫిక్ ఇబ్బందులకు ముగింపు సుభాష్ నగర్ పైప్ లైన్ బ్రిడ్జ్ నిర్మాణం ప్రారంభం





**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సుభాష్ నగర్ పైప్‌లైన్ రోడ్‌పై ఇరుకు బ్రిడ్జి కారణంగా గత ఇరువై సంవత్సరాలుగా ప్రజలు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను ప్రతి ఎన్నికల సమయంలో ప్రజా మోసంగా ఉపయోగించుకున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద 2018లో రెండు కోట్ల నిధులతో పనులు ప్రారంభమవుతాయని చెప్పి ప్రజల నుండి ఓట్లు సేకరించారు. తరువాత 2022లో ఎస్ డి ఆర్ పి కింద 56 కోట్ల రూపాయల నిధులు మంజూరైనప్పటికీ పనులు ప్రారంభం కానివ్వలేదు.ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేసిన అధికారులపై మరియు ప్రజా ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఆకుల సతీష్ టీం ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మరియు కాలనీ వాసులు గత సంవత్సరం నుండి అనేకసార్లు స్టీల్ బ్రిడ్జ్ వద్ద ధర్నాలు, కుత్బుల్లాపూర్ సర్కిల్ ఆఫీసు ముందు ముట్టడులు నిర్వహించారు. అలాగే జిహెచ్ఎంసి కమిషనర్ మరియు ఎస్ ఆర్ డి పి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లకు పలు ఫిర్యాదులు సమర్పించారు.వారి నిరంతర పోరాటం ఫలితంగా 03-11-2025న జిహెచ్ఎంసి అధికారులు స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు ప్రారంభించడం ఒక ప్రజా విజయంగా నిలిచింది.ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు ఆకుల సతీష్ మాట్లాడుతూ "రెండు సార్లు అధికారంలో ఉన్నా, నిధులు ఉన్నా, ప్రజల కోసం పనులు చేయలేకపోయిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టారు. కానీ, మా నిరంతర పోరాటం వల్లే ఈ రోజు పనులు ప్రారంభమయ్యాయి. ప్రజా సమస్యల పరిష్కారానికి మేము ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి ఉంటాం. భవిష్యత్తులో ప్రజలు తమ సమస్యలను మా దృష్టికి తీసుకురావడమే కాకుండా, మాతో కలిసి నడిస్తే వాటిని త్వరగా పరిష్కరిస్తాం" అని తెలిపారు.అలాగే ఆయన ట్రాఫిక్ డైవర్షన్ రోడ్లలో వీధి లైట్లు ఏర్పాటు చేయడం, గుంతలు పూడ్చడం, స్టీల్ బ్రిడ్జ్ పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్దేశిత సమయానికి పూర్తిచేయాలని మున్సిపల్ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో కంది శ్రీరాములు, నల్ల జై శంకర్ గౌడ్, పులి బలరాం, భీమ్ రాజు, చందు, లక్ష్మీపతి రాజు, వేముల రమేష్, మనీష్ సరోజ్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు

## దమ్మాయిగూడ అణుశక్తి నగర్ వాటర్ ట్యాంక్ రోడ్ మూసివేతతో సిద్దార్థ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు



**అక్షర విజేత దమ్మాయిగూడ :** దమ్మాయిగూడ అణుశక్తి నగర్ వాటర్ ట్యాంక్ నుండి సిద్దార్థ కాలనీకి వచ్చే ప్రధాన రహదారిని కొందరు వ్యక్తులు అక్రమంగా మూసివేయడం వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కాలనీకి నేరుగా వచ్చే దారి మూసుకుపోవడం వల్ల.ప్రజలు వందల మీటర్లు అదనంగా తిరిగి మెయిన్ రోడ్ ద్వారా మాత్రమే రాకపోకలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. సిద్దార్థ కాలనీ వాసులు మాట్లాడుతూ, పిల్లలు స్కూల్‌కు వెళ్లడం, వృద్ధులు హాస్పిటల్‌కు వెళ్లడం, ప్రతి రోజు ఉద్యోగాలకు వెళుతున్న ప్రజలకు ఇది పెద్ద ఇబ్బంది. దారి మూసివేయడానికి ఎలాంటి అధికారం ఎవరికీ లేదు అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మేము అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోవడం లేదు. మా సమస్యలను ఎవరూ లెక్క చెయ్యడంలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక, కాలనీలో వున్నరహదారిపై ఇటీవల అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు ప్రారంభించి, వాటిని మధ్యలోనే ఆపివేయడం వల్ల పరిస్థితి మరింత దారుణమైంది. రోడ్డు బంద్ చేసిన వారు తమ ప్రయోజనం కోసం ప్రజల ప్రయాణ హక్కులను దెబ్బతీస్తున్నారని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఇద్దరు ఎంపిక




**అక్షర విజేత కమ్మరపల్లి :** కమ్మరపల్లి మండలం హాస కొత్తూరు ఉన్నత పాఠశాల చెందిన ప్రతిభ ఆశ్రీత అనే ఇద్దరు విద్యార్థినీలు రాష్ట్ర స్థాయి హాండ్ బుధవారం ఒక ప్రకటనలో బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు అరుణశ్రీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో మంచి ప్రతిభ కనబర్చడంతో సెలెక్టర్ లు ఇద్దరు విద్యార్థినీలను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసారని తెలిపారు. సంగారెడ్డి లో ఈ నెల ఏడు నుండి మూడు రోజుల పాటు జరిగే హాండ్ బాల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థినీలతో పాటు శిక్షణ ఇచ్చిన పాఠశాల పి డి మాధురి ని హెచ్ ఎం తో ఉపాధ్యాయులు అభినందించారు

## వక్ఫ్ ఆస్తుల్ని ఉమ్మిద పోర్టల్ లో నమోదు నమోదు చేసుకోవాలి





**అక్షర విజేత ఖమ్మం:-** మైనారిటీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన ఉమిద పోర్టల్ లో వక్ఫ్ ఆస్తుల్ని డిసెంబర్ 5వ తారీఖుకు ముందు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఉస్మాన్ పిలుపునిచ్చారు. మంగళవారం జమాతే ఇస్లామి హింద్ ఖమ్మం నగర కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వక్ఫ్ చట్టం అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మన ఆధీనంలో ఉన్న మసీదులు ,దర్గాలు ,స్మశాన వాటికలు, మదర్సాలు మరియువక్ఫ్ కు చెందిన ఇతర ఆస్తులను తగిన పత్రాలతో సమర్పించాలని తెలిపారు. ఈ విషయంలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే ఖమ్మం జిల్లా వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ ఫయాజుద్దీన్ ని సంప్రదించాలని కోరారు .ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ ఖమ్మం నార్త్, సౌత్, ఈస్ట్ బాధ్యులు యూసుఫ్ షరీఫ్ నిజాముద్దీన్, అబ్దుల్ సుబూర్,కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్ ఖాన్, షరీఫ్, పట్టణ అధ్యక్షులు జహంగీర్ షరీఫ్ మరియు వివిధ మసీదు కమిటీల బాధ్యులు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## సెక్రటేరియట్‌లో సుదర్శన్ రెడ్డికి రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి శుభాకాంక్షలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన సుదర్శన్ రెడ్డి సెక్రటేరియట్‌లోని కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట, మాజీ ఎమ్మెల్సీ నర్సారెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి నాగేష్ రెడ్డి, పీసీసీ డెలికెట్ శేఖర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, ఐసీ డి ఏం ఎస్ మాజీ చైర్మన్ మునిపల్లిసాయరెడ్డి,మాజీఎంపీపీ రాజన్న, మాజీసర్పంచ్ చిన్నసాయరెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## కార్తీక వనభోజనాల్లో పాల్గొనాలని బండి రమేష్ కు ఆహ్వానం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కమ్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే కార్తీక మాసం వన భోజనాలకు కూకట్పల్లి ఇంచార్జ్ ,టిపిసిసి ఉపాధ్యక్షులు కమ్మ సంఘాలకు కన్వీనర్ బండి రమేష్ ను ఆహ్వానించినట్లు నిర్వాహకులు తెలిపారు. కమ్మ సంఘం ఆధ్వర్యంలో వన భోజనాల కార్యక్రమం తెలిపారు. కూకట్పల్లి కమ్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల్ నాగేశ్వరావు ప్రత్యేక అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిక్కసారి నాగేశ్వర్, సంఘ సభ్యులకు ఏ.ఎం.సి డాక్టర్ మధు,శ్రీ పిన్నమనేని రాధాకృష్ణ గారు,శ్రీ నిమ్మగడ్డ తిలక్,శ్రీ కిలారి శ్రీనివాస్ బాబు,శ్రీ గాదెల అనిల్ కుమార్ , వేజెండ్ల కిషోర్,కందుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన మద్దతుతో జూబ్లీహిల్స్‌లో బీజేపీ గెలుపు ఖాయం: ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో జనసేన పార్టీ బీజేపీకి ప్రకటించిన మద్దతు సానుకూల పరిణామమని, ఈ మద్దతుతో బీజేపీ గెలుపు ఖాయమని ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన మద్దతు బీజేపీకి మరింత బలం ఇచ్చింది, ఈ ఎన్నికలో ఆంధ్రప్రదేశ్ కూటమి తరహా విజయాన్ని జూబ్లీహిల్స్‌లో కూడా సాధిస్తామని అన్నారు. అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి విజయం కోసం బీజేపీ, జనసేన కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆశలు మార్పు వైపే ఉన్నాయి, అభివృద్ధి, స్వచ్ఛమైన పాలన కోసం ప్రజలు కమలానికి ఓటు వేస్తారని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించిన మద్దతుకు కృతజ్ఞతలు తెలుపుతూ, రాష్ట్ర అభివృద్ధి కోసం పవన్ కళ్యాణ్ స్ఫూర్తిదాయక నిర్ణయం రాజకీయాలకు నూతన దిశను చూపుతోందని కొమరయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ గౌడ్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మీకు ఈ ఆర్టికల్‌ను టీవీ న్యూస్ స్క్రిప్ట్ (30 సెకన్ల) లేదా సోషల్ మీడియా పోస్టు ఫార్మాట్‌లో కూడా తయారు చేయమంటారా?

# శ్రీ నాగలింగేశ్వర స్వామి రెడ్డి గుడిలో 10వేల ప్రమిదలతో కార్తీక దీపోత్సవం





**అక్షర విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రంలోని శ్రీ నాగలింగేశ్వర స్వామి రెడ్డి గుడి దేవాలయంలోకార్తీక దీపోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం 10 వేల ప్రమిదలతో శ్రీనాగలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దీపోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 10 వేల ప్రమిదలతో దీపోత్సవానికి చిన్నపిల్లలు, యువకులు పాల్గొని ప్రమిదలను గుడి చుట్టూ పెట్టి దీపం నూనెతో వత్తులను వెలిగించారు. ఈ కార్తీకదీపోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలు దేవాలయఆవరణలో దీపం వత్తులను భక్తిశ్రద్ధలతో వెలిగించి అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్తీక దీపోత్సవానికి నూనెను అందించిన దాతలకు ఆలయ కమిటీ వారు స్వామివారి ఆశీర్వాదాలు ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నారు.

# తెలంగాణ జాగృతిలో బీఆర్ఎస్ నాయకుల చేరిక

## కండువా కప్పి ఆహ్వానించిన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత




**అక్షర విజేత నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ జాగృతిలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులకు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వారికి కండువాలు కప్పి జాగృతి లోకి ఆహ్వానించారు. బుధవారం నిజామాబాద్ లోని జాగృతి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారు కవిత ఆధ్వర్యంలో జాగృతిలో చేరారు. ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు, నిజామాబాద్ జిల్లా నాయకుడు సూదం రవిచంద్ర, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం మోపాల్ మాజీ జెడ్పీటీసీ సభ్యుడు నరేశ్, ప్రముఖ బీసీ నాయకుడు శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా ఆద్యక్షురాలు విజయ లక్ష్మి, యాదవ సంఘం జిల్లా మహిళ ఆద్యక్షురాలు మంజుల యాదవ్, బోధన్ నియోజకవర్గంలోని నవీపేట మండలం రాంపూర్ మాజీ సర్పంచ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ దొంత ప్రవీణ్, మొకన్ పల్లి మాజీ ఎంపీటీసీ జనార్దన్, మహంతం మాజీ సర్పంచ్ రాజేశం, నందిగాం మాజీ ఎంపీటీసీ సంజీవ్, పీఏసీఎస్ డైరెక్టర్ సౌద శ్రీనివాస్,బినోల మాజీ సర్పంచ్ పీతంబర్, నాయకులు సన్నీ, సాయి కుమార్, డాంగే సతీశ్, కుమ్మరి కృష్ణ తదితరులు జాగృతిలో చేరారు. రెంజల్ మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గౌరాజీ రాఘవేంద్ర యాదవ్,నాయకులు నీల, తెలంగాణ శంకర్, తిరుపతి, రాము చేరారు. బోధన్ నియోజకవర్గానికి చెందిన నాయకులు శంకర్, శేఖర్ రాజ్, జాదవ్ రాజ్, నిజామాబాద్ అర్బన్ కు చెందిన శంకర్, విద్యార్థి విభాగం జిల్లా నాయకుడు శ్రీనివాస్ గౌడ్ తదితరులు చేరారు. కార్యక్రమంలో రైతు జాగృతి మంతెన నవీన్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా ఆద్యక్షుడు ఆవంతి కుమార్, మగ్గరి హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.

# దాన్యం కొనుగోలు చేసి ట్యాగ్ చేయబడిన మిల్లుల కు మాత్రమే పంపాలి

## జిల్లా పౌర సరఫరాల అధికారి వారి కార్యాలయము, ఖమ్మం.





**అక్షర విజేత ఖమ్మం:**-జిల్లా కలెక్టర్, ఖమ్మం వారి ఆదేశముల మేరకు ది:05.11.2025న ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మేనేజర్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ వారితో పాటు తనిఖీ చేసి ప్రభుత్వం సూచించిన ఫాక్ నిభందనలను పాటిస్తూ, దాన్యం కొనుగోలు చేసి సంభందిత (ట్యాగ్ చేయబడిన) మిల్లులకు మాత్రమే పంపవలసినదిగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లను ఆదేశించడం జరిగినది మరియు వాతావరణ శాఖ సూచనలను పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవలసినదిగా తెలియజేయనైనది. కల్లూరు మండలములోని మిల్లులను తనిఖీ చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన దాన్యాన్ని అలసత్వం వహించకుండా త్వరీతగతిన అన్-లోడు చేసుకొని అట్టి ధాన్యానన్ని ఒపమ్స్ నందు నమోదు చేసేయగలరని మిల్లర్లను ఆదేశించనైనది. మరియు ఖమ్మం జిల్లాలోని మొత్తం 326 ధాన్యం కొనుగోలు కేంద్రాలకు గాను 321 కేంద్రాలు ప్రారంభించగా అందులో 5 కేంద్రాల నుండి సుమారు 203 మెట్రిక్ టన్నుల గ్రేడ్ -ఏ- ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగినది అట్టి ధాన్యం విలువ రూ. 48,49,670/-

# అనుమానాస్పదంగా బాలుడు మృతి



**అక్షర విజేత గజ్వేల్:** అనుమానస్పదంగా బాలుడు మృతి చెందిన సంఘటన మర్కూక్ మండలం యూసఫ్ ఖాన్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ దామోదర్ తెలిపిన వివరాల ప్రకారం మర్కూక్ మండలంలోని యూసఫ్ ఖాన్ పల్లిలో మంగళవారం రోజు సాయంత్రం అందాజ 5గంటల 30నిమిషాల ప్రాంతంలో బసదపు సంధ్య, కుమార్ కొడుకు అయిన చాణక్య 18నెలల అబ్బాయి ఇంటి ముందు ఉన్న రోడ్డుపైన ఆడుకుంటుండగా అదే సమయంలో గుర్తుతెలియని విషపు పురుగు కుట్టిందని అనుమానంతో బాబును అతని తల్లి చికిత్స కొరకు ఆర్ వివం హాస్పిటల్ కు తరలించారు. ఆర్వీఎం హాస్పిటల్ డాక్టర్ పల్స్ చెక్ చేసి బాబు చనిపోయాడని కుటుంబ సభ్యులతో వెల్లడించారు. చాణక్య తల్లిదండ్రులు బసదపు సంధ్య కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై దామోదర్ కేసు నమోదు చేయడం జరిగిందిని తెలిపారు.

# శివనామస్మరణతో ప్రారంభమైన దక్షిణ కాశి బుగ్గ జాతర

## 2 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు.

## మొదటి రోజు జాతరలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఆరుట్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ బుగ్గరామ లింగేశ్వర స్వామి జాతర సందర్భంగా మొదటిరోజు దర్శనం చేసుకుని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక మాసంలో 15 రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించే జాతర రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని ఆరుట్ల శ్రీశ్రీశ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర బుధవారం కార్తీక పౌర్ణమి రోజు నుంచి ప్రారంభం అవుతున్న సందర్భంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దక్షిణ కాశీగా పేరు పొందిన బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర ఈ ప్రాంతంలో చాలా ప్రాధాన్యత పొందిందని గత సంవత్సరం లక్షకు పైన భక్తులు దర్శించారు అన్నారు. ఈ సంవత్సరం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆలయ అభివృద్ధి కోసం దాదాపు 2 కోట్ల రూపాయలతో రోడ్లు వేసే కార్యక్రమం, ఇక్కడ గెస్ట్ హౌస్ కట్టే కార్యక్రమం, ఇక్కడికి మహిళలు వచ్చినప్పుడు స్నానాలు చేయడానికి కానీ, బట్టలు మార్చుకోవడానికి కానీ అన్ని వసతులు కల్పించడానికి దాదాపు నెల రోజుల నుంచి అధికారులందరి కృషితో ఆర్టీసీ ప్రత్యేక బస్సులు గాని, ఎమ్మార్వో, ఎంపీడీవో, పోలీసు సిబ్బంది గానీ, మెడికల్ సిబ్బంది గానీ అందరి పరిరక్షణలో ఇంకా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనే అవకాశం ఉందని ఈ సంవత్సరం నీటి ప్రవాహం కూడా ఎక్కువగా ఉందని ఇది ఎవరో తెస్తే వచ్చేది కాదు అని భగవంతుడి కృప ఉండాలి అన్నారు. ఆ భగవంతుని కృప వల్ల ఇంకా కూడా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని ఆ దేవుని కృప కటాక్షాలు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలతో పాటు తెలంగాణ ప్రజల అందరి ఆయన ఉండాలని వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పోలీసు బృందం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కీసరగుట్టలో కార్తీక పౌర్ణమి సందడి




## భక్తులతో కళకళలాడిన శ్రీరామలింగేశ్వర ఆలయం..




**అక్షర విజేత,కీసర :** మేడ్చల్ జిల్లా కీసర మండలం పరిధిలోని కీసరగుట్టలో కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా కీసరగుట్టలోని శ్రీ భవాని శివదుర్గ సమేత స్వయంభూ శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయం భక్తులతో రద్దీగా కనిపించింది. వేకువజాముననే భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారి దర్శనం కోసం క్యూలైన్లలో నిలబడ్డారు. భక్తులు గంగాజలంతో స్వామివారికి అభిషేకాలు చేస్తూ హరహర శంభో నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఆలయ ప్రాంగణంలో ఉన్న శివలింగాలకు మహిళలు పాలాభిషేకాలు చేయగా, కుటుంబ సమేతంగా కార్తీక దీపాలు వెలిగించి తమ మొక్కులుచెల్లించుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శానిటేషన్, తాగునీటి సదుపాయం, భద్రతా చర్యలను బలోపేతం చేయడంతో భక్తులకు ఎటువంటి అంతరాయం లేకుండా దర్శనం జరుగుతోందని ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ, కార్యనిర్వాహణ అధికారి కట్ట సుధాకర్ రెడ్డి తెలిపారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహిన ప్రత్యేక పూజల్లో భక్తులు పాల్గొనడంతో కీసరగుట్టలో పండుగ వాతావరణం నెలకొంది.


# ఘనంగా కార్తీక దీపారాధనలు

## భక్తులతో సందడిగా ఆలయాలు




**అక్షర విజేత నిజామాబాద్ ప్రతినిధి :** కార్తీక మాసం పౌర్ణమి సందర్భంగా శివ వైష్ణవాలయాలు భక్తులు దీపారాధన లు నిర్వహించారు. నగరంలోని నీలకంఠేశ్వర ఆలయం, శంభులింగేశ్వరాలయం, మార్కెండేయ మందిరం, శ్రద్ధానంద్ గంజ్ లో ఉమామహేశ్వరాలయం, నందిగుట్ట శివాలయం, మనోకామేశ్వరాలయం, దీపోత్సవం కన్నుల విందు చేశాయి. బిల్వపత్ర అర్చనలు, అభిషేకాలతో భక్తులు పరమశివుని కొలిచారు. ఇళ్లల్లో భక్తిశ్రద్ధలతో తులసి వివాహం వైభవంగా నిర్వహించారు. స్వస్తిక్ శివలింగం ఆకృతులలో ప్రమిదలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. పవిత్రమైన మాసం కార్తీక మాసం అని కార్తీక పౌర్ణమి రోజు తులసి చెట్టు వద్ద దీపాలు వెలిగించి పూజలు చేయడం వలన విశేష ఫలితాలు లభిస్తాయని భక్తులు నమ్మకం. కార్తీక పౌర్ణమి సందర్భంగా తులసి వివాహములు, ఉసిరిక దీపములు, సత్యనారాయణ స్వామి వ్రతములు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు. కార్తీక పౌర్ణమి రోజున ఒక్క దీపం వెలిగిస్తే సంవత్సరమంతా తులసి మొక్క దగ్గర దీపం వెలిగించిన పుణ్యం కలుగుతుంది అని అందుకే కార్తీక మాసం ఎంతో మంచిదని తెలిపారు. కార్తీక పౌర్ణమి రోజు తులసి వివాహాలు చేయడం ఎంతో పుణ్యప్రదమని భక్తులు భావిస్తారు. నగరంలోని నీలకంఠేశ్వరాలయం లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు ఓం నమశ్శివాయ, గోవింద నామస్మరణతో దీపాలు వెలిగించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. న్యాల్కల్ రోడ్ లలితా దేవి ఆశ్రమ ఆలయంలో భక్తిశ్రద్ధలతో తులసి వివాహం వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు పుష్పార్చనలు వైభవంగా నిర్వహించారు. శ్రీ శంభు లింగేశ్వర ఆలయం లో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయఅర్చకులు ఆధ్వర్యంలో హారతి, అర్చన అభిషేకాలను నిర్వహించారు. నగరంలోని ప్రగతి నగర్ మనోకామేశ్వరా లయంలో ఉదయం నుంచి అభిషేకాలు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేకంగా పాలను ఏర్పాటు చేశారు. పాలను శివలింగం పై పోసేలా ఏర్పాటు చేసి భక్తులకు సంతోషాన్ని కలిగించారు. నగరంలోని జండా గల్లీలో గల జెండా బాలాజీ ఆలయంలో భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వెంకటేశ్వర స్వామిని ఉదయం నుంచి భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గోల్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కోటగుళ్లలో దీపోత్సవం శివ నామస్మరణతో మార్మోగిన గణపేశ్వరాలయం





## ఉసిరి మామిడి చెట్ల వద్ద దీపాలు వెలిగించిన మహిళలు



**అక్షర విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రంలో ని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణకేశ్వరాలయం కోట గుళ్ళు కార్తీక పౌర్ణమి పర్వదినాన దీపోత్సవంతో కోట గుళ్ళు దేదీప్యమానంగా భక్తులకు దర్శమిచ్చాయి. గణపేశ్వరాలయం కోట గుళ్ళు వేయి వెలుగుల కాంతులతో భక్తుల్లో భక్తి భావం నింపాయి. కాకతీయుల కళాక్షేత్రం శ్రీభవానిసహితగణపేశ్వరాలయంలో కార్తీక పౌర్ణమి దీపో త్సవం సందర్భంగా ఉదయం అర్చకులు గంగాధర్ , జూలపల్లి నాగరాజు లు మొదట గణపతి పూజ నిర్వహించారు. తెల్లవారుజామున కార్తిక దీపాలను వెలిగించి పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుండి భక్తుల అధిక సంఖ్యలోవచ్చిస్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవాన్ని పురస్క రించుకొని 21వేల దీపాలను వెలిగించారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయం ప్రాంగణంలో దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలోని ఉసిరి, మేడి, జమ్మి, మారేడు వృక్షాల వద్ద దీపాలు వెలిగించి ప్రసాదాలు సమర్పించారు. సాయంకాల సమయంలో 6 గంటలకు ఆలయంలో ఏర్పాటుచేసిన 21 వేల దీపాల ను వెలిగించి పాఠశాలల విద్యార్థినీలు, మహిళల సహకారంతో దీపోత్సవకార్యక్ర మాన్ని పరిరక్షణ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన 21 వేలదీపాలు వెలిగించడంతో ఆలయ ప్రాంగణం మొత్తం దీపాల కాంతులతో విరాజిల్లింది. గణపేశ్వరాలయం కోటగుళ్లలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం మహిళలకు వాయినాలు సమర్పించారు. భూపాలపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ గౌడ్ ఎస్ఐ రేఖ అశోక్ లు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించా రు. దీపోత్సవ కార్యక్రమం సుమారు 5 గంటల పాటు కొనసాగింది.

# శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో కార్తీక శోభ ప్రత్యేక అలంకరణలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దర్శనం

## భక్తులకు అన్నప్రసాద వితరణ



**అక్షర విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో విశేషమైన రోజు కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి ఆలయ ప్రాంగణాన్ని పూలదండలతో,మామిడి తోరణాలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదం,అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ పాములపర్తి గ్రామంలోని మహిమగల శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ప్రాంగణంలో ప్రతి పౌర్ణమి రోజు అమ్మవారికి అభిషేకం నిర్వహించి,అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ఈ పౌర్ణమి రోజు అన్నప్రసాదానికి శ్రీగిరి పల్లి మల్లేష్ సౌందర్య దంపతులు 21700 రూపాయలు ఆలయ కమిటీకి అందజేయడం జరిగింది. వారికి ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి మెమెంటో అందజేసి ఘనంగా సత్కరించారు. అన్నప్రసాదానికి దాతలు ఎవరైనా ఉంటే ఆలయ కమిటీని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు శశిధర్ పంతులు,మ్యాకల కనకయ్య ముదిరాజ్,పిట్ల మహేష్,పెద్ద బోయిని చిన్న మల్లయ్య,చెక్కల మల్లేశం,జుట్టు సుధాకర్,మ్యాకల శ్రీనివాస్,పుట్ట స్వామి,దుర్గా ప్రసాద్ గౌడ్,దండు దుర్గేష్,దొండ మహేష్,బాల్ రాజు,శ్రీకాంత్ గుడి కమిటీ సభ్యులు,ముదిరాజ్ సంఘం సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శుభారంభం





## చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా భీమ్ భారత్

## పేదలకు సొంతింటి కల సాకారం

## బోడంపహాడ్, సర్దార్ నగర్ గ్రామాలలో

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

**అక్షర విజేత షాబాద్ :** షాబాద్ మండలం బోడంపహాడ్, సర్దార్ నగర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద భూమిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. చేవెళ్ళ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామేన భీమ్ భరత్ ప్రధాన అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. భీమ్ భరత్ ప్రజలతో సత్సంబంధాలు కలిగి, ఎల్లప్పుడూ వారితో కష్టసుఖాలు పంచుకునే నాయకుడిగా పేరుపొందారు. ఆయన మాట్లాడుతూ, పేదల సంక్షేమం తన వ్యక్తిగత ధ్యేయమని, ఇలాంటి పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలనేది తన ఆకాంక్ష అని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించబడుతుందని, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అదనంగా రూ.1 లక్ష సాయం ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ విధంగా ఎస్సీ, ఎస్టీలకు రూ.6 లక్షలు, బీసీ, మైనార్టీలకు రూ.5 లక్షల సాయం అందించనున్నట్లు వివరించారు. భీమ్ భరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమాన్ని ఎల్లప్పుడూ ముందుకు తీసుకెళ్తుందని, ఈ పథకం ద్వారా వేలాది కుటుంబాలు తమ సొంతింటి కలను సాకారం చేసుకుంటాయని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల కేటాయింపు జరిగిందని, ప్రస్తుత విడతలో సొంత స్థలం ఉన్నవారికి ఇళ్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను మహిళల పేరుమీదే మంజూరు చేయడం మహిళల స్థాయిని పెంచే నిర్ణయమని తెలిపారు. మహిళలు సంతోషంగా ఉంటే కుటుంబం, సమాజం బాగుంటుందని అన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయడం తన కర్తవ్యమని భీమ్ భరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో షాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య, మాజీ సర్పంచ్ తమ్మాలి రవీందర్, మొయినాబాద్ మండలం అధ్యక్షుడు మానయ్య, వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, మన్మరి మాజీ సర్పంచ్ సత్యనారాయణ, అంతరం మాజీ సర్పంచ్ బుచ్చయ్య, నర్సిములు, నవీన్, కోట నరేష్, మొయినాబాద్ సీనియర్ నాయకులు కరణ్, గణేష్, బిక్షపతి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా గురునానక్ జయంతి

## భక్తిశ్రద్ధలతో సంకీర్తన ,గురు గ్రంధ పఠనం.

## భారీ శోభాయాత్ర,, ఆకట్టుకున్న విన్యాసాలు.






**అక్షర విజేత నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని గాజుల్‌పేట్‌లో గల గురుద్వారాలో గురునానక్ జయంతి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచి గురుద్వారాలో సంకీర్తన, గురు గ్రంథ పఠనం కొనసాగింది. గురు గ్రంద్ ఔన్నత్యాన్ని భక్తులకు వివరించారు. గురు నానక్ చూపిన మార్గంలో లోకహితం ఆకాంక్షించాలని తెలిపారు. సిక్కులు తమ సాంప్రదాయాలను పాటిస్తూ గురు గ్రంథంలోని విషయాలను జీవితంలో అన్వయించుకోవాలని సూచించారు. అనంతరం సిక్కులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అన్న ప్రసాదంలో పెద్ద సంఖ్యలో సిక్కులు గురుద్వార్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. గురునానక్ జయంతి సందర్భంగా గురుద్వారాలో ప్రముఖులు పాల్గొని గురుద్వార్‌లో ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో సిక్కులు పాల్గొన్నారు. సాయంత్రం గురుద్వారా నుంచి పెద్ద బజార్, నెహ్రూ పార్క్ అహ్మదీబజార్ మీదుగా శోభాయాత్ర సాగింది. వారి విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. సిక్కులు మహిళలు తదితరులు తెలిపారు.

# రాముని బండ ఆలయ రాజగోపుర నిర్మాణానికి శంకుస్థాపన




**అక్షర విజేత గజ్వేల్ :** కార్తీక పౌర్ణమి సందర్భంగా మండల పరిధిలోని జంగం రెడ్డిపల్లి గ్రామంలో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి రాముని బండ జాతర సందర్భంగా దేవాలయ కమిటి ఆధ్వర్యంలో ఆచార్యులు జగన్నీవాస చారి ఆధ్వర్యంలో ఆలయం వద్ద రాజగోపురం నిర్మాణానికి శంకుస్థాపన మహెూత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.ఉదయం 4 - 15 నిమిషాల నుండి 5:40 వరకు రాజగోపుర నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం అనంతరము స్వామి వారికి అభిషేకాలు, అష్టోత్తర నామాలు కార్తిక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజ గోపురం నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ఆధ్యాత్మిక కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమార్ ,పెద్దలు ఆలయ కర్తలు రవీందర్ రెడ్డి, ప్రొద్దుటూరు శ్రీనివాస్, చారీ, పిఎసిఎస్ చైర్మెన్ ఆలెటి ఇంద్రసేన రెడ్డి, తీగుల్ మాజీ సర్పంచ్, యువజన కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు కప్పర భాను ప్రకాశ్ రావు,హన్మంత రెడ్డి, ముదిరాజు సంఘం అధ్యక్షులు కొండయ్య, ప్రశాంత్, లక్ష్మన్ రాజు, ఆలయ నిర్మాణ దాతలు గ్రామస్తులు,యువకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సుగుణ పౌల్ట్రీ ఫారమ్ తరలింపు కోసం పోతుల బొగుడ గ్రామస్తులునిరసన!!




**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని పోతుల బోగోడ గ్రామం లోసుగుణ పౌల్ట్రీ ఫారమ్ నుండి వెలువడే తీవ్ర దుర్వాసనతో పొతులగుడ గ్రామస్తులు, తీవ్రంగా బాధపడుతున్నారు. సుగుణ ఫారమ్‌ను తరలించాలని డిమాండ్ చేస్తూ బుధవారం (5 నవంబర్ 2025) ధర్నా చేశారు. గ్రామానికి సమీపంలో ఉన్న ఈ యూనిట్ వల్ల పర్యావరణ మాటుపడుతోందని, ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడిందని నిరసనకారులు ఆరోపించారు.దుర్వాసనతో దినచర్యలు భగ్గమయ్యాయి: ఫారమ్ వల్ల రోజంతా కుళ్ళిన మాంసం, వ్యర్థాల వాసన వ్యాపిస్తుందని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. వ్యవసాయానికి హాని: ఫీడ్ ఫ్యాక్టరీ వల్ల నేల, నీటి వనరులుకలుషితమవుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ చర్య కోసం కోరిక: ఫారమ్‌ను గ్రామం నుండి 5 కిలోమీటర్ల దూరంలోకి తరలించాలని, లేకుంటే దాన్ని మూసివేయాలని నిరసనకారులు డిమాండ్ చేశారు.

# దెబ్బతిన్న నాగపూర్ రోడ్డుకు తక్షణ మరమ్మతులు

## ఎమ్మెల్యే సహకారంతో మరమ్మత్తులు చేయిస్తున్న కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో చైర్మన్ రఘు యాదవ్





**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి :** గత రోజుల నుండి ఎడతెరిపిలేని వర్షాలకు వచ్చిన భారీ వరదలతో రేవల్లి మండల పరిధిలోని పలు రహదారులు దెబ్బతిన్నాయి. రోడ్లు, బ్రిడ్జిలపై వాగులు ఉప్పొం గడంతో పలుచోట్ల రోడ్లు తెగిపోయాయి. రాకపోకల కు తీవ్ర ఆటంకం ఏర్పడింది. దీంతో బుధవారం రేవల్లి నుండి నాగపూర్ గ్రామం మినగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బ తినడంతో వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి సహకారంతో కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో చైర్మన్ రఘు యాదవ్ రోడ్లకు తాత్కాలికం మరమ్మత్తులు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించిన ఎర్రవల్లి గ్రామ యువకులు



**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో రోడ్ కి ఇరువైపుల ఉన్న చెట్ల కొమ్మలతో వాహనదారులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గ్రహించిన ఎర్రవల్లి గ్రామ యువకులు ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు.ఈ కార్యక్రమంలో పొడమేకల స్వామి చెన్నోజీ చందు, కీసరి రాము చెట్ల కొమ్మలను తొలగించారు. వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రమాద బాధితుడకు ఆర్థిక సాయం చేసిన పూర్ణచంద్రారెడ్డి





**అక్షర విజేత ఎర్రుపాలెం :** ప్రమాదవశాత్తు మోకాలు ఇరిగి ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం చేసిన ఫలితం దక్కక మనోవేదనతో బాధపడుతున్న బాధితుడి పరిస్థితిని తెలుసుకొని ఆర్థికంగా ఆదుకునేందుకు ముందుకొచ్చిన మానవతావాది యరమల పూర్ణ చంద్ర రెడ్డి. ఎర్రుపాలెం మండలం భీమవరం గ్రామానికి చెందిన కోట సామేలు కు గత ఆరు నెలల క్రితం ప్రమాదంలో మోకాలు ముక్కలు ముక్కలుగా విరిగి మోకాలు శాస్త్ర శిక్షకు ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్ చేసిన ఫలితం దక్కలేదు. బుధవారం దుర్ఘటన జరిగిన విషయం తెలుసుకున్న పూర్ణ చంద్ర రెడ్డి స్వయంగా వారి గృహానికి వెళ్లి పరామర్శించి మనోధైర్యం ఇచ్చి తిరువూరు హన్సు ఎముకల హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడి శస్త్ర చికిత్సకు అయ్యే సగం ఖర్చు భరిస్తానని అభయమిచ్చి ఆపరేషన్ చేసి ఆదుకున్న మనసున్న మారాజు పూర్ణ చంద్ర రెడ్డి అన్నారు. మాలాంటి నిరుపేదలకు అండగా ఉంటూ ఆర్థిక సహాయం చేసిన పూర్ణచంద్రారెడ్డికి సామెల్ కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.మండలంలో అనేక మంది బాధితులకు తమ వంతు సహాయ సహకారాలు అందజేయటంలో ముందుంటారని అలాంటి దాతృతత్వం కలిగిన మనిషికి గ్రామ ప్రజలు కూడా ఆయనకు అభినందనలు తెలియజేశారు

# నూతన ఎస్ఐ గా బాధ్యత తీసుకున్న నాగరాజు



**అక్షర విజేత,చిన్నంబావి :** చిన్నంబావి మండల కేంద్రంలో నూతన ఎస్ఐ గా నాగరాజు బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ జగన్మోహన్ బదిలీపై వెళ్లగా నారాయణ పేట వీ ఆర్ లో ఉన్న విధులు నిర్వహిస్తున్న నాగరాజు బదిలీపై ఇక్కడికి వచ్చారు.చిన్నంబావి పోలీసుస్టేషన్ సబ్ఇన్సపెక్టర్‌గా నాగరాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం విఘాతం కలిగించకుండా మండల ప్రజలు సహకరించాలని వారు కోరారు. ఎవరైనా సామాన్య ప్రజలవిధులకు రాజకీయ నాయకులు లకు ఎలాంటి ఆటంకం కలిగిస్తే ఎంతటి వారిపై అయినా చర్య తప్పవని హెచ్చరించారు. తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.చిన్నంబావి పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలియాజేశారు.

# రామునిబండ రామాలయంలో రామకోటి రామరాజుకు సన్మానం

## ప్రత్యేక పూజాలు నిర్వహించిన రామకోటి రామరాజు దంపతులు

## శాశ్వతమైంది రామ నామం ఒక్కటే, లిఖించండి

## భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు




**అక్షర విజేత గజ్వేల్:** జగదేవపూర్ మండలం జంగంరెడ్డి పల్లెలో వెలిసిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి నాడు ప్రత్యేక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈ బ్రహ్మోత్సవాళ్ళో భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు దంపతులు పాల్గొన్నారు. దేవాలయ ప్రధానర్చకులు జగన్నివాసాచార్యులు, తాజా మాజీ సర్పంచ్ దుబ్బాక కుమార్ ప్రత్యేక పూజలు చేయించి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామనామం అమోగమైనధన్నారు. రామ నామమే ప్రాణమని రామకోటి రామరాజు చేస్తున్న నిర్విరామ రామభక్తి కృషి అమోగం అన్నారు. రామనామాన్ని లక్షల మంది భక్తులచే లిఖింపజెపించడం అయన రామభక్తికి నిదర్శనం అన్నారు. పచ్చని పంట పొలాల మధ్య బండపై వెలిసింది కాబట్టి దీనిని రాముని బండగా ప్రసిద్ధి చెందిందన్నారు.

# మతోన్మాదం ప్రగతికి ప్రమాదకరం




**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** దేశంలో మతోన్మాదం పెరగటం దేశ ప్రగతికి ఆటంకమని వామపక్ష ప్రజాసంఘాల నేతలు అభిప్రాయపడ్డారు. వనపర్తి సిపిఐ కార్యాలయంలో కవిజనజ్వాల రాధాకృష్ణ రచించిన 'జనజ్వాల మహా కవిత్వం'పుస్తకాన్ని భారత విప్లవోద్యమ నిర్మాత కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి 41వ వర్ధంతి సందర్భంగా ప్రోగ్రెస్ డెమోక్రటిక్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జే రమేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు జనజ్వాల రాధాకృష్ణ, డా. భగవంతు, కొంకల నారాయణ, గణేష్, కేశవులు, వెంకటేష్, మోష తదితరులు మాట్లాడుతూ.. పాలకులు దేశంలో మతాన్ని పెంచిపోషిస్తున్నారన్నారు. బడుగు బలహీన వర్గాల్లో మతాన్ని ఎక్కించి సమస్యలపై పోరాడకుండాపక్క దారి పట్టిస్తున్నారు. వామపక్ష భావజాలమే దేశంలో ఉండే 90% మంది పేదలు ఎస్సీ,ఎస్టీ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తుంది అన్నారు. పార్టీలకతీతంగా వామపక్ష భావజాలం గల వారందరూ ఐక్యమై పోరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా చైతన్యానికి ప్రతిబంధకంగా పరిణమించే మతం కులం జాతి వివక్షతను ఎదుర్కోవలసిన అవసరం ఉందన్నారు. భారత రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు ఐక్యమైపోనాల్సిన అవసరం ఉందన్నారు. భారత రాజ్యాంగాన్ని ప్రజాహక్కులను వామపక్షాలు మాత్రమే కాపాడగలవన్నారు. వాపక్షవాదులందరూ సంఘటితం కావలసిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. శ్రీరామ్, గోపాలకృష్ణ శ్రీహరి రవిచంద్ర సంఘ రక్షిత కుతుబ్ అరవిందు తదితరులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వర స్వామి గుడి నిర్మాణం కొరకై విరాళం ఇచ్చిన దాతలు



**అక్షర విజేత పెబ్బేర్ :** పెబ్బేర్ శ్రీ రామలింగేశ్వర స్వామి గుడి నిర్మాణం కొరకై కార్తీక పౌర్ణమి సందర్భంగా రమాదేవి పురుషోత్తం మనోజ్ కుమార్ సంగీత రవి వర్మ ప్రియాంక కుటుంబ సభ్యులు కలిసి స్వామివారి గుడి నిర్మాణం కొరకు 25 ,116 లను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు

# అన్నదానం... మహాదానం....



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర ఆలయం వద్ద బుధవారం అయ్యప్ప స్వాములకు మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. సూర్యాపేట పట్టణానికి చెందిన కొంపెల్లి ఉషారాణి కుమారుడు కొంపెల్లి అనిల్ రెడ్డి, ఆశ్రిత రెడ్డి, స్నేహిత్ రెడ్డి లు అమెరికాలో నివాసం ఉంటూ వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద అయ్యప్ప స్వాములకు, అన్ని మాల ధారణ స్వాములకు, అన్నప్రసాద వితరణ చేశారు. సుమారు 1000 మంది స్వాములకు అన్న ప్రసాద వితరణ చేసి అనంతరం ఉషారాణి మాట్లాడుతూ ఈరోజు మా కుమారుడు కుటుంబ సభ్యులు కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వాములందరికీ అన్న ప్రసాద వితరణ చేయడం ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. అన్నదానం గొప్పదానంగా భావించి స్వాములు అందరికీ సేవ చేయాలనుకున్నామని మన సేవలను ఆ దేవుడు ఎప్పుడు గుర్తిస్తాడని తెలియజేశారు. రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో పాటు అన్ని మాల ధారణ స్వాముల ఆశీస్సులు మా కుటుంబం పై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు... అనంతరం కుటుంబ సభ్యులు స్వాముల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు అనిత, సురేందర్ రెడ్డి, భవిష్య, నవీన, నవీన్ రెడ్డి,ప్రశాంత, వేణు, వాసవి, మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి

### తన పుట్టినరోజు సందర్భంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన డాక్టర్ సుధీర్ కుమార్




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన మన అమ్మ హాస్పిటల్ ఎండీ, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్ అన్నారు డాక్టర్ సుధీర్ కుమార్ తన పుట్టినరోజు సందర్భంగా తాను చదువుకున్న నూతనకల్ మండలం ఎర్ర పహాడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన రూ.50 వేల విలువ ప్యూరిఫైడ్ ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి మాట్లాడారు.తన పుట్టినరోజు సందర్భంగా తాను చదువుకున్న పాఠశాలపై మమకారంతో విద్యార్థుల కొరకు ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయటం ఆనందంగా ఉందన్నారు.తాము చదువుకున్న ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి చేయూతని అందించాలని కోరారు.ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వరూపలక్ష్మి, దాచేపల్లి అంజయ్య, పాఠశాల హెచ్ఎం అనంతుల కళావతి,టీచర్లు భాగ్యలక్ష్మి, సవీందర్ రెడ్డి, ఏఏపీసీ చైర్ పర్సన్ ధర్మారపు వెంకటమ్మ, కొమ్మనబోయిన అనిల్, అనంతుల బిక్షపతి, శ్రీను, నాగలింగం, అశోక్, నాగిరెడ్డి, వెంకన్న, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పౌల్ట్రీ ఇండస్ట్రీ




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** పౌల్ట్రీ ఇండస్ట్రీ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని జాతీయ అధ్యక్షుడు ఉదయ్ స్పష్టం చేశారు. నవంబర్ 25 నుండి మూడు రోజుల పాటు హైదరాబాద్ హైటెక్స్ లో పౌల్ట్రీ ఇండియా ఆధ్వర్యంలో సౌత్ ఏషియా ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వీడు స్టాల్స్ లో నిర్వహించే ఈ కార్యక్రమానికి జాతీయ, అంతర్జాతీయ ఔత్సాహికులు పాల్గొంటారని తెలిపారు. ఈ ఏడాది నిర్వహించే ఎగ్జిబిషన్కు సుమారు 50 వేల పైచిలుకు వీక్షకులు హాజరవుతారని ధీమా వ్యక్తం చేశారు. 40 పైచిలుకు జాతీయ అసోసియేషన్స్, 20కి పైచిలుకు ఇంటర్నేషనల్ అసోసియేషన్ తమ వస్తువులు, పౌల్ట్రీ కి సంబంధించి ఫుడ్ పరికరాలు, నూతనంగా పౌల్ట్రీ లోకి వచ్చే వారికి అవసరమైన మెలకువలు తదితర విషయాలను అందిస్తామన్నారు. వ్యవసాయం కంటే పౌల్ట్రీ నిర్వహణ వైపు మక్కువ చూపుతున్నారని వివరించారు. స్వయం ఉపాధి కోసం పౌల్ట్రీ ని ఎన్నుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి జాతీయస్థాయి, రాష్ట్రాలకు చెందిన పౌల్ట్రీ నాయకులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో పరారీలో ఉన్న వ్యక్తి పట్టుకునే ప్రయత్నంలో ఘర్షణ

**కానిస్టేబుల్‌కు తీవ్రగాయాలు :** అక్షర విజేత రాయికల్ : రాయికల్ మండలం కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన దొంతి సాయి వయస్సు 23సం: వడ్రంగి పై రాయికల్, మల్లాపూర్ పోలీస్ స్టేషన్లలో గంజాయి కేసులు నమోదై ఉండగా, అతడు కొంతకాలంగా పరారీలో ఉన్నాడు. బుధవారం ఉదయం రాయికల్ బస్ స్టాండ్ సమీపంలోని టిఫిన్ సెంటర్‌లో ఉన్న దొంతి సాయిని కానిస్టేబుల్ వెంకటేష్ గుర్తించి, పట్టుకుని దొంతి సాయిని బండి మీద పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్తున్న సమయంలో తప్పించుకునేందుకు ప్రయత్నించి, వేగంగా బండి నడిపి కానిస్టేబుల్‌ను కిందపడేసి పారిపోవడానికి యత్నించాడు. ఈ ఘటనలో కానిస్టేబుల్ వెంకటేష్ చేతులకు, కాళ్లకు గాయాలు అయ్యాయి. ఐనా కానిస్టేబుల్ పట్టువదలకుండా మళ్లీ అతన్ని పట్టుకునే క్రమంలో దొంతి సాయి కానిస్టేబుల్ చేతిని కొరకడంతో రక్తం కారుతూ గాయ మైనది.అదే సమయంలో దొంతి సాయి తండ్రి మురళి, అన్న నాగరాజులు అక్కడికి చేరుకొని అడ్డుపడటంతో మరోసారి ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న రాయికల్ పోలీస్ సిబ్బంది లింగా రెడ్డి, భుజంగరావు లు అక్కడికి చేరుకొని ముగ్గురినీ అదుపులోకి తీసుకున్నారు. కానిస్టేబుల్ వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దొంతి సాయి,అతని తండ్రి మురళి, అన్న నాగరాజులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు రాయికల్ ఎస్.ఐ. సిహెచ్ సుధీర్ రావు తెలిపారు.

# న్యూయార్క్ మేయర్ గా డెమొక్రటిక్ పార్టీని గెలిపించిన ప్రజలకు విప్లవ జేజేలు...

### కార్పొరేట్,పెట్టుబడిదారి కేంద్రమైన అమెరికాలో సోషలిస్టుల గెలుపు శుభ పరిణామం ...

### సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి...



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** అమెరికా దేశంలోని న్యూయార్క్ మేయర్ గా డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి మాంధాని నీ గెలిపించిన న్యూయార్క్ ప్రజలకు సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి విప్లవ జేజేలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా దేశంలోని న్యూయార్క్ మేయర్గా అభ్యుదయ వాదుల గెలుపు ప్రపంచంలోని వామపక్ష ప్రగతిశీల శక్తులకు సరికొత్త ఉత్సాహాన్ని నింపే విధంగా ఉందన్నారు. ప్రపంచమంతా కొత్త గమనం వైపు పయనించడానికి ఈ గెలుపు సంకేతమని అన్నారు తెలిపారు. ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థకు కేంద్రమైన అమెరికా దేశంలోని ముఖ్యమైన పట్టణంలో వామపక్ష శక్తుల గెలుపు ఆహ్వానించదగ్గ పరిణామం అని అన్నారు. అమెరికా కార్పొరేట్ గడ్డమీద ఒక ప్రత్యామ్నాయ గళాన్ని వినిపించడం కోసం అభ్యుదయ వాది అయిన ఒక యువకుడిని మేయర్గా ఎన్నుకోవడం అభినందనీయమని అన్నారు. మామ్దాని గెలుపు జాత్యహంకార మరియు మతోన్మాద శక్తులకు చెంపపెట్టు లాంటిదని,సోషలిస్టు రాజకీయాలకు మూలమలుపనీ అన్నారు. ట్రంప్ ఎంత విషం కక్కిన, విద్వేషాలు రెచ్చగొట్టినా, నిధులు నిలిపివేస్తామని బెదిరించి,ఎన్ని కుయుక్తులు పన్నినా మమ్దాని గెలుపును అడ్డుకోలేక పోయాడనీ తెలిపారు. ప్రజలు సోషలిస్టునని సగర్వంగా ప్రకటించుకున్న మమ్దాని వెనుక నిలిచి, విజ్ఞతతో వ్యవహరించి గెలిపించడం శుభపరిణామం అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో శ్రీలంకలో ఎర్రజెండా విజయకేతనం ఎగరవేసిందని నేడు అమెరికా దేశంలోని న్యూయార్క్ లో సోషలిస్ట్ అభ్యర్థి గెలిచి ప్రత్యామ్నాయ వేదికగా నిలిచాడని తెలిపారు. దేశంలో కూడా మతోన్మాద కార్పొరేట్ విధానాలను ప్రతిఘటిస్తూ ప్రత్యామ్నాయ శక్తులకు అవకాశం కల్పించే విధంగా ప్రజలు ఆలోచించాలని పిలుపునిచ్చారు బీహార్ లో జరుగుతున్న ఎన్నికల్లో మతోన్మాద కూటమిని ఓడించాలనీ పిలుపునిచ్చారు.

# ఏడుపాయల్లో వైభవోపేతంగా కార్తీకదీపోత్సవము









### అఖండదీపోత్సవ జ్యోతిని వెలిగించి ఉత్సవాలను ప్రారంభించిన ఈఓ చంద్రశేఖర్

### ప్రమిదలను వెలిగించి-దీపారాధన సేవలో తరించిన భక్తులు

### ఘనంగా అమ్మవారి పల్లకీ సేవ

**అక్షరవిజేత, పాపన్నపేట :** శ్రీ ఏడుపాయల వనదుర్గాభవానీ మాత అమ్మవారి పుణ్యక్షేత్రం లో పవిత్ర కార్తీకపౌర్ణమి సందర్భంగా అఖండదీపోత్సవం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఏడుపాయల వనదుర్గాదేవి అమ్మవారి రాజగోపురం సాంస్కృతిక కళావేదికపై ఆలయ ఈఓ చంద్రశేఖర్ అఖండదీపోత్స జ్యోతిప్రజ్వలన చేసి,కార్తీక ఉత్సవాలను ప్రారంభించారు. రాజగోపురంలో వనదుర్గాదేవి అమ్మవారికి ఈఓ ప్రత్యేక పూజలు నిర్వహించి,అఖండదీపోత్సవానికి జ్యోతిప్రజ్వలన చేశారు. వేలాదిభక్తులు పవిత్ర కార్తీక బుధవారం ఏడుపాయలకు తరలిరావడంతో భక్తులతో జనసంద్రంగా మారింది. సింగూరు నుండి మంజీర నీటిని వదలడంతో ఏడుపాయల అమ్మవారి ప్రధాన ఆలయానికి వెళ్లే దారి వంతెన పై నుండి నీటి ప్రవాహం ఉధృతంగా ఉండడంతో అధికారులు భక్తులను అనుమతించలేదు. రాజగోపురంలో ఏర్పాటు చేసిన ఉత్సవమూర్తి దుర్గమ్మ కు అర్చకులు పూజలు చేయగా, భక్తులు దర్శించుకుంటున్నారు. విశేషముగా తరలివచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేకంగా అత్యంత భక్తిశ్రద్ధలతో రాజగోపురం పరిసరాల్లో దీపాలను వెలిగించారు.భక్తులు అమ్మవారిని దర్శించుకుని కార్తీక బోనాలు, కుంకుమార్చన, విశేషాలంకరణ పూజలు నిర్వహించారు. ఉత్సవమూర్తి దుర్గాదేవి అమ్మవారిని కార్తీకపౌర్ణమి సందర్భంగా ప్రత్యేకంగా ఆలయ అర్చకులు వివిధ రకాల పూలు, పండ్లు తో అత్యంత సుందరంగా అలంకరించారు. ఏడుపాయల ప్రాంగణం,పరిసరాలు భక్తులు వెలిగించిన దీపాలతో, విద్యుత్ కాంతులతో దగదగలాడింది. సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చిన మహిళలు దుర్గానామస్మరణలతో అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రమిదలను వెలిగించారు.కొందరు భక్తులు అమ్మవారి సన్నిధిలోని మంజీరలో దీపాలను వదిలారు. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకొని ఒడిబియ్యం, కొబ్బరికాయలు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. బుధవారం రాత్రి వనదుర్గాదేవి అమ్మవారి పల్లకీ సేవ వైభవంగా జరిగింది. పల్లకీ సేవలో ఆలయ ఈఓ చంద్రశేఖర్, ఆలయ



మాజీ చైర్మన్ సాతేల్లి బాలాగౌడ్, ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, ఆలయ మాజీ డైరెక్టర్ లు, సిబ్బంది, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. హైదరాబాద్ , మహారాష్ట్ర, కర్ణాటక, తదితర ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ఈఓ, సిబ్బంది, పోలీసులు భద్రతా చర్యలు తీసుకున్నారు.

# శివరాంపల్లి లో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు







### తెల్లవారుజాము నుండి భారీ ఎత్తున భక్తుల సంఖ్య

### ఆలయ అర్చకులు హరి కీర్తి శివరామ ప్రసాద్ శర్మ

**అక్షర విజేత రాజేంద్రనగర్ :** కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లి పరిధిలోని హనుమాన్ దేవాలయంలో భక్తులు కిటకిటలాడాయి. తెల్లవారుజామున నుంచే భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరి కీర్తి శివరామ ప్రసాద్ శర్మ విలేకరులతో మాట్లాడుతూ 2002 సంవత్సరంలో పూర్వం నుంచి పురాతనమైనది ఆంజనేయస్వామి ఇక్కడ విరజిల్లుతున్నారని చెప్పుకొచ్చారు. శిథిలావస్థలో ఉన్న గుడిని గ్రామ పెద్దలు ప్రజా పొదుపు సంఘం ప్రజలు కలిసి పునర్మించారు. రాజేంద్రనగర్ సర్కిల్ లోని మొట్టమొదటిగా అయ్యప్ప స్వామి గుడి ప్రతిష్టాపన ఈ ప్రాంతంలోనే జరిగిందని అందువలన ఆలయానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు దూర ప్రాంతాల నుండి భక్తులు వచ్చి ఇక్కడ అయ్యప్ప మాల ధరిస్తారని చెప్పుకొచ్చారు.. ఈరోజు హనుమాన్ ఆలయంలో చిన్నారులు భరత నాట్యం చేస్తూ వచ్చిన భక్తులను సంతోషపరచుతూ అలాగే మహిళలు కార్తీక దీపాలు వెలిగించి, శివలింగానికి అభిషేకాలు జరిపి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం ప్రాధాన్యతను పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



# భారీ వర్షానికి కస్తూర్బా హాస్టల్ లోకి చేరిన వర్షపు నీరు





కస్తూర్బా బాలికల వసతి గృహాన్ని విద్యార్థులను పరమశించిన ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి




**అక్షర విజేత మహేశ్వరం :** ఉదయం 6 గంటలకే వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, మహేశ్వరంలో కురిసిన భారీ వర్షానికి జలమయమైన రామ్ చంద్రగూడ, పలు విద్యాలయాల పరిశీలన.చెరువు అలుగు నీళ్లను ఊర్లోకి రాకుండా నాళాలు నిర్మించి బయటికి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నాళాలు బురదతో కూరుకు పోవడంతో "కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో" భారీగా చేరిన వర్షపు నీళ్లు.. దగ్గరుండి జేసీబీ ల సహాయంతో కూరుకుపోయిన బురదను శుభ్రం చేయించిన ఎమ్మెల్యే. సబితా ఇంద్రారెడ్డి, మాట్లాడుతూ ఈ హతాత్పరిణామానికి చింతిస్తూ ముందెన్నడూ లేని విధంగా కురిసిన భారీ వర్షం కారణంగా నష్టపోయిన రైతులకు పరిహారాన్ని అందించాలని కలెక్టర్,తో ఫోన్లో మాట్లాడరు.

## ప్రతిరోజు అంబులెన్స్ కండిషన్ చెక్ చేసుకోవాలి

### ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ ప్రసాద్




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** అత్యవసర సమయంలో అంబులెన్స్ సేవలు అవసరం అవుతాయని, వాటి కండిషన్ ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ ప్రసాద్ సూచించారు. నిజామాబాద్ అంబులెన్స్ సర్వీసెస్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ తప్పనిసరిగా రోడ్డు నియమాలు పాటించాలని సూచించారు. అదేవిధంగా అంబులెన్సులు అత్యవసర సమయాలలో వారి యొక్క సేవలు ఉండును కాబట్టి తప్పనిసరిగా ప్రతిరోజు అంబులెన్స్ యొక్క కండిషను చూసుకోవాలని అదేవిధంగా అంటే అంబులెన్స్ టైర్ లలో తగిన మోతాదులో గాలి ఉండేటట్లు, బ్రేకులు, క్లచ్ , సరిపోయే విధంగా హెడ్లైట్, ఆక్సిజన్ , ఫైర్ ఎక్సటింగ్ విషర్ ఉండాలని సూచించారు. అంతేకాకుండా అంబులెన్స్ వాహనాలు వారికి కేటాయించినటువంటి పార్కింగ్ స్థలంలో మాత్రమే పార్కు చేయవలెనని ఎట్టి పరిస్థితిలో రోడ్డుమీద కానీ ప్రక్కన కానీ అంబులెన్స్ వాళ్ళు వారి యొక్క వాహనాలను పార్కింగ్ చేసి అసౌకర్యానికి గురి చేయవద్దని , ట్రాఫిక్ జాము కాకుండా చూడాలని తెలిపారు. అంతేకాకుండా అంబులెన్స్ డ్రైవర్లు పేషెంట్ ను హాస్పిటకు వెళ్లే సమయంలో మాత్రమే అంబులెన్స్ యొక్క సైరన్ను వినియోగించుకోవాలని మిగతా సమయంలో ఎట్టి పరిస్థితుల్లో సైరన్ వాడకూడదని సూచించారు. ఈ సమావేశంలో వన్ టౌన్ ఎస్ హెచ్ వో రఘుపతి మాట్లాడుతూ అంబులెన్స్ లో ఎట్టి పరిస్థితిలో అసాంఘిక కార్యకలాపాలు జరగకూడదని లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని అన్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా

### భక్తులతో కళకళలాడిన

### శ్రీ మహాదేవ లింగేశ్వర స్వామి దేవాలయం




**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా శ్రీ మహాలింగేశ్వర స్వామి దేవాలయంలో దేవాలయంలో మహిళలు భక్తిశ్రద్ధలతో వేకువజాముననే భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారి దర్శనం కోసం క్యూలైన్లలో నిలబడ్డారు.భక్తులు గంగాజలంతో స్వామివారికి అభిషేకాలు చేస్తూ హరహర శంభో నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఆలయ ప్రాంగణంలో ఉన్న శివలింగానికి మహిళలు పాలాభిషేకాలు చేయగా, కుటుంబ సమేతంగా కార్తీక దీపాలు వెలిగించి ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు

## రంగశాయి పేట రామాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు




**అక్షర విజేత వరంగల్ :** బుధవారం రోజు కార్తీక పౌర్ణమి సందర్భంగా నగరంలోని రంగసాయిపేట రామాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు దేవాదాయ శాఖ ఈవో వెంకట్రావు, ఆలయ ప్రధాన పూజారి శ్రీధరాచారి సమక్షంలో నిర్వహించారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఆలయ ప్రధాన పూజారి శ్రీధర్ ఆచారి మాట్లాడుతూ ప్రతినెల పౌర్ణమి రోజు విశేషంగా భక్తుల సమక్షంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తున్నాము భక్తులు కూడా చాలా సంతోషంగా పాల్గొంటున్నారు వ్రతాలు నిర్వహించిన జంటలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని సుఖసంతోషాలతో ఉన్నామని తమకు తెలియజేశారు దేవాలయ పూజారిగా ఇది మాకు ఎంతో సంతోషాన్ని కలిగించింది కాగా బుధవారం రోజు కార్తీక పౌర్ణమి సందర్భంగా చాలా విశేషంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించడం జరిగింది వచ్చిన ప్రతి ఒక్క భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది సత్యనారాయణ స్వామి వ్రతాన్ని స్వగృహంలో నిర్వహించడానికి ఆర్థిక స్తోమత సరిపోని ప్రతి ఒక్క భక్తులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరుకుంటున్నాను అని తెలిపారు అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు మాకు ఇలాంటి దైవ కార్య సంబంధించిన అవకాశం దొరకడం చాలా అదృష్టంగా భావిస్తున్నాము దేవాదాయ శాఖ ఈవో మరియు ఆలయ ప్రధాన పూజారి తమకు ఈ అవకాశాన్ని కల్పించినందుకు చాలా సంతోషపడుతున్నామని తెలిపారు.

## మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన తాజా మాజీ సర్పంచ్ అశోక్

**అక్షర విజేత గజ్వేల్ :** మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి సత్యనారాయణ ఇటీవల పరమపదించిన నేపథ్యంలో బుదవారం హైదరాబాద్ కొకపేటలో మాజీ మంత్రి హరీష్ రావు స్వగృహంలో హరీష్ రావును పరామర్శించి కీర్తిశేషులు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించిన మర్కూక్ మండలం చేబర్తి గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎర్రబాగు అశోక్, వారితో పాటు తాజా మాజీ ఉప సర్పంచ్ గుర్రాల స్వామి,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గ్యార మల్లేశం,బి ఆర్ ఎస్ నాయకులు పోయిల బాలస్వామి,కోయల్ కార్ జయరాం,తోట బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ జిల్లా కౌన్సిల్ సమావేశం






**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం లో జడ్పీ మీటింగ్ హాల్ నందు తెలంగాణ గెజిటెడ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు రాయల వీరస్వామి అధ్యక్షతన ఏర్పాటుచేయడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మరియు టీజీజాక్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లాలో ఉన్న ప్రధానోపాధ్యాయులు పాల్గొన్న ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు వారు మాట్లాడుతూ .. పెండింగ్ బిల్స్ పి ఆర్ సి ఈ హెచ్ ఎస్ సిపిఎస్ డి ఎ లు ఇలా అందరికి సంబంధించిన ఉద్యోగుల సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తున్నాము.. అంతేకాకుండా ప్రభుత్వంతో మనము సానుకూలంగా ఉంటూనే 66 డిమాండ్స్ లలో 26 డిమాండ్స్ సాధించుకోవడం జరిగింది. టీచర్స్ ప్రమోషన్స్ విషయంలో జాయింట్ స్టాప్ కౌన్సిల్ ఏర్పాటు చేయడంలోను ప్రమోషన్లలో డీపీసీ ఏర్పాటు చేయడం లో రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మనము విజయం సాధించుకోవడం జరిగింది. మిగిలి డిమాండ్స్ పై రాజీ లేని పోరాటం చేస్తామని అందుకు మీరందరూ సహకరించాలని కోరనైనది.ఈ సందర్భంగా స్కూల్ అసిస్టెంట్ నుండి హెచ్ఎం ప్రమోషన్ పొందిన వారినీ ఘనంగా సన్మానించడం జరిగింది. గెజిటెడ్ హెడ్మాస్టర్ హ్యాండ్ బుక్ ని ఆవిష్కరణ చేయడం జరిగింది. అంతేకాకుండా బండి ఉష మరియు కన్నెగంటి వెంకటయ్య రచించిన రచనలను ఈ సందర్భంగా ఆవిష్కరించడం జరిగింది . ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ హెడ్మాస్టర్స్ అధ్యక్షులు రాజా గంగారెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్ ఖమ్మం జిల్లా టీజీవో అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు కార్యదర్శి మోదుగు వేలాద్రి స్టేట్ ఈసీ మెంబర్ కొండపల్లి శేషు ప్రసాద్ అతిథులుగా పాల్గొనడం జరిగింది.

## జోరుగా యూపీఐ లావాదేవీలు

### డిసెంబర్‌లో 8% ఎగిసి రూ.23 లక్షల కోట్లకు




దేశంలో ఆన్‌లైన్ పేమెంట్స్ జోరుగా సాగుతున్నాయి. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీలు గత నెల డిసెంబర్‌లో 8 శాతం ఎగిసి 1,673 కోట్లుగా నమోదయ్యాయి. భారత్‌లో యూపీఐ లావాదేవీలు మొదలైన (2016 ఏప్రిల్) దగ్గర్నుంచి ఇదే అత్యధికం కావడం గమనార్హం. వీటి విలువ కూడా 8 శాతం ఎగబాకి రూ.23.25 లక్షల కోట్లకు చేరింది. నిరుడు అక్టోబర్ (రూ.23.50 లక్షల కోట్లు) తర్వాత ఇదే గరిష్ఠం. నవంబర్‌లో రూ.21.55 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇక నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) వివరాల ప్రకారం గత ఏడాది మొత్తంగా దేశంలో 17,200 కోట్ల యూపీఐ లావాదేవీలు జరిగాయి. 2023తో పోల్చితే ఇది 46 శాతం ఎక్కువ. నాడు 11,800 కోట్లే లావాదేవీలే. విలువపరంగా చూస్తే.. రూ.183 లక్షల కోట్ల నుంచి రూ.247 లక్షల కోట్లకు పెరిగింది. దీంతో 35 శాతం వృద్ధిచెందినైట్టెంది. కాగా, నవంబర్‌తో పోల్చితే రోజువారీ లావాదేవీలు డిసెంబర్‌లో 51.6 కోట్ల నుంచి 54 కోట్లకు పెరిగాయి. విలువ కూడా రూ.71,840 కోట్ల నుంచి రూ.74,990 కోట్లకు ఎగిసింది. ఇదిలావుంటే ఐఎంపీఎస్ లావాదేవీలు నవంబర్‌తో చూస్తే డిసెంబర్‌లో 8 శాతం పుంజుకొన్నాయి.

## భారీ వర్షానికి కస్తూర్బా హాస్టల్ లోకి చేరిన వర్షపు నీరు

### కస్తూర్బా బాలికల వసతి గృహాన్ని విద్యార్థులను పరమశించిన ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వర్ మండల కేంద్రంలో ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, మహేశ్వరంలో కురిసిన భారీ వర్షానికి జలమయమైన రామ్ చంద్రగూడ, పలు విద్యాలయాల పరిశీలన.చెరువు అలుగు నీళ్లను ఊర్లోకి రాకుండా నాళాలు నిర్మించి బయటికి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నాళాలు బురదతో కూరుకు పోవడంతో "కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో" భారీగా చేరిన వర్షపు నీళ్లు. కూరుకుపోయిన బురదను చూసి హతాత్పరిణామానికి చింతిస్తూ ముందెన్నడూ లేని విధంగా కురిసిన భారీ వర్షం కారణంగా నష్టపోయిన రైతులకు పరిహారాన్ని అందించాలి కలెక్టర్,తో ఫోన్లో మాట్లాడరు.

## రాయికల్ వాసి సౌది అరేబియా జెద్దా పట్టణ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం



**అక్షర విజేత,రాయికల్ :** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన తోట ధర్మయ్య అలియాస్ (సుతారి ధర్మయ్య) ఉపాధి నిమిత్తం గత పదేళ్లుగా సౌదీ అరేబియా గల్ఫ్ దేశంలోని జెద్దాలో పని చేస్తూ వచ్చాడు. ఈ నెల 4వ తేదీ రాత్రి రోడ్డు దాటుతుండగా అతను దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో ధర్మయ్య అక్కడికక్కడే మరణించినట్లు సమాచారం.స్థానికులు మరియు సహచర కార్మికులు ఈ విషాద సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి చెందారు . ధర్మయ్య మృతదేహాన్ని స్వదేశానికి తరలించేందుకు కుటుంబ సభ్యులు ప్రభుత్వ సహకారం కోరుతున్నారు.

## శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక శోభ

### దీపాల కాంతులతో రామాలయం,రవి చెట్టు హనుమాన్ దేవాలయం





**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా కార్తీక దీపోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ ఆధ్యాత్మికమైన కార్తీక పౌర్ణమి రోజు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.మొదటగా ఆలయ వ్యవస్థాపకులు హనుమంతరావు దంపతులు ఆకాశ దీపం వెలిగించి దీపోత్సవ కార్యక్రమం ప్రారంభించారు.జైశ్రీరామ్ ఆకారంలో,శివలింగం ఆకారంలో,ఓం,స్వస్తిక్ ఆకారాలలో దీపాలను వెలిగించారు.దీపాల కాంతులతో రామాలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు హనుమంతరావు మాట్లాడుతూ కార్తీకమాసములో పౌర్ణమి రోజు చాలా పవిత్రమైనదిగా భావిస్తారు.ఈ కార్తీక పౌర్ణమి అనేది హరి,హారులకు అత్యంత ప్రీతికరమైన మాసం.అన్ని మాసాల్లోను కార్తీక మాసానికి ప్రత్యేకత కలిగినది అని శివునికి,విష్ణువుకు ఇద్దరికీ ఎంతో ఇష్టమైన మాసం అని తెలిపారు.శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అన్వేష్ త్రిపాటి,మురికి శ్యాంసుందర్ రావు,బేతి వెంకటరెడ్డి,అర్థం లక్ష్మణ్,బెల్దే కృష్ణమూర్తి,ఆంజనేయులు,నర్సారెడ్డి,తలకొక్కుల రాములు,సోమ వెంకటేశం,ఉప్పరి నర్సింగరావు,బేతి మల్లారెడ్డి,కిష్టారెడ్డి,జర్నలిస్టు దొడ్డచారి,శ్రీనివాస్ దేవాలయ కమిటీ సభ్యులు,అధిక సంఖ్యలో మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# క్విక్ కామర్స్ మేలా? కేడా?



'సరుకులు కావాలి మార్కెట్‌కి ఎప్పుడు వెళ్తారు' గోపాలం భార్య పదోసారి అడిగింది. గోపాలం మాత్రం మూడు రోజుల నుంచీ 'ఇదిగో తెస్తా, అదిగో వెళ్తా' అంటూ మాట దాటేస్తున్నాడు. ఇంట్లో ఒక్కొక్కటిగా అయిపోతున్న కందిపప్పు, చక్కెర కోసం గోపాలం కొడుకు గ్లాసు పట్టుకుని పక్కింటికీ ఎదురింటికీ తిరుగుతున్నాడు. ఇలాంటి సందర్భాలన్నీ ఇప్పుడు కథల్లో చదువుకోవాల్సిందే! ఇప్పటి పరిస్థితులు వేరు. ఇంట్లో ఏం నిండుకున్నా సరే పది నిమిషాల్లోనే వాటిని అందించే సేవలు అందుబాటులోకి వచ్చేశాయి. అవి కూడా అత్యుత్తమ నాణ్యతతో, తక్కువ ధరలో! క్విక్ కామర్స్ పేరుతో విస్తరిస్తున్న ఈ సేవలు ఓ దశాబ్ద కాలం నుంచే అందుబాటులోకి వచ్చాయి. కానీ, వాటిని ప్రజలు అంతగా ఆదరించలేదు. నిరంతరం గిరాకీ లేకపోతే కానీ గిట్టుబాటు ఉండని ఆ రంగంలో చాలా కంపెనీలు తీవ్ర నష్టాలను చవిచూశాయి. కానీ, కొవిడ్ రాకతో బండ్లు ఓడలయ్యాయి. ఇంటి నుంచి కదల్లేని పరిస్థితిలో అందరూ ఆన్‌లైన్ సేవలను ఉపయోగించుకున్నారు. నట్టింట్లో సినిమాల నుంచి వంటింటి భోజనం వరకూ ఇంటి బాధ్యతలన్నీ ఆన్‌లైన్ కంపెనీలు తీసుకున్నాయి. అది కాస్తా ఇప్పుడు అలవాటుగా మారింది. కానీ, ఇది నాణేనికి ఒకవైపు మాత్రమే. ఈ క్విక్ కామర్స్ వల్ల మన జీవనశైలి ఎలా మారబోతున్నది. వీటితో అవసరమైన వస్తువులు అందుబాటులోకి రావడంసరే ఆర్థిక రంగం నుంచి సామాజిక బంధాల వరకూ వీటి ప్రభావం ఎలా ఉండబోతున్నది? వీటి దెబ్బకు కిరాణా షాపులు మూతబడిపోతాయా? ఆర్డర్ చేసిన గంట లోపలే డెలివరీ. రోజువారీ అవసరాలకు కావాల్సిన సరుకులు ఏవైనా తెప్పించుకునే సౌలభ్యం. ఇంట్లోంచి తెప్పించుకున్నా ఎక్కువ డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేకపోవడం ఇదే క్విక్ కామర్స్! దీన్ని కొనుగోలు రంగంలో మూడో తరంగా భావిస్తున్నారు. మొదటి తరంలో ఎవరికి కావాల్సిన వస్తువులు వారే తెచ్చుకునేవారు. ఇంట్లో కావాల్సిన వస్తువులన్నీ దొరికేలా ఏదన్నా సూపర్ మార్కెట్‌కి వెళ్లడం%ొ% అక్కడ నచ్చినవి, కావల్సినవి తీసుకోవడం ఇది తొలి తరం కొనుగోలు. ఇక రెండో తరంలో, ఏదన్నా కంపెనీ వినియోగదారుడి దగ్గర ఆర్డర్ తీసుకుని ఒక రెండుమూడు రోజులలో తను కోరిన సరుకులను అందించేవాళ్లు. మొదటి రెండు తరాల్లోనూ వినియోగదారులను ఆకర్షించేందుకు డిస్కౌంట్లు బాగా ఉపయోగపడ్డాయి. డీమార్ట్ దగ్గర నుంచి ఫ్లిప్‌కార్ట్ వరకూ విజయవంతం అయ్యింది ఇక్కడే. ఇక మూడో తరానికి వచ్చేసరికి వేగానిదే ప్రాధాన్యం. ఇందులో దొరికే వస్తువులు, రాయితీలు తక్కువగానే ఉంటాయి కానీ ఎంత త్వరగా వస్తుందనేదే ఎంపికను ప్రభావితం చేస్తుంది. అందుకే ఈ క్విక్ కామర్స్ సంస్థలు వచ్చిన మొదట్లో వస్తువును అందించేందుకు 90 నిమిషాలు పడితే దాన్ని రానురానూ పది నిమిషాలకు తగ్గించాల్సి వచ్చింది. ఇంతకీ వీటి ప్రభావం ఏమిటి? పనిలో తీరుతెన్నులెలా ఉన్నాయి? లాభనష్టాల సంగతేంటి? చూద్దాం రండి!

## కిరాణాలకు రణమే!

'అప్పిచ్చువాడు వైద్యుడు' అన్న పదబంధం సామెతగా బలపడిపోయింది కానీ, అప్పిచ్చువాడు, వైద్యుడు, పారే నది లేని ఊరికి వెళ్లొద్దు అని సుమతీ శతకం. ఇందులో అప్పిచ్చు షావుకారు మరెవరో కాదు.. ఆ ఊరి కిరాణ కొట్టు యజమానే! కొన్ని వందల ఏళ్లుగా ఊళ్లోని కిరాణా దుకాణాలే, ఇంటి అవసరాలను ఆదుకుంటూ వస్తున్నాయి. ఊహ తెలిసినప్పటి నుంచీ అలవాటయ్యే కిరాణా, కేవలం కొట్టు మాత్రమే కాదు. తర్వాత నెలలో బిల్లు చెల్లించే క్రెడిట్ కార్డు, అవసరంలో అప్పిచ్చి ఆదుకునే ఆప్తమిత్రుడు, ఇంటిల్లిపాదీ మంచిచెడులను పరామర్శించే శ్రేయోభిలాషి. కొవిడ్ సమయంలో పెద్దపెద్ద సూపర్ మార్కెట్లు మూతపడితే ఆదుకున్నది ఆ కిరాణాలే. కానీ, అవే ఇప్పుడు అంపశయ్య మీద ఉన్నాయి. %నూ×జూణఖీ% సంస్థ ప్రకారం గడిచిన సంవత్సరంలో రెండు లక్షల కిరాణా దుకాణాలు మూతపడ్డాయి. వీటిలో దాదాపు సగం పెద్ద నగరాలకు చెందినవే. క్విక్ కామర్స్ అందుబాటులోకి రావడమే ఈ పరిణామానికి కారణం. వినియోగదారులు కిరాణా దుకాణాలకు వెళ్లడాన్ని సగానికి సగం తగ్గించేశారని మరో నివేదిక చెబుతోంది. సాధారణంగా దీపావళికి కొట్లన్నీ కిటికిటలాడిపోతాయి. కానీ ఈసారి మాత్రం చీకట్లు రాజ్యమేలాయి. అదే సమయంలో క్విక్ కామర్స్ సేవలు గతంతో పోలిస్తే ఏకంగా 250 శాతం ఎక్కువ అమ్మకాలను నమోదు చేశాయి.

## ఎదుగుదలకు సాక్ష్యాలు!

మన దేశంలో వచ్చిన తొలి క్విక్ కామర్స్ సంస్థలలో ఒకటిగా గ్రోఫర్స్‌ని గుర్తిస్తారు. ముందు ఆన్‌లైన్‌లో సరుకులను అందించిన గ్రోఫర్స్, తర్వాత క్విక్ కామర్స్‌గా మారింది. ముందు 90 నిమిషాల్లో డెలివరీ అనే ప్రయోగాన్ని మొదలుపెట్టారు. అదేమంత లాభసాటి కాకపోవడంతో క్రమంగా పది నిమిషాలకు సమయాన్ని తగ్గించారు. అయినా కూడా నష్టాలు తప్పలేదు. ఏటికేడు వస్తున్న నష్టాలు భరించలేక చాలామంది ఉద్యోగులను సైతం తొలగించారు. ఎన్నో ఒడుదొడుకుల మధ్య 'బ్లింకిట్' అంటూ పేరు మార్చి జొమాటోకి అమ్మారు. ఇప్పుడా సంస్థ వేగం పుంజుకుంది. ఫుడ్ డెలివరీ యాప్‌గా స్విగ్గీ గురించి పరిచయం అవసరం లేదు. 2020లో ఇన్‌స్టామార్ట్ పేరుతో క్విక్ కామర్స్ మొదలుపెట్టింది సంస్థ. కేవలం రెండు నగరాల్లో మొదలైన ఇన్‌స్టామార్ట్ సేవలు ఇప్పుడు 40కి పైగా నగరాలకు విస్తరించాయి. సరుకుల నుంచి గృహోపకరణాల వరకూ దాదాపు 20 వేల రకాల సామగ్రి అందిస్తున్నది ఇన్‌స్టామార్ట్. వస్తువులను అందించే సమయాన్ని రోజురోజుకూ మెరుగుపరుచుకుంటూ ప్రస్తుతానికి సగటు డెలివరీ సమయాన్ని 13 నిమిషాలకు తగ్గించుకుంది. కొవిడ్ సమయంలో ఇంటి దగ్గరికే సేవలను అందించాల్సిన సందర్భం బలపడింది. దీన్ని ఉపయోగించుకుని 2021లో మొదలైన జెప్టో అనూహ్యమైన వృద్ధిని సొంతం చేసుకుంటున్నది. ఈ ఆగస్టు నాటికి ఈ కంపెనీ విలువ నాలుగు వేల కోట్లకు చేరుకుంది.

## నిరుద్యోగులకు వరమా శాపమా!

పది నిమిషాల్లో వస్తువును అందించడం వినియోగదారులకు వరమే కావచ్చు. కానీ, దాన్ని అందించేవారి మీద ఎలాంటి ఒత్తిడి ఉంటుందో ఊహించుకోవచ్చు? పట్టణాల్లో రద్దీ చాలా ఎక్కువ దాన్ని తట్టుకుని పది నిమిషాల్లో డెలివరీ చేయడం అంటే ప్రతీసారీ పోరాటమే. పోనీ అందుకు అందే పారితోషికం నగరంలోని జీవనవ్యయానికి సరిపోతుందా అంటే పెట్రోలు ఖర్చులు, బండి మీద పెట్టుబడి పోను మిగిలేది అరకొరే! అందుకే క్విక్ కామర్స్ సేవలను కొంతమంది 'టెన్ మినిట్ మర్డర్'గా విమర్శిస్తారు. అటు వినియోగదారుడూ, ఇటు పెట్టుబడిదారుడూ సంతృప్తి పడుతున్న ఈ రంగంలో నష్టపోతున్నది కార్మికులే అన్నది మరికొందరి భావన. 'మన జీవితంలో చాలా వస్తువుల కోసం రెండు నుంచి ఆరు గంటల వరకూ ఎదురుచూడటంలో తప్పులేదు. వాటిని కేవలం పది నిమిషాల్లో అందించే సేవల వల్ల శ్రామికుల మీద తీవ్ర ఒత్తిడి పడుతుంది' అనే ట్వీట్ ఆమధ్య సంచలనంగా మారింది. ఆ అభిప్రాయాన్ని ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్ర సైతం బలపరిచారు. ఇలాంటి పరిస్థితులున్నాయని తెలిసినా కూడా నిరుద్యోగులకు ఇదే అవకాశం మిగులుతున్నది. చదువుకు తగిన ఉద్యోగం దొరకక, చాలారోజులు నిరుద్యోగంతో విసిగి వేసారేవారికి ఇదే ఆఖరి ఆశగా మారుతున్నది. ప్రభుత్వ ఉద్యోగాలు తగ్గిపోవడం, చాలా ఉద్యోగాలను కృత్రిమ మేధ కబళించడం కూడా ఈ రంగం వైపు అడుగులు వేయిస్తున్నది. ఇలా ప్రత్యేకమైన పనివేళలు, వేతనం, సౌకర్యాలు లేకుండా పనిచేసే ఇలాంటి రంగాలలో ఉద్యోగులను 'గిగ్ వర్కర్స్' అంటారు. క్విక్ కామర్స్‌లో ఉండే గిగ్ వర్కర్స్‌కి మరిన్ని సమస్యలు ఉంటాయి. డెలివరీ సమయం ఎక్కువ ఉంటే వారి రేటింగ్ తగ్గుతుంది, ఒత్తిడి పెరుగుతుంది. పైగా కాలుష్యంలో తిరుగుతూ అనారోగ్యాల మధ్య ఎదురీదుతూ కూడా సంస్థల నుంచి ఎలాంటి సహకారం లభించదు. డెలివరీ చేస్తూ ప్రమాదానికి గురైనా, సమస్యలతో సెలవలు పెట్టినా సానుభూతి లభించదు సరికదా డ్యూటీ సరిగా చేయడం లేదనే చివాట్లు తప్పకపోవచ్చు. ఇక జీతానిది మరో ముఖ్యమైన సమస్య. నలభై వేల వరకూ, యాభై వేల వరకూ సంపాదించవచ్చని ఊరిస్తూ ఉద్యోగాలిచ్చే కంపెనీల్లో అందులో సగం రావడం కూడ గగనంగా మారుతున్నది. న్యూయార్క్ టైమ్స్ లాంటి పత్రికలు సైతం భారతీయ క్విక్ కామర్స్ రంగంలోని కార్మికుల కష్టాల గురించి కథనాలు రాశాయి. కానీ, వాటికి పరిష్కారాలు మాత్రం లభించే పరిస్థితులు లేవు. గిగ్ వర్కర్స్ అసంఘటిత కార్మిక రంగంలోకి వస్తారు కాబట్టి%ొ% వారికంటూ సంఘాలు కానీ, సమాజం నుంచి మద్దతు కానీ శూన్యమే.

## లెక్కలేని లాభాలు!

మనకు ఇష్టమైన సరుకు, ఇష్టమైన బ్రాండ్‌లో దొరకాలి అంటే షాపుల వెంట తిరగాలి. కానీ, క్విక్ కామర్స్‌లో కొన్ని వేల వస్తువులను మన మొబైల్ స్క్రీన్ మీదే ఎంపిక చేసుకోవచ్చు. కొవిడ్ తర్వాత వినియోగదారుల తీరు మారింది. డెలాయిట్ ఇన్‌సైట్స్ ప్రచురించిన ఓ నివేదికలో 50 శాతం మంది వినియోగదారులు ఓ రూపాయి ఎక్కువ పెట్టయినా సరే, తమ ఇళ్ల దగ్గరకే వస్తువులు తెప్పించుకోవడాన్ని ఇష్టపడుతున్నారని తేలింది. అకస్మాత్తుగా ఏదన్నా తినాలనిపిస్తుంది, లేదా ఇంటికి వచ్చిన స్నేహితుడికి బహుమతి ఇవ్వాలనిపిస్తుంది%ొ% ఒకప్పుడు ఇలాంటి వాంఛలన్నీ ఆదిలోనే అణిగిపోయేవి. క్విక్ కామర్స్ వీటిని నిజం చేస్తున్నది. రోజంతా ఉరుకుల పరుగుల మధ్య ఇప్పుడు సమయం బంగారం అయిపోయింది. ఒక్క పది నిమిషాలు దొరికితే కుటుంబ సభ్యులతోనో, సినిమా చూస్తూనో గడపాలి అనిపిస్తున్నది. వెచ్చాల కోసం సమయం వెచ్చించాల్సిన అవసరం లేకుండా పోయింది. చాలా క్విక్ కామర్స్ సేవలు తెల్లవారి నుంచి మొదలై అర్ధరాత్రి వరకూ సాగుతాయి. బయటికి వెళ్లినా దొరకని వస్తువులు కూడా ఇవి అందిస్తున్నాయి. శ్రామిక దోపిడీ గురించి ఎన్ని ఆరోపణలు ఉన్నా కాస్తోకూస్తో ఉపాధిని అందిస్తున్నాయనే వాస్తవాన్ని ఒప్పుకోవాల్సిందే. నీతి ఆయోగ్ ప్రకారం ఇలాంటి రంగాల మీద ఆధారపడుతున్న శ్రామికుల సంఖ్య నానాటికీ పెరుగుతున్నది. 2020-21లో ఆ సంఖ్య 77 లక్షలు ఉంటే, 2029-30 నాటికి రెండు కోట్లు దాటేయబోతున్నదని అంచనా! మనం ఏం ఆర్డర్ చేశాం, వాటిని ఎంత సేపటిలో తీసుకువస్తున్నారు, ఎంతవరకూ వచ్చాయి%ొ% ఇలా అనుక్షణం ట్రాకింగ్ చేసే సౌలభ్యం ఉంటుంది.




## సమస్యలకీ తొందరే!

క్విక్ కామర్స్ సేవల వల్ల కేవలం కిరాణా కొట్లు మాత్రమే కాదు%ొ% టోకు వ్యాపారస్తుల నుంచి సూపర్ మార్కెట్ల వరకూ అన్నిటికీ నష్టమే! వాటి వ్యాపారంలో గణనీయమైన నష్టాలు నమోదవుతున్నాయి. డీమార్ట్ లాంటి సంస్థలు కూడా నష్టాల బాట పట్టడం వెనుక ఈ సేవల ప్రభావమే కారణం. ఈ సంస్థలు నిలదొక్కుకోవాలంటే చాలా ఖర్చవుతుంది. పైగా పోటీ కూడా చాలా ఎక్కువగా ఉంది. ఆ నష్టాలను భరించేందుకు ఒక్కసారిగా కార్మికులను తొలగించడం, ప్రీమియం సేవల పేరుతో వినియోగదారుల మీద అదనపు భారం మోపడం, జీతభత్యాలలో కోత లాంటి పద్ధతులను పాటిస్తూ ఉంటాయి. ఒకోసారి అవి కూడా వికటించి దివాళా తీస్తాయి. లాంటి ఎన్నో సంస్థల వైఫల్యాలే ఇందుకు ఉదాహరణ. ఓ అంచనా ప్రకారం వచ్చే మూడేళ్లలో మన దేశంలో క్విక్ కామర్స్ సేవలను వినియోగించుకునేవారి సంఖ్య అయిదు కోట్లను దాటేస్తుంది. వీళ్లందరికీ వస్తువులను అందించడం అంటే కొన్ని కోట్లసార్లు డెలివరీ చేయడమే. దాని వల్ల కాలుష్యం పెరుగుతుంది. రోడ్డు ప్రమాదాలు కూడా ఎక్కువ కావచ్చు. గిగ్ వర్కర్స్ విషయానికి వస్తే సమయం సందర్భం లేకుండా ప్రతీ నిమిషం సేవకు అందుబాటులో ఉండాలి. పండుగలకు సెలవులు కాదు కదా మరింతగా సేవ చేయాలి. ఇది యజమానులకు లాభసాటే కావచ్చు! కానీ, ఆ సంస్థలోని ప్రతి అంచెలో పనిచేసేవారికి మాత్రం కష్టమే! ఇప్పటికే నేటి తరంలో ఓపిక పట్టే గుణం తగ్గిపోతున్నదనీ, దాని వల్ల అసహనం పెరిగిపోతున్నదనీ మనస్తత్వ పరిశోధనలు నిరూపిస్తున్నాయి. పెరుగుతున్న నెట్ స్పీడ్ నుంచి క్విక్ కామర్స్ వరకూ ఈ మనస్తత్వాన్ని పెంచి పోషించేవే! ఓ వస్తువు కొనాలి అనుకున్న వెంటనే అది అందుబాటులో లేకపోతే క్రమంగా దాని పట్ల ఆసక్తి తగ్గుతుంది. ఖర్చు ఆగుతుంది. అలా కాకుండా కోరుకున్న వెంటనే కొనుక్కోగలిగితే జేబుకు చిల్లు ఖాయం. ఆన్‌లైన్ షాపింగ్ మొదలైనప్పటి నుంచీ ఇది అనుభవంలో ఉన్నదే! క్విక్ కామర్స్ వల్ల ఆ నష్టం మరింతగా పెరుగుతుంది.

లాభమో, నష్టమో క్విక్ కామర్స్ సేవలు లేని జీవితాలను ఇక మీదట ఊహించలేం. కానీ, దాని పరిణామం మన జీవనశైలి మీద, సమాజం మీద ఎలా ఉంటుందన్నది మన చేతిలోనే ఉంది. అవసరానికి మాత్రమే వాటిని వాడుకోగలిగితే మన జేబు మాత్రమే కాదు, మన మీద ఆధారపడిన చిన్న దుకాణాలను కూడా కాపాడుకోగలుగుతాం. అందులో మనం ఎంతవరకు విజయం సాధించగలం అన్నది కాలమే చెబుతుంది.

## ఆసక్తికరమైన గణాంకాలు...

1 క్రిసియం అనే సంస్థ నివేదిక ప్రకారం గత రెండేళ్లలోనే క్విక్ కామర్స్ అమ్మకాలలో 280 శాతం వృద్ధి కనిపించింది. 2029 నాటికి క్విక్ కామర్స్ వ్యాపారం ఏకంగా రూ.80 వేల కోట్లకు చేరుకుంటుందని ఈ నివేదిక అంచనా.

2 స్టాటిస్టికా అనే గణాంక సంస్థ క్విక్ కామర్స్ సంస్థలు ఏటా 50 శాతం వృద్ధిని నమోదు చేస్తాయని చెబుతున్నది. ప్రస్తుతం దేశ జనాభాలో 1 శాతం కూడా ఈ సేవలను వినియోగించడం లేదనీ, రాబోయే కాలంలో 3.5 శాతం భారతీయులు వీటిని ఉపయోగించుకుంటారని లెక్కకట్టింది.

3 అనే సంస్థ సేకరించిన అభిప్రాయాలలో 80 శాతం మంది వినియోగదారులు తాము కొనుగోలులో సౌలభ్యానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నట్టు చెప్పారు. ఆ ఆశ ఫలితమే క్విక్ కామర్స్ పెరుగుదల.

4సాధారణంగా ఇలాంటి ఆన్‌లైన్ సేవలను వినియోగించుకోవడం పట్ల పెద్దలు అయిష్టత చూపిస్తారు. కానీ, ఆశ్చర్యం ఏమిటంటే క్విక్ కామర్స్‌ను వినియోగిస్తున్నవారిలో 19 శాతం మంది 60 ఏళ్లకు పైబడినవారేనట.

## డార్క్ స్టోర్స్!

ఒక ఉత్పత్తిని ఆర్డర్ చేసిన తర్వాత అంత త్వరగా దాన్ని ఎలా అందించగలుగుతున్నారు? అన్న ప్రశ్న సహజం. ఇందుకు జవాబు- డార్క్ స్టోర్స్! చిన్నపాటి రూం నుంచి సూపర్ మార్కెట్ అంత వైశాల్యం వరకూ%ొ% క్విక్ కామర్స్ అందించే సంస్థలు ఎక్కడికక్కడ సరుకును సిద్ధంగా ఉంచుకుంటాయి. షాపులను తలపించే ఈ డార్క్ స్టోర్స్‌లో వినియోగదారులకు ప్రవేశం ఉండదు. ఆన్‌లైన్‌లో సరుకుల్ని అందించడమే వీటి లక్ష్యం. మనం ఓ వస్తువును ఆర్డర్ చేయగానే ఆ సమాచారం మన సమీపంలోని డార్క్ స్టోర్‌కి చేరుతుంది. ఆ వస్తువును ఎంపిక చేయడం నుంచి ప్యాక్ చేయడం వరకూ అన్నీ సెకన్ల వ్యవధిలోనే జరిగిపోతాయి. ఆ స్టోర్ బయట వేచి ఉండే డెలివరీ బాయ్, దాన్ని తీసుకుని బయల్దేరతాడు. జెప్టో వ్యవస్థాపకుడు ఆదిత్ మాటల్లో చెప్పాలంటే 'మా సరుకుల్ని అందించేందుకు సగటు దూరం కేవలం 1.8 కిలోమీటర్లు మాత్రమే. కాబట్టి పదినిమిషాల్లో గమ్యాన్ని చేరుకోవడం కష్టమేమీ కాదు. ఈ డార్క్ స్టోర్స్ వల్ల వాటిని అద్దెకు ఇచ్చే ఇళ్ల యజమానులకు కూడా లాభమే' అంటారాయన!



## అన్ని సంస్థలదీ అదేబాట!

వినియోగదారులకు నేరుగా ఇంటికే సరుకులు అందించేందుకు ఇప్పుడు అన్ని సంస్థలూ సన్నద్ధంగా ఉండాల్సిన పరిస్థితి. మోర్, డీమార్ట్ లాంటి సూపర్ మార్కెట్లు సైతం ఇప్పుడు హోం డెలివరీ సేవలకు ప్రాముఖ్యాన్ని ఇస్తున్నాయి. బిగ్ బాస్కెట్, బ్లింకిట్, జెప్టో, ఇన్ స్టా మార్ట్ లాంటి కంపెనీల సంగతి తెలిసిందే. కానీ అసలు ఆట ఇప్పుడే మొదలుకానుంది. జియో మార్ట్ తన క్విక్ డెలివరీ సేవలను విస్తరిస్తున్నది. ఫ్లిప్ కార్ట్ కూడా ఈ రంగంలో వస్తున్నది. ఇక ఆన్‌లైన్ షాపింగ్‌లో విప్లవం తెచ్చిన అమెజాన్ 'తేజ్' పేరుతో వచ్చే ఏడాది త్వరతి సేవలను అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. వీటన్నిటి ఫలితం వినియోగదారుల మీదా, స్థానిక దుకాణాల మీదా, కార్మికుల మీదా ఎలా ఉండబోతుందన్నది ఆందోళన కలిగించే విషయం.

## అంత తేలిక కాదు...

తలపండిన సంస్థలు కూడా క్విక్ కామర్స్‌లో అడుగుపెట్టడానికి తటపటాయిస్తున్నాయి. దానికి కారణాలు లేకపోలేదు.

1 సత్వరమే వస్తువులను అందించడానికి తగినన్ని గోదాములను ఏర్పాటు చేసుకోవాలి.

2 వినియోగదారులు, డెలివరీ బాయ్స్ ఇద్దరూ తృప్తిపడేలా చేస్తూనే లాభాలను ఆర్జించగలగాలి.

3 ఏ ప్రాంతంలో ఎలాంటి సరుకులకు ఎక్కువ గిరాకీ ఉందో గమనించుకోవాలి.

4 ప్రారంభంగా వచ్చే నష్టాలను ఎలా తట్టుకోవాలి. పెట్టుబడులను ఎలా సేకరించాలి లాంటి విషయాల మీద ముందే ప్రణాళికలు ఉండాలి.

5 ఏ సరుకు ఎక్కడ ఉంది, ఎంత ఉంది, దానికెంత గిరాకీ ఉంది%ొ% లాంటి సవాలక్ష విషయాలను ఠక్కున అందించేలా సమర్థవంతమైన సాఫ్ట్‌వేర్ అందుబాటులో ఉండాలి.

# బిలియనీర్స్ ఏ భారత్



**185 మందితో ప్రపంచ జాబితాలో మూడో స్థానం**

**2024లో 905 బిలియన్ డాలర్లకు సంపద**

శ్రీమంతులు అడ్డాగా భారత్ మారిపోతున్నది. ప్రతియేటా దేశవ్యాప్తంగా బిలియనీర్లు గణనీయంగా పెరుగుతున్నారు. ప్రస్తుత సంవత్సరానికిగాను భారత్‌లో 185 మంది ఆగర్భ శ్రీమంతులు ఉన్నట్లు యూబీఎస్ తన నివేదికలో వెల్లడించింది. అంతక్రితం ఏడాదితో పోలిస్తే సంపన్నవర్గాలు 21 శాతం మంది పెరిగారని, వీరి మొత్తం సంపద 905.6 బిలియన్ డాలర్లు లేదా రూ.75.19 లక్షల కోట్ల స్థాయిలో ఉన్నదని పేర్కొంది. నికరంగా వీరి సంపద 42 శాతం ఎగబాకిందని తెలిపింది. ప్రపంచ దేశాల శ్రీమంతుల జాబితాలో భారత్ మూడో స్థానంలో ఉన్నదని వెల్లడించింది. 835 మందితో అమెరికా తొలిస్థానంలో నిలువగా, ఆ తర్వాతి స్థానంలో చైనా 427 మంది ఉన్నట్లు యూబీఎస్ తన తాజా బిలియనీర్ల నివేదికలో తెలిపింది. ప్రస్తుత సంవత్సరంలో కొత్తగా 32 మంది బిలియనీర్ల జాబితాలోకి చేరారని తెలిపింది. 2015 నుంచి శ్రీమంతుల సంఖ్య 123 శాతం చొప్పున పెరగడం విశేషం. కుటుంబ వ్యాపారాలు వారీ సంపద పెరగడానికి కీలక పాత్ర పోషించిందని, ముఖ్యంగా భారత్‌లో ఇంచుమించు అన్ని వ్యాపారాల్లో కుటుంబ బిజినెస్‌లు అధికంగా ఉన్నాయని వెల్లడించింది.

## చైనాలో తగ్గుముఖం

అగ్రగామి దేశాలైన అమెరికా, భారత్‌లో బిలియనీర్లు పెరుగుతుండగా, అదే చైనాలో మాత్రం తగ్గుముఖం పడుతున్నారు. చైనాలో కుబేరుల సంఖ్య 93 మంది తగ్గారని నివేదిక పేర్కొంది. మొత్తం సంపద 1.8 ట్రిలియన్ డాలర్ల నుంచి 1.4 ట్రిలియన్ డాలర్లకు పడిపోయింది. కానీ, అమెరికాలో బిలియనీర్ల సంపద 4.6 ట్రిలియన్ డాలర్ల నుంచి 5.8 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది. మరోవైపు, 2015లో అంతర్జాతీయంగా 1,757 మంది బిలియనీర్లు ఉండగా, ప్రస్తుతం వీరి సంఖ్య 2,682కి చేరుకున్నారు. మొత్తంగా వీరి సంపద 6.3 ట్రిలియన్ డాలర్ల నుంచి 14 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది. 2015 నుంచి 2020 వరకు బిలియనీర్ల సంపద 10 శాతం పెరగగా, 2020 నుంచి ఒక్క శాతానికి పరిమితమైందని తెలిపింది. గడిచిన పదేండ్లలో టెక్ బిలియనీర్లు భారీగా సంపదను సృష్టించారని, 2015లో 788.9 బిలియన్ డాలర్లుగా ఉన్న వీరి సంపద, 2024 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు, ఫిన్‌టెక్, 3డీ ప్రింటింగ్, రోబోటిక్స్ వంటి విభాగాలు దూసుకుపోవడం వీరికి కలిసొచ్చింది. అలాగే పారిశ్రామికవేత్తల సంపద కూడా 480.4 బిలియన్ డాలర్ల నుంచి 1.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకోగా, రియల్ ఎస్టేట్‌కు చెందిన కుబేరుల సంపద కూడా 534 బిలియన్ డాలర్ల నుంచి 692.3 బిలియన్ డాలర్లకు చేరింది.

## ఆర్థిక అసమానతలతో ఎఫ్ఎంసీజీకి దెబ్బ

పట్టణాల్లో ఆర్థిక అసమానతల మధ్య అంతరం అంతకంతకు పెరుగుతున్నది. ఒకవైపు మధ్యతరగతి కుటుంబాలు తగ్గిపోతుండగా, మరోవైపు సంపన్న వర్గాలు అంతకంతకు పెరుగుతున్నారని నివేదిక వెల్లడించింది. 2019తో పోలిస్తే 2024లో సంపన్న వర్గాలు 86 శాతం మంది పెరగగా, ఇదే సమయంలో దిగువ, దిగువ మధ్యతరగతి కుటుంబాలు 25 శాతం తగ్గుముఖం పట్టారు. ఈ ప్రభావంతో ఎఫ్ఎంసీజీ రంగంపై తీవ్ర స్థాయిలోప్రభావం చూపుతున్నదని కాంతార ఇండియా విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. లగ్జరీ, మధ్యతరగతి కుటుంబాల మధ్య పెరుగుతున్న అంతరంతో ఎఫ్ఎంసీజీ అమ్మకాలు భారీగా పడిపోయాయని తెలిపింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండేవారి ఆదాయం తగ్గుముఖం పడుతుండటంతో వినియోగదారులు విశ్వాసం సన్నగిల్లుతున్నదని, దీంతో పట్టణ ప్రాంతాల్లో అమ్మకాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో సేల్స్ గణనీయంగా పడిపోయాయని ఇన్‌సైట్స్, దక్షిణాసియా ఎండీ సౌమ్య మోహంతీ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణాల్లోనే అమ్మకాలు గణనీయంగా తగ్గాయని దేశీయ ఎఫ్ఎంసీజీ దిగ్గజాలైన హెచ్‌యూఎల్, బ్రిటానియా, టాటా కన్స్యూమర్ వర్గాలు ఆందోళన వ్యక్తంచేశాయి. పట్టణాల్లో సంపన్న వర్గాలు పెరిగినప్పటికీ కొనుగోళ్లు అంతంత మాత్రంగానే ఉంటున్నాయని, అదే గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయం తగ్గుముఖం పట్టినప్పటికీ గత త్రైమాసికంలో ఇక్కడ అమ్మకాలు పెరిగాయని పేర్కొన్నారు.

# సువెన్ ఫార్మా చేతికి అమెరికా సంస్థ!



రాష్ట్రానికి చెందిన సువెన్ ఫార్మాస్యూటికల్..అమెరికా కేంద్రస్థానంగా కార్యకలాపాలు అందిస్తున్న ఎన్‌జే బియో ఇండస్ట్రీలో మెజార్టీ వాటాను కొనుగోలు చేయబోతున్నది. 64.4 మిలియన్ డాలర్లతో(రూ.500 కోట్లకు పైమాటే) ప్రింజెక్షన్, ఎన్‌జే బియోలో 56 శాతం వాటాను కొనుగోలు చేస్తున్నట్లు సంస్థ బీఎస్‌ఈకి సమాచారం అందించింది. ఈ లావాదేవీ ఏడీసీ వంటి అభివృద్ధి చెందుతున్న పద్ధతుల్లో ఎండ్-టు-ఎండ్ సొల్యూషన్‌లను అందించే టెక్నాలజీకి అనుగుణంగా ఉన్నదని సువెన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ వివేక్ శర్మ తెలిపారు. ఈ ఒప్పందం ఈ నెల చివరినాటికి పూర్తికాగలదన్న విశ్వాసాన్ని వ్యక్తంచేశారు.

# కింగ్‌ఫిషర్ టవర్స్‌లో కోట్లు ఖరీదైన ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన ఇన్ఫీ నారాయణమూర్తి



ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి లగ్జరీ అపార్ట్‌మెంట్ ను కొనుగోలు చేసినట్లు తెలిసింది. బెంగళూరు లోని ప్రఖ్యాత కింగ్‌ఫిషర్ టవర్స్ లో రూ.50 కోట్లు వెచ్చించి విలాసవంతమైన ఫ్లాట్‌ను కొనుగోలు చేసినట్లు సమాచారం. నివేదికల ప్రకారం.. నాలుగు బెడ్‌రూమ్‌ల ఈ ఫ్లాట్ 8,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో 16వ అంతస్తులో ఉంది. మొత్తం ఐదు విలాసవంతమైన కార్లను పార్క్ చేసుకోవచ్చు. ముంబైకి చెందిన ఓ వ్యాపారవేత్త నుంచి ఈ ఫ్లాట్‌ను మూర్తి కొనుగోలు చేశారు. కాగా, నాలుగేళ్ల క్రితం నారాయణమూర్తి భార్య సుధామూర్తి అదే కాంప్లెక్స్‌లోని 23వ అంతస్తులో రూ.29 కోట్లతో ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. కింగ్‌ఫిషర్ టవర్స్ బెంగళూరు నడిబొడ్డున యూబీ సిటీలో ఉంది. ఇది కింగ్ ఫిషర్ అధినేత విజయ్ మాల్యా పూర్వీకుల ఇళ్లు ఉన్న స్థలం. దాదాపు 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ స్థలాన్ని విజయ్ మాల్యా- ప్రెస్టీజ్ గ్రూప్ రెండు కలిసి అభివృద్ధి చేశాయి. 34 అంతస్తుల కింగ్‌ఫిషర్ టవర్స్‌లో మూడు బ్లాక్‌లు ఉన్నాయి. వీటిలో 81 అల్ట్రా-లగ్జరీ అపార్ట్‌మెంట్‌లు ఒక్కొక్కటి 8,000 చదరపు అడుగుల విస్తీర్ణం కంటే ఎక్కువ స్థలంలో ఉన్నాయి. 2010లో ప్రాజెక్ట్ మొదటిసారి ప్రారంభించబడినప్పుడు, ఫ్లాట్‌లు చదరపు అడుగులకు రూ.22,000 చొప్పున అమ్ముడయ్యాయి. ప్రస్తుతం మూర్తి చదరపు అడుగు రూ.59,500తో కొనుగోలు చేసినట్లు తెలిసింది.

# మారుతి కార్ల ధరలు మరింత పైకి

**4 శాతం వరకు పెంచబోతున్న సంస్థ**




కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ కూడా కొనుగోలుదారులకు షాకిచ్చింది. నూతన సంవత్సరంలో వాహనాలు కొనుగోలు చేసేవారి జేబులకు మరిన్ని చిల్లులు పడనున్నాయి. జనవరి నుంచి కార్ల ధరలను 4 శాతం వరకు పెంచుతుండటమే ఇందుకు కార ణం. ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు నిర్వహణ ఖర్చులు అధికమవడం వల్లనే కార్ల ధరలు పెంచాల్సి వస్తున్నదని కంపెనీ బీఎస్‌ఈకి సమాచారం అందించింది. సంస్థ తీసుకున్న తాజా నిర్ణయంతో ఆయా మాడళ్లు నాలుగు శాతం వరకు పెరగనున్నాయి. ఫారెక్స్ మార్కెట్లో కరెన్సీ హెచ్చుతగ్గుదలకారణంగా సంస్థపై పడుతున్న అదనపు భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా కొంతమేర ధరలు పెంచినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం సంస్థ ఆల్టో నుంచి మల్టీ-యుటిలిటీ వాహనమైన ఇన్విక్టో మాడల్‌ను దేశీయంగా విక్రయిస్తున్నది. ఇప్పటికే హ్యుందాయ్ మోటర్ రూ.25 వేల వరకు ధరలు పెంచగా, లగ్జరీ కార్ల తయారీ సంస్థయైన మెర్సిడెజ్-బెంజ్, బీఎండబ్ల్యూ, ఆడీలు తమ వాహన ధరలు పెంచుతున్నట్లు ఇప్పటికే ప్రకటించాయి కూడా.

### మహీంద్రా, ఎంజీ కూడా..

మహీంద్రా, ఎంజీ మోటర్ కూడా వాహన ధరలను పెంచబోతున్నట్లు ప్రకటించాయి. జనవరి 1 నుంచి అమలులోకి వచ్చేలా వాహన ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు తెలిపింది. రవాణ ఖర్చులతోపాటు ఇతర ఖర్చులు పెరగడం వల్లనే ధరలు పెంచాల్సి వచ్చిందని పేర్కొంది.

# బంగారం కడ్డీలపై హాల్‌మార్కింగ్!




బంగారం కడ్డీలపై కూడా హాల్‌మార్కింగ్ తప్పనిసరి చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే తెలిపారు. భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ఏర్పాటు చేసిన రత్నాలు-ఆభరణాల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. బంగారు ఆభరణాలపై 2021 నుంచి హాల్‌మార్కింగ్ తప్పనిసరిగా అమలు చేస్తున్న విషయం తెలిసిందే. వినియోగదారుల ప్రయోజనాలు కాపాడటానికి, ముఖ్యంగా కొనుగోలుదారులకు నాణ్యమైనవి అందించాలనే ఉద్దేశంతో ఈ హాల్‌మార్క్‌ను తప్పనిసరి చేస్తున్నట్లు చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న జెమ్స్ అండ్ జ్యూవెల్లరీ రంగం లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. నాలుగేండ్ల క్రితం అమలులోకి వచ్చిన హాల్‌మార్కింగ్ విధానంతో 40 కోట్లకు పైగా బంగారు ఆభరణాలు హాల్‌మార్కింగ్ వేసుకున్నట్లు తెలిపారు. 2023లో 44 బిలియన్ డాలర్లుగా ఉన్న దేశీయ బంగారు, ఆభరణాల మార్కెట్ 2030 నాటికి 134 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందన్న విశ్వాసాన్ని ఆమె వ్యక్తంచేశారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద బంగారం ఎగుమతి కలిగిన భారత్..మొత్తం ఎగుమతుల్లో వీటి వాటా 3.5 శాతంగా ఉన్నదన్నారు. ఇప్పటి వరకు 1.95 లక్షల రిజిస్ట్రర్డ్ జ్యూవెల్లర్లు హాల్‌మార్కింగ్ ఆభరణాలను విక్రయిస్తున్నారు.

# త్వరలో ఐపీఓకు ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా




దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ మేజర్ ఎల్‌జీ అనుబంధ ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా త్వరలో ఐపీఓకు రానున్నది. ఇందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ 'సెబీ'కి ముసాయిదా పత్రాలు సమర్పించింది. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్‌ఎస్) రూపంలో ఈ ఐపీఓ జరుగబోతున్నది. రూ.15,237 కోట్ల నిధుల సేకరణ లక్ష్యంతో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఐపీఓకు వెళుతోంది. ఈ ఐపీఓలో ఎల్‌జీ ప్రమోటర్ సంస్థ 'ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఐఎన్సీ 10.18 కోట్ల షేర్లు విక్రయిస్తుంది. మోర్గాన్ స్టాన్లీ, యాక్సిస్ క్యాపిటల్, బోఫా సెక్యూరిటీస్, సిటీ గ్రూప్ బుక్, జేపీ మోర్గాన్ సంస్థలు ఐపీఓ మేనేజర్లుగా వ్యవహరిస్తాయి. దక్షిణ కొరియా ఆటో మేజర్ హ్యుండాయ్ మోటార్ ఇండియా ఐపీఓ ద్వారా రూ.27 వేల కోట్ల నిధులు సేకరించిన కొన్ని రోజులకే ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఐపీఓకు వెళ్లడం ఆసక్తికర పరిణామం. దేశంలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా.. వాషింగ్ మిషన్లు, టీవీలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు విక్రయిస్తున్నది.

# 7.2 కాదు.. 6.6 శాతమే!



**జీడీపీ వృద్ధి అంచనాలకు ఆర్బీఐ కోత**
**దేశ ఆర్థిక వ్యవస్థలో మందగమనం ఛాయలు**
**ద్రవ్యోల్బణం 4.8 శాతానికి పెరగొచ్చు**
**తాజా ద్రవ్యసమీక్షలో రిజర్వ్ బ్యాంక్**
**కీలక వడ్డీరేట్లు ఈసారీ యథాతథం**
**సీఆర్‌ఆర్ అర శాతం తగ్గింపు**

దేశ ఆర్థిక వ్యవస్థలో మందగమనం ఛాయలు.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తాజా ద్రవ్యసమీక్షలో ప్రస్ఫుటంగా కనిపించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను ఆర్బీఐ తగ్గించిన జీడీపీ వృద్ధిరేటు అంచనాలే ఇందుకు నిదర్శనం. ఈసారి 6.6 శాతానికే వృద్ధిరేటు పరిమితం కావచ్చని ఆర్బీఐ పేర్కొన్నది మరి. గతంలో 7.2 శాతంగా ఈ అంచనా ఉండటం గమనార్హం. ఇప్పటికే ఈ జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో దేశ జీడీపీ అధికారిక గణాంకాలు 7 త్రైమాసికాల కనిష్ఠాన్ని తాకుతూ 5.4 శాతంగానే నమోదైన విషయం తెలిసిందే. దీనిపై కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు (సీఈఏ) కూడా ఒకింత ఆందోళన వెలిబుచ్చిన సంగతి విదితమే. కాగా, అకాల వర్షాలు ఆగిపోతే, కేంద్ర ప్రభుత్వం మౌలిక రంగాభివృద్ధికి పెట్టుబడులను పెడుతూపోతే వృద్ధిరేటు తిరిగి పుంజుకోవచ్చన్న ఆశాభావాన్ని శుక్రవారం ద్రవ్యసమీక్ష అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వ్యక్తం చేశారు. ఇప్పటికీ ఆయా రాష్ర్టాల్లో కురుస్తున్న వర్షాలతో పంటలు దెబ్బతింటున్నాయని, ఇది ద్రవ్యోల్బణాన్ని మరింత ఎగదోయవచ్చన్న ఆందోళననూ కనబర్చారు. ఇదిలావుంటే ఊహించినట్టుగానే తాజా ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలోనూ రెపో రేటు జోలికి ఆర్బీఐ వెళ్లలేదు. ఆరుగురు సభ్యుల ద్రవ్యవిధాన కమిటీలో నలుగురు కీలక వడ్డీరేట్లను యథాతథంగానే ఉంచేందుకు మొగ్గుచూపారు.

### ధరలు తగ్గవ్

ధరలు ఇప్పట్లో తగ్గేలా లేవని ఆర్బీఐ తేల్చేసింది. ఈ క్రమంలోనే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను రిటైల్ ద్రవ్యోల్బణం అంచనాను పావు శాతానికిపైగా పెంచేసింది. 4.8 శాతంగా ప్రకటించింది. మునుపు ఇది 4.5 శాతంగానే ఉండటం గమనార్హం. ఇక ఆహారోత్పత్తుల ధరలు అదుపులోకి రావడం లేదని, దీంతో ఈ అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలోనూ రిటైల్ ద్రవ్యోల్బణం పెరిగేందుకే అవకాశాలున్నాయని ఆర్బీఐ గవర్నర్ దాస్ చెప్తున్నారు. 5.7 శాతంగా నమోదు కావచ్చన్నారు. అయితే జనవరి-మార్చిలో 4.5 శాతానికి దిగిరావచ్చన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ ఏడాది అక్టోబర్‌లో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 6.2 శాతానికి చేరిన సంగతి విదితమే. గత ఏడాది సెప్టెంబర్ తర్వాత ఈ స్థాయికి వెళ్లడం ఇదే తొలిసారి. కూరగాయలు, వంటనూనెలు, పప్పుధాన్యాల రేట్లకు రెక్కలు తొడగడమే ఇందుకు కారణం.

### మ్యూల్‌హంటర్.ఏఐ

ఆర్థిక మోసాలకు తావిస్తున్న మ్యూల్ అకౌంట్లకు అడ్డుకట్ట వేసేందుకు 'మ్యూల్‌హంటర్.ఏఐ'కి శ్రీకారం చుట్టామని, ఇందులో భాగస్వామ్యం కావాలని బ్యాంకులను ఆర్బీఐ కోరింది. డబ్బును ఎరగా చూపి అమాయకుల చేత బ్యాంకుల్లో నేరగాళ్లు తెరిపించే ఖాతాలనే మ్యూల్ అకౌంట్స్ అంటారు. అయితే క్రిమినల్స్ తమ అక్రమార్జనను ఈ ఖాతాల్లో భద్రపర్చుకొని తప్పించుకు తిరుగుతుండటాన్ని ఆర్బీఐ గుర్తించింది. ఈ ఖాతాలను కనిపెట్టి చెక్ పెట్టడంపై దృష్టి పెట్టిన రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్.. మ్యూల్‌హంటర్.ఏఐని అభివృద్ధిపర్చింది. రెండు భారీ ప్రభుత్వ రంగ బ్యాంకులతో కలిసి చేపట్టిన మ్యూల్‌హంటర్.ఏఐ పైలట్ ప్రాజెక్ట్‌లో ఉత్సాహవంతమైన ఫలితాలు వచ్చాయనీ దాస్ చెప్పారు. కాబట్టి బ్యాంకులన్నీ సహకరిస్తే ఈ అక్రమ కార్యకలాపాలకు ఇట్టే చెక్ పెట్టవచ్చన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సైతం మ్యూల్‌హంటర్.ఏఐని వినియోగిం చుకోవాలని బ్యాంకులకు సూచించింది.

### 4 శాతానికి సీఆర్‌ఆర్ తగ్గింపు

ద్రవ్యోల్బణం ఒత్తిళ్ల నడుమ కీలక వడ్డీరేట్ల తగ్గింపుల జోలికి వెళ్లలేకపోతున్న ఆర్బీఐ.. ఆర్థిక మందగమనం సంకేతాల మధ్య ఈసారి ద్రవ్యసమీక్షలో నగదు నిల్వల నిష్పత్తి (సీఆర్‌ఆర్)ని తగ్గించింది. తద్వారా మార్కెట్‌లో రుణ లభ్యతను పెంచింది. అర శాతం కోత పెడుతూ 4.5 శాతం నుంచి 4 శాతానికి సీఆర్‌ఆర్‌ను పరిమితం చేసింది. ఈ నిర్ణయం రెండు విడుతల్లో అమల్లోకి రానుండగా, డిసెంబర్ 14, 28 తేదీల్లో బ్యాంకులకు సీఆర్‌ఆర్ మిగులు నిధులు అందుబాటులోకి వస్తాయని ఆర్బీఐ గవర్నర్ దాస్ స్పష్టం చేశారు. దీంతో బ్యాంకుల్లోకి అదనంగా రూ.1.16 లక్షల కోట్ల నగదు నిల్వలు రానున్నాయి. 2022 మే 4న సీఆర్‌ఆర్‌ను 4 శాతం నుంచి 4.5 శాతానికి ఆర్బీఐ పెంచింది. మే 21 నుంచే ఆ నిర్ణయం అమల్లోకి వచ్చింది. అప్పట్నుంచి అది అలాగే ఉన్నది. కాగా, వాణిజ్య బ్యాంకులు తాము కస్టమర్ల నుంచి సేకరించిన డిపాజిట్లలో కొంతమేర బ్యాంక్ వాల్ట్స్‌లో లేదా ఆర్బీఐ వద్ద పెట్టాల్సి ఉంటుంది. ఆ మొత్తాలకు సంబంధించిన నిష్పత్తే సీఆర్‌ఆర్. ఇప్పుడు బ్యాంకులు తమ డిపాజిట్లలో 4 శాతం పక్కకు పెట్టాల్సి ఉంటుంది. వీటిపైన బ్యాంకులకు ఎలాంటి ఆదాయం ఉండదు. ఖాతాదారుల ప్రయోజనార్థం ఆర్బీఐ సీఆర్‌ఆర్‌ను అమలుపరుస్తూ ఉంటుంది. కీలక వడ్డీరేట్లు యథాతథం. వరుసగా 11వ ద్రవ్యసమీక్షలోనూ 6.5 శాతం వద్దే రెపో రేటు. ప్రవాసుల విదేశీ కరెన్సీ డిపాజిట్లను ఆకర్షించేందుకు ఆర్బీఐ వాటిపై వడ్డీరేట్లను పెంచింది. ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ పతనమవుతున్న నేపథ్యంలో ఇది ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది. వివిధ కాలపరిమితి డిపాజిట్లపై తక్షణమే పెరిగిన వడ్డీరేట్లు అమల్లోకి వచ్చాయి. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా ప్రీ-సాంక్షన్డ్ రుణాలకు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులకూ ఆర్బీఐ అనుమతిచ్చింది. దీంతో రుణాల లభ్యత మరింత సులభతరమైనైట్టింది. కాగా, త్వరలోనే ఈ నిర్ణయానికి సంబంధించిన మార్గదర్శకాలను రిజర్వ్ బ్యాంక్ విడుదల చేయనున్నది. డాలర్ ముందు రూపీ వెలవెలబోతున్న తరుణంలో విదేశీ వాణిజ్య లావాదేవీల్లో డాలర్ చలామణిని తగ్గించేలా ఏ చర్యల్నీ తీసుకోవడం లేదని ఆర్బీఐ స్పష్టం చేసింది. అయితే డాలర్ పెరుగుదల ప్రభావం వాణిజ్యంపై పడకుండా ఇతర మార్గాల్లో ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నది. కొన్ని దేశాలతో స్థానిక కరెన్సీల్లోనే పరస్పర వాణిజ్య లావాదేవీలకు ఆర్బీఐ కృషి చేస్తున్నది తెలిసిందే.

### తదుపరి ద్రవ్యసమీక్ష వచ్చే ఏడాది ఫిబ్రవరి 5-7 తేదీల్లో.

ధరల గుర్రానికి కళ్లెం వేయాలి: దాస్ వరుసగా 11వ ద్రవ్యసమీక్షలోనూ కీలక వడ్డీరేట్లను యథాతథంగానే ఉంచిన నేపథ్యంలో వృద్ధిరేటుకు ఊతమిచ్చేలా ఇకనైనా వడ్డీరేట్లను తగ్గించాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. దీంతో ద్రవ్యోల్బణం కట్టడే తమ లక్ష్యమని, ధరల గుర్రానికి కళ్లెం వేయడంపైనే ప్రధానంగా దష్టి పెడుతాంటూ ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ స్పష్టం చేశారు. ఇక ఈ జూలై-సెప్టెంబర్‌లో దేశ జీడీపీ 5.4 శాతానికి పడిపోవడం, అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 6 శాతాన్ని దాటేయడంతో వృద్ధిరేటును పెంచేందుకు, ద్రవ్యోల్బణాన్ని దించేందుకు అవసరమైన అన్ని సాధనాలనూ ఉపయోగిస్తున్నామని దాస్ చెప్పారు.

### మీకు నేను హెడ్‌లైన్ కాను

పదవీకాలం పొడిగింపుపై విలేకరులు అడిగిన ప్రశ్నకు 'ఈ విషయంలో నేను మీకు ఏ హెడ్‌లైన్ ఇవ్వను' అంటూ దాస్ సమాధానాన్ని తోసిపుచ్చారు. ఈ నెల 10తో ఆర్బీఐ గవర్నర్‌గా దాస్ పదవీకాలం ముగియనున్నది. ఇప్పటికే దాస్ టెన్యూర్‌ను కేంద్ర ప్రభుత్వం మూడేండ్లు పెంచిన విషయం తెలిసిందే. 2021లో పదవీకాలం నెల రోజుల్లో ముగుస్తుందనగా పొడిగించారు. ఆర్బీఐ గవర్నర్‌గా ఊర్జిత్ పటేల్ రాజీనామాతో దాస్ వచ్చిన సంగతి విదితమే. ఇక ఆర్బీఐ చరిత్రలో అత్యధిక కాలం గవర్నర్‌గా పనిచేసినవారి జాబితాలో బెనగల్ రామారావు తర్వాత దాస్‌దే స్థానం. ఆర్బీఐ తదుపరి గవర్నర్ ఎవరన్నది ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాలతో కూడిన కమిటీ నిర్ణయిస్తుంది.

### ఎవరేమన్నారు?

ఈసారి ద్రవ్యసమీక్షలో దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థకు కలిసొచ్చే నిర్ణయాలనే ఆర్బీఐ ప్రకటించింది. సీఆర్‌ఆర్ తగ్గింపు, విదేశీ కరెన్సీ డిపాజిట్లపై వడ్డీరేట్ల పెంపు, పూచీకత్తులేని వ్యవసాయ రుణాల పరిమితిని పెంచడం బాగుంది.

# మార్కెట్లోకి హెూండా థర్డ్ జనరేషన్ అమేజ్ రూ.7.99 లక్షల నుంచి ప్రారంభం

ప్రముఖ కార్ల తయారీ సంస్థ హెూండా ఇండియా తన థర్డ్ జనరేషన్ సబ్ కంపాక్ట్ అమేజ్ కారు దేశీయ మార్కెట్లో ఆవిష్కరించింది. దీని ధర రూ.7.99 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభమై రూ.10.89 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకూ పలుకుతుంది. ఇవీ ఇంట్రడ్యూసరీ ధరలు అని, 45 రోజుల వరకూ బుకింగ్ చేసుకునే వారికి ఈ ధరలు వర్తిస్తాయి. వీ, వీఎక్స్, జడ్‌ఎక్స్ వేరియంట్లలో న్యూ అమేజ్ లభిస్తుంది. న్యూ మారుతి సుజుకి డిజైర్, హ్యుండాయ్ ఔరా, టాటా టైగోర్ వంటి పాపులర్ కంపాక్ట్ సెడాన్‌లతో పోటీ పడుతుంది. సెకండ్ లెవల్ అడాస్ షూట్ తో వస్తున్న హెూండా అమేజ్ అత్యంత పాపులర్ కారు. కొల్లిషన్ మిటిగేషన్ బ్రేకింగ్, ఆటో హై బీం, అడ్వాన్స్ క్రూయిజ్ కంట్రోల్, లేన్ కీపింగ్ అసిస్ట్, రోడ్ డిపార్చర్ మిటిగేషన్ తదితర ఫీచర్లు ఉన్నాయి. ఆసక్తి గల కస్టమర్లు ఆన్‌లైన్‌లో గానీ, సమీప డీలర్ల వద్ద గానీ బుక్ చేసుకోవచ్చు. 2025 జనవరి నుంచి డెలివరీలు ప్రారంభిస్తారు. హెూండా న్యూ అమేజ్ కారు 1.2 లీటర్ల, ఫోర్ సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ కలిగి ఉంటుంది. ఈ ఇంజిన్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ లేదా సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ తదితర ఫీచర్లు ఉంటాయి. హెూండా లేన్ వాచ్ కెమెరా ఉంటుంది. ఇది బ్లైండ్ స్పాట్ మానిటర్ మాదిరిగా పని చేస్తుంది.

### హెూండా అమేజ్ వీ వేరియంట్ ఇలా

హెూండా అమేజ్ వీ వేరియంట్ ఎంట్రీ లెవెల్ కారు. పవర్ అడ్జస్టబుల్, బాడీ కలర్డ్ ఓఆర్వీఎంస్ విత్ ఎల్ఈడీ టర్న్ ఇండికేటర్స్, 8-అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ విత్ వైర్ లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లే, సెమీ డిజిటల్ ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్, 7- అంగుళాల ఎంఐడీ ఉంటాయి. వాయిస్ కమాండ్స్, 4-స్పీకర్ సౌండ్ సిస్టమ్, మాన్యువల్ ఎయిర్ కండిషనింగ్, స్టీరింగ్ మౌంటెడ్ కంట్రోల్స్, 4-స్పీకర్ సౌండ్ సిస్టమ్, టిల్ట్ స్టీరింగ్ అడ్జస్ట్, 14 అంగుళాల స్టీల్ వీల్స్ విత్ కవర్స్, ఎల్ఈడీ ప్రొజెక్టర్ హెడ్ లైట్స్ విత్ ఎల్ఈడీ డీఆర్ఎల్స్, ఎల్ఈడీ టెయిల్ లైట్స్, షార్క్ ఫిన్




యాంటినా ఉంటాయి. హెూండా అమేజ్ వీ వేరియంట్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ రూ.8 లక్షలు (ఎక్స్ షోరూమ్), సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ రూ.9.20 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. ఫ్యాబ్రిక్ అప్ హెూల్‌స్టరీ, రేర్ ఆర్మ్ రెస్ట్ విత్ కప్ హెూల్డర్స్, పెడల్ షిఫ్టర్స్ (సీవీటీ), కీ లెస్ ఎంట్రీ, ఎలక్ట్రికల్ ట్రంక్ లాక్ విత్ కీలెస్ రిలీజ్, ఆల్ ఫోర్ పవర్ విండోస్, 6 ఎయిర్ బ్యాగ్స్, ఏబీఎస్ విత్ ఈబీడీ, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్ (ఈఎస్సీ), ట్రాక్షన్ కంట్రోల్, డే / నైట్ ఇన్ సైడ్ రేర్ వ్యూ మిర్రర్, 3- పాయింట్ సీట్ బెల్ట్స్, హెడ్ రీస్ట్రైంట్స్ ఫర్ ఆల్ సీట్స్, హిల్ స్టార్ట్ అసిస్ట్, ఐసోఫిక్స్ చైల్డ్ సీట్ మౌంట్స్, రేర్ పార్కింగ్ సెన్సర్లు అండ్ కెమెరాలు ఉంటాయి.

### హెూండా అమేజ్ వీఎక్స్ ఇలా

హెూండా అమేజ్ మిడ్ స్పెషిఫికేసన్ వీఎక్స్ ట్రిమ్ కారు మాన్యువల్ ట్రాన్స్ మిషన్ వేరియంట్ రూ.9.10 లక్షలు (ఎక్స్ షోరూమ్), సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ వేరియంట్ రూ.10 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. అదనంగా ఎల్ఈడీ ప్రొజెక్టర్ ఫాగ్ లాంప్స్, 15-అంగుళాల అల్లాయ్ వీల్స్, పవర్ ఫోల్డింగ్ వింగ్ మిర్రర్స్ తోపాటు సాటిన్ మెటాలిక్ గార్నిష్ ఆన్ డాష్ బోర్డ్, పుష్ స్టార్ట్ అండ్ స్టాప్ బటన్, ఆటో హెడ్ ల్యాంప్స్, వైపర్స్, రేర్ డీఫాగర్, రిమోట్ ఇంజిన్ స్టార్ట్ (సీవీటీ), ఆటో క్లైమేట్ కంట్రోల్ విత్ మ్యాక్స్ కూల్ మోడ్, రేర్ ఏసీ వెంట్స్, వైర్ లెస్ చార్జర్, కనెక్టెడ్ కార్ టెక్ విత్ అలెక్సా కంపాటిబిలిటీ, టూ అడిషనల్ ట్వీటర్లు, రేర్ వ్యూ కెమెరా, లేన్ వాచ్ కెమెరా ఉంటాయి.

### రూ.9.70 లక్షల నుంచి అమేజ్ జడ్‌ఎక్స్

టాప్ స్పెక్ జడ్‌ఎక్స్ ట్రిమ్ కారు డ్యుయల్ టోన్ 15-అంగుళాల వీల్స్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్ వంటి హెూండా సెన్స్ అడాస్ ఫీచర్లు, ఆటోమేటిక్ ఎమర్జెన్సీ బ్రేకింగ్ సిస్టమ్, లేన్ కీపింగ్ అసిస్ట్, ఆటో హై బీం తదితర ఫీచర్లు ఉంటాయి. రేడియంట్ రెడ్ మెటాలిక్, ఒబ్సిడియాన్ బ్లూ పెరల్, గోల్డెన్ బ్రౌన్ మెటాలిక్, మీటరాయిడ్ గ్రే మెటాలిక్, లునార్ సిల్వర్ మెటాలిక్, ప్లాటినం వైట్ పెరల్ రంగుల్లో అమేజ్ కారు లభిస్తుంది. 1.2 లీటర్ల 4-సిలిండర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ విత్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ లేదా సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ వేరియంట్లలో లభిస్తుంది. ఈ ఇంజిన్ గరిష్ఠంగా 90 హెచ్పీ విద్యుత్ %-% 110 ఎన్ఎం టార్చ్ వెలువరిస్తుంది. సీవీటీ మోడల్ కారు లీటర్ పెట్రోల్ పై 19.46 కి.మీ, 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ ఆప్షన్ 18.65 కి.మీ మైలేజీ ఇస్తుంది. మూడేండ్ల స్టాండర్డ్ వారంటీతోపాటు దాన్ని అపరిమిత దూరంతోపాటు ఏడేండ్ల వరకూ పొడిగించుకునే అవకాశం ఉంటుంది. అప్ రైట్ గ్రిల్లె, ట్విన్ పాడ్ ప్రొజెక్టర్ హెడ్ లైట్స్, సింపుల్ అండ్ నీట్ బంపర్ డిజైన్ విత్ ప్రొజెక్టర్ ఫాగ్ ల్యాంప్స్ తదితర ఫీచర్లు ఉంటాయి.

# కొత్త కలర్ ఆప్షన్‌లో మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా మోటరోలా ఎడ్జ్ 50 నియో



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ మోటరోలా తన మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్లు కొత్త కలర్ ఆప్షన్ లో తీసుకొస్తున్నది. పాంటోన్ కలర్ మొచ్చా మౌజ్ రంగులో వచ్చే ఏడాది వస్తాయని తెలిపింది. మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ 6.9 అంగుళాల ఫుల్ హెచ్డీం ఎల్టీపీఓ పోలెడ్ మెయిన్ డిస్ ప్లే, 4-అంగుళాల కవర్ స్క్రీన్, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్ 6.4 అంగుళాల ఫ్లాట్ ఎల్టీపీఓ పోలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటాయి. మొచ్చా మౌజ్ కలర్ ఆప్షన్ లో వస్తున్న మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్లు సెలెక్టెడ్ గ్లోబల్ మార్కెట్లలో మాత్రమే లభిస్తాయి. భారత్ మార్కెట్లో లభిస్తుందా? లేదా? అన్న సంగతి వెల్లడి కాలేదు. మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ మిడ్ నైట్ బ్లూ, స్ప్రింగ్ గ్రీన్, పీచ్ ఫజ్ కలర్ ఆప్షన్లు, మోటరోలా ఎడ్జ్ 50 నియో పోన్ నాటికల్ బ్లూ, పయోంకియా, లాట్టే, గ్రిసైల్లె షేడ్స్ లో ఆవిష్కరించారు. మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ 12 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.99,999లకు లభిస్తుంది. 6.9 అంగుళాల ఫుల్ హెచ్డీం మెయిన్ స్క్రీన్, 4 అంగుళాల ఔటర్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్ ఎస్వోసీ, 45 వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 4000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. డ్యుయల్ 50-మెగా పిక్సెల్ రేర్ కెమెరాలు, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32-మెగా పిక్సెల్ కెమెరా ఉంటాయి.

# అవగాహనతోనే అందలం!



భారతీయ బాలికల్లో నెలసరి కాలం.. ఇప్పటికీ అనేక అనుమానాలు, అపోహలతోనే గడుస్తున్నది. దాదాపు 88 శాతం టీనేజీ అమ్మాయిలకు రుతుస్రావం గురించి సరైన అవగాహన లేదని ఇటీవలి ఓ సర్వేలో తేలింది. ఫలితంగా వేల సంఖ్యలో ఆడపిల్లలు.. నెలలో వారంపాటు చదువుకు దూరంకావాల్సి వస్తున్నది. ఇది వారి పురోగతికి అడ్డంకిగా మారుతూ.. భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తున్నది. వారి కలలను దూరం చేస్తున్నది. చైల్డ్ రైట్స్ అండ్ యూ నివేదిక ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా ప్రతిరోజూ 80 కోట్ల మంది బాలికలు, మహిళలు 'రుతుస్రావం' పొందుతున్నారు. వీరిలో 50కోట్ల మందికి.. నెలసరిపై సరైన అవగాహన ఉండటంలేదు. ఈ సందర్భంగా పరిశుభ్రత పాటించే సౌకర్యాలు కూడా లేవు. చాలామందికి 'రుతుస్రావం' రోజుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కనీస అవగాహన కూడా ఉండటం లేదు. భారత్ విషయానికి వస్తే.. దాదాపు 23 శాతం మంది బాలికలు.. నెలసరి సమయంలో పాఠశాలలకు గైర్హాజరు అవుతున్నారట. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తున్నది. ఈ క్రమంలో కౌమారదశలో ఉన్న బాలికల్లో రుతుస్రావం గురించిన విద్యను అందించాల్సిన అవసరం ఉన్నది. ఈ సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? పరిశుభ్రతను ఎలా పాటించాలి అనే విషయాల గురించి అవగాహన కల్పించాలి. నెలసరి అనేది తమ శరీరానికి అవమానకరమైనది కాదనే విషయం ప్రతి బాలికా తెలుసుకోవాలి. పునరుత్పత్తిలో కీలకంగా ఉంటూ.. తమకు గర్వాన్ని తీసుకొస్తుందనే సంగతిని గుర్తెరగాలి. అప్పుడే.. బాలికలకు సాధికారత, సమానత్వంతోపాటు గౌరవం కూడా దక్కుతుంది. నెలసరి గురించిన సరైన అవగాహన ఉన్నప్పుడే.. పీరియడ్స్ టైమ్‌లోనూ ప్రతి ఆడపిల్లా భయపడకుండా పాఠశాలకు వెళ్తుంది.

### ఒక విముక్తి మార్గం..

బాలికల్లో రుతుక్రమ ఆరోగ్యంపై అవగాహన లేకపోవడం.. వారిని ప్రతికూల వాతావరణంలోకి తోసేస్తుంది. నెలసరి ఆరోగ్య అక్షరాస్యత.. వారికి ప్రాథమిక సమాచారం కన్నా ఎక్కువ. చాలామందికి ఒకరకమైన విముక్తి మార్గం కూడా! ఇది ఆడపిల్లల ఆరోగ్యానికి భరోసా ఇస్తుంది. రుతుక్రమ ఆరోగ్యంపై అవగాహన కల్పించడం ద్వారా బాలికలు తమ ఆరోగ్యంపట్ల మరింత ఎక్కువ శ్రద్ధ వహిస్తారు. తమ రుతుచక్రాలను సమర్థంగా నిర్వహించడాన్ని అర్థం చేసుకుంటారు. అదే సమయంలో ఏదైనా వైద్య సహాయం అవసరమయ్యే లక్షణాలను గుర్తించి, భవిష్యత్తులో ఎలాంటి సమస్యలూ రాకుండా చికిత్స తీసుకునే అవకాశం ఉంటుంది. ఈ విషయంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతోపాటు అబ్బాయిలకు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉన్నది. అప్పుడే 'నెలసరి' అవమానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో వారుకూడా భాగస్వాములు అవుతారు. చివరిగా.. 'నెలసరి'పై అవగాహన అంటే.. కేవలం సానిటరీ ఉత్పత్తులను అందించడమే కాదు. అమ్మాయిల ఆత్మగౌరవాన్ని కాపాడటం. వారిలో ఆత్మవిశ్వాసాన్ని రగిలించడం. బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించడానికి.. ఒక తరాన్ని ప్రేరేపించడం.

## తలనొప్పి ఎక్కువ సార్లు వస్తుందా
# ఈ వ్యాధులు కావచ్చు జాగ్రత్త!




తలనొప్పే కదా అని ఎప్పుడూ తేలికగా తీసుకోకూడదు. తలనొప్పి మీకు ఎక్కువ సార్లు వస్తుందంటే ఖచ్చితంగా జాగ్రత్త పడాల్సిందే. తలనొప్పి ఎక్కువ సార్లు వస్తూ ఉంటే మాత్రం ఈ సమస్యల వల్లే అని తెలుసుకోండి. తలనొప్పి రావడం అనేది సర్వ సాధారణం. అప్పుడప్పుడు తలనొప్పి వస్తూ ఉంటుంది. తల నొప్పి కారణంగా ఎలాంటి పని మీద కూడా శ్రద్ధ ఉండదు. బ్రెయిన్ సరిగా పని చేయదు. ఏ పని మీద కూడా ధ్యాస ఉండదు. తలనొప్పి అప్పుడప్పుడు కాకుండా.. ఎక్కువగా వస్తూ ఉంటే మాత్రం ఖచ్చితంగా జాగ్రత్త పడాల్సిందే. తలనొప్పి రావడం అనేది సర్వ సాధారణం. అప్పుడప్పుడు తలనొప్పి వస్తూ ఉంటుంది. తల నొప్పి కారణంగా ఎలాంటి పని మీద కూడా శ్రద్ధ ఉండదు. బ్రెయిన్ సరిగా పని చేయదు. ఏ పని మీద కూడా ధ్యాస ఉండదు. తలనొప్పి అప్పుడప్పుడు కాకుండా.. ఎక్కువగా వస్తూ ఉంటే మాత్రం ఖచ్చితంగా జాగ్రత్త పడాల్సిందే

1 / 5

తొలనొప్పి రావడానికి చిన్న కారణాలను కూడా అస్సలు వదలకూడదు. తలనొప్పితో పాటు ఇతర లక్షణాలు ఉంటే మాత్రం ఏమాత్రం తేలికగా తీసుకోకూడదు. తలనొప్పి రావడానికి అనేక కారణాలు ఉన్నాయి. తొలనొప్పి రావడానికి చిన్న కారణాలను కూడా అస్సలు వదలకూడదు. తలనొప్పితో పాటు ఇతర లక్షణాలు ఉంటే మాత్రం ఏమాత్రం తేలికగా తీసుకోకూడదు. తలనొప్పి రావడానికి అనేక కారణాలు ఉన్నాయి.

2 / 5

డీహైడ్రేషన్, ఆకలి, నిద్ర లేమి సమస్యలు, వర్క్ ప్రెజర్, ఆర్థిక సమస్యలు, ఒత్తిడి వంటివి అనేక కారణాల వల్ల తలనొప్పి వస్తుంది. నీళ్లు తక్కువగా తాగడం వల్ల డీహైడ్రేషన్‌కి గురై తలనొప్పి వస్తుంది. డీహైడ్రేషన్, ఆకలి, నిద్ర లేమి సమస్యలు, వర్క్ ప్రెజర్, ఆర్థిక సమస్యలు, ఒత్తిడి వంటివి అనేక కారణాల వల్ల తలనొప్పి వస్తుంది. నీళ్లు తక్కువగా తాగడం వల్ల డీహైడ్రేషన్‌కి గురై తలనొప్పి వస్తుంది.

3 / 5

హార్మోన్ల మార్పుల వల్ల కూడా తలనొప్పి వస్తుంది. వీటితో పాటు గర్భాధారణలో సమస్యలు ఉన్నప్పుడు కూడా తలనొప్పికి కారణం కావచ్చు. బ్రెయిన్ ట్యూమర్ వలన కూడా తలనొప్పి వస్తుంది. హార్మోన్ల మార్పుల వల్ల కూడా తలనొప్పి వస్తుంది. వీటితో పాటు గర్భాధారణలో సమస్యలు ఉన్నప్పుడు కూడా తలనొప్పికి కారణం కావచ్చు. బ్రెయిన్ ట్యూమర్ వలన కూడా తలనొప్పి వస్తుంది.

4 / 5

అంతే కాకుండా కళ్లలో, మెడల్లో ఉండే సమస్య వలన కూడా తలనొప్పి వస్తుంది. డయాబెటీస్, బీపీ సమస్యలు ఎక్కువగా ఉండటం వల్ల కూడా తలనొప్పి ఎటాక్ చేస్తుంది. కాబట్టి ఎక్కువ సార్లు తలనొప్పి వస్తూ ఉంటే మాత్రం ఖచ్చితంగా జాగ్రత్త పడాలి. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నా వైద్య నిపుణుల్ని సంప్రదించడం మేలు.) అంతే కాకుండా కళ్లలో, మెడల్లో ఉండే సమస్య వలన కూడా తలనొప్పి వస్తుంది. డయాబెటీస్, బీపీ సమస్యలు ఎక్కువగా ఉండటం వల్ల కూడా తలనొప్పి ఎటాక్ చేస్తుంది. కాబట్టి ఎక్కువ సార్లు తలనొప్పి వస్తూ ఉంటే మాత్రం ఖచ్చితంగా జాగ్రత్త పడాలి. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నా వైద్య నిపుణుల్ని సంప్రదించడం మేలు.)

## మంత్రి ఆదేశాలు కాంగ్రెస్ కార్యకర్తపై థర్డ్ డిగ్రీ

ప్రజాపాలనగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలతోపాటు మంత్రులకు, ఎమ్మెల్యేలకు నచ్చని కాంగ్రెస్ నాయకులపైనా పోలీసుల వేధింపులు కొనసాగుతున్నాయి. ఇటీవల వచ్చిన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష ఎన్నికల ఫలితాలు వరంగల్ జిల్లా అధికార పార్టీలో మరోసారి చిచ్చురేపాయి. వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పోటీ చేసిన మంత్రి కొండా సురేఖ అనుచరుడు బత్తిని అఖిల్‌పై ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అనుచరుడు పరమేశ్వర్ మూడు వేల ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. పరమేశ్వర్ గెలుపు సందర్భాన్ని వా ట్సాప్‌లో పోస్టు చేశారనే కారణంతో అధికార పార్టీ కార్యకర్తలను పోలీసులతో కొట్టించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని మిల్స్ కాలనీ పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జూపల్లి వెంకటరత్నం అకారణంగా కాంగ్రెస్ కార్యకర్తలను అర్ధరాత్రి పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చి కొట్టారని ఎమ్మెల్సీ సారయ్య వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝాకు ఫిర్యాదు చేశారు. యూత్ కాంగ్రెస్ ఎన్నిక ఫలితాలపై వాట్సాప్‌లో పోస్టు చేస్తే పోలీసులు కొట్టడం ఏమిటిని ప్రశ్నించారు. బాధితుడి పెండ్లి ఆదివారం ఉ న్నదని చెప్పినా వినకుండా అర్ధరాత్రి అకారణంగా కొ ట్టారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# చెరిగిపోతుందా ఆ చరిత్ర?



హిమాలయ పర్వతాన్ని చూసినప్పుడు ప్రవరాఖ్యుని స్పందనను అల్లసాని పెద్దన 'అటజని కాంచె' పద్యంలో అద్భుతంగా వర్ణించారు. అలాగే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను చూసినప్పుడు కూడా అదే అనుభూతి కలుగుతుంది. ఎందుకంటే, ఆయన వ్యక్తిత్వం హిమాలయ శిఖరం అంతటి మహోన్నతమైనది. తెలంగాణ ప్రజల మనసులో కేసీఆర్ స్థానం అత్యున్నతమైనది. అంతేకానీ, ఎవరో వచ్చి చెరిపేస్తాం.. చింపేస్తామంటే చెరిగిపోయేది కాదు కేసీఆర్ చరిత్ర. హిమాలయాల్లో మంచు నిత్యం కరుగుతూనే ఉంటుంది. అంతమాత్రాన హిమాలయ పర్వతం మాయమవుతుందా? అట్లాగే కేసీఆర్ ఆనవాళ్లు కూడా చెరిగిపోవు. చెరిపేస్తామంటూ కొందరు చెలరేగిపోతున్నారంటే అది వారి మూర?త్వమే. కేసీఆర్ అనేక పుస్తకాలు చదవడమే కాదు, ఆయనే స్వయంగా తెలంగాణ రాష్ట్రానికి ఓ పుస్తకం అయ్యారు. ఆయనపై వందలాది మంది కవులు, రచయితలు వేలకొద్దీ పుస్తకాలు రాశారు. ఆయన చేసిన మంచి పనుల మీదా పుస్తకాలు అచ్చయ్యాయి. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో ఆయన విజన్‌ను ఎవరూ అందుకోలేరు. 'సన్ ఆఫ్ ది సాయిల్' అని గోసుల శ్రీనివాస్, 'తెలంగాణ వనమాలి' అని జూలూరు గౌరీశంకర్ వంటి రచయితలు రాసిన పుస్తకాలు తెలంగాణకు కేసీఆర్ సాధించిపెట్టిన కీర్తికి అంకితమిచ్చిన అతి చిన్న బహుమానాలు మాత్రమే. అంతేకాదు, తెలంగాణ బాగు కోసం కేసీఆర్ చేసిన కృషికి, సుపరిపాలనకు జ్వాలా నరసింహారావు అక్షర రూపమిచ్చారు. 'కేసీఆర్ ప్రగతి ప్రాంగణం' అని బొట్ల మహర్షి అద్భుతంగా వర్ణించారు. ఇక నెర్రెలిచ్చిన బీడులకు గోదావరి పరవళ్లు పెట్టిన తీరును శ్రీధర్‌రావు దేశ్‌పాండే 'కాళేశ్వరం ప్రాజెక్టు-తెలంగాణ ప్రగతి రథం' అంటూ ప్రపంచానికి చూపించారు. 'నాయకుడు.. ఒక సామాన్యుడి విజయ ప్రస్థానం' అంటూ మీడియా ఫ్యాక్టరీ ఆయనలోని నాయకత్వ లక్షణాలను, తెలంగాణ కోసం పోరాడిన విధానాన్ని అద్భుతంగా కండ్లకు కట్టింది. ఇవే కాదు, 'కేసీఆర్.. ది ఆర్ట్ ఆఫ్ పాలిటిక్స్' అంటూ చిమ్మని మనోహర్ ఒక అద్భుతాన్ని ఆవిష్కరించారు. వ్యక్తిగా, ఉద్యమకారుడిగా, వ్యూహకర్తగా, పాలనాదక్షుడిగా%ఊ% ఇలా కేసీఆర్‌లోని అన్ని కోణాలను కండ్లకు కట్టారు. కేసీఆర్‌పై పద్మశ్రీ శ్రీభాష్యం విజయసారథి సంస్కృతంలో పుస్తకం రాయడం విశేషం. కేసీఆర్ పేరిట ఇలా ఎన్నో, ఎన్నెన్నో పుస్తకాలు వచ్చాయి. కానీ, కేసీఆర్ పేరుందనే ఒకే ఒక్క కారణంతో బడి పిల్లలకు ఇవ్వాల్సిన లక్షల పుస్తకాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చింపివేయడం ఆయన కురచ బుద్ధికి నిదర్శనం. ఆ ఒక్క పుస్తకంలో కొన్ని పేజీలు చింపినంత మాత్రాన కేసీఆర్ పేరు కనిపించకుండా పోతుందా? ఆ బడి పిల్లల మనసుల్లో, వారి అమ్మానాన్నల హృదయాల్లో కేసీఆర్ వేసిన ముద్ర చెరిగిపోతుందా? బాగైన బడుల్లో.. దేశానికే గుర్తింపు తెచ్చిపెట్టిన గురుకులాల్లో కేసీఆర్ కనిపించకుండా ఉంటారా? పుస్తకాలు అందరూ చదువుతారు. కానీ, పుస్తకాలు కొందరే రాస్తారు. కానీ, పుస్తకమయ్యే వారు చాలా అరుదుగా ఉంటారు. వారు లెక్కలేనన్ని పుస్తకాలకు రచనా వస్తువు అవుతారు. లక్షలాది మెదళ్లకు పదును పెడతారు. భావితరాలకు బాట వేసినవారవుతారు. చరిత్రకారులుగా.. చరిత్ర సృష్టించినవారిగా చరిత్రలో నిలిచిపోతారు. అలాంటి అరుదైన, అద్భుతమైన మనీషి కేసీఆర్. కేసీఆర్ తన ప్రాణాలను పణంగా పెట్టి దీక్ష చేసినా.. సాన పట్టి తన మాటలను తూటాల్లా పేల్చినా.. అదంతా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, తెలంగాణ బాగు కోసమే. ఆయన ఎన్నడూ తుపాకీ పట్టలేదు. కానీ, తూటాల్లాంటి తన మాటలతో, మిస్సైల్‌ను మించిన శక్తివంతమైన తన మేధస్సుతో ఢిల్లీని గడగడలాడించారు. ఢిల్లీ గద్దెపై ఉన్నవారికి ముచ్చెమటలు పట్టించారు. కేసీఆర్ అంటే అందరిలాంటి రాజకీయ నాయకుడు కాదు. ఉద్యమం వేరు.. రాజకీయం వేరు అన్న స్పష్టతతో పనిచేసిన పరిపక్వత కలిగిన అధినాయకుడు. ఉద్యమంలో ఆగ్రహాన్ని చూపించారు. స్వరాష్ట్రం ఏర్పాటయ్యాక అంతకుమించిన ప్రణాళికతో, ఆలోచనతో అభివృద్ధిలో తెలంగాణను పరుగులు పెట్టించారు. అసలు సమస్య ఎక్కడ ఉంది? దానికి పరిష్కారం ఏమిటనేది ఆలోచించారు. అందుకే, అనతికాలంలోనే కరెంటు కష్టాలు తీర్చారు. నీళ్ల గోస లేకుండా చేశారు. అందుకే, తెలంగాణ పచ్చబడింది. ఏటికేడు వరి దిగుబడిలో కొత్త రికార్డులు సృష్టిస్తున్నది. కాంగ్రెస్ సర్కార్ వలె అధికారంలోకి వచ్చీరాగానే పక్క పార్టీల నేతలపై కేసీఆర్ దాడులు చేయించలేదు. అక్రమ కేసులు బనాయించలేదు. ఏకంగా తన ప్రభుత్వాన్నే కూల్చేందుకు ఆంధ్రా తొత్తులతో కలిసి కొందరు కుట్రలు చేసినా చట్ట ప్రకారమే నడుచుకున్నారు తప్ప.. ఎక్కడా కక్షసాధింపులకు పాల్పడలేదు. చిల్లర మాటలు మాట్లాడలేదు. ఎందుకంటే, ఆయన ఆలోచనంతా తెలంగాణ గురించే. కేసీఆర్ వ్యక్తిత్వం, ఆలోచన, తపన ఏమిటనేది వాళ్లు, వీళ్లు కాదు.. స్వయంగా మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ తన పుస్తకంలో ప్రస్తావించారు. కేసీఆర్‌కు, ఇతర నాయకులకు తేడా ఏమిటో స్పష్టంగా ఆ పుస్తకంలో రాశారు. గతంలో యూపీఏ కూటమిలో టీఆర్ఎస్ పార్టీ చేరిన విషయం తెలిసిందే. అదే సమయంలో జేఎంఎం కూడా యూపీఏలో ఉన్నది. శిబూసోరెన్‌కు కేంద్ర మంత్రివర్గంలో స్థానం కల్పించారు. కానీ, తన పార్టీకి మరో మంత్రి పదవి ఇవ్వాలని ఆయన పట్టుబట్టారు. అదే సమయంలో ఏ శాఖ కావాలని కేసీఆర్‌ను ప్రణ బ్ అడిగారట. అప్పుడు ఆయన.. 'ప్రణబ్ జీ..! నా లక్ష్యం ఏమిటో మీకు తెలుసు. నాకు ప్రత్యేక తెలంగాణ కావాలి. ఏ శాఖను కేటాయించారనేది నాకు ముఖ్యం కాదు. మీరేది కేటాయించినా సమ్మతమే. కానీ, దయచేసి తెలంగాణ మాత్రం ఇవ్వండని కేసీఆర్ కోరారు' అని ప్రణబ్ తన పుస్తకం 1996-2012'లో ప్రస్తావించారు. ఇది కేసీఆర్ గొప్పతనానికి ఓ ప్రత్యక్ష ఉదాహరణ. ఉద్యమ జెండా ఎత్తిన నాటినుంచి నేటిదాకా.. ప్రతీ క్షణం, ప్రతీ రోజు తెలంగాణ బాగు కోసం, తెలంగాణ భవిత కోసం ఆలోచించిన మహోన్నత వ్యక్తి కేసీఆర్. అందుకే రాష్ట్ర సాధన ఉద్యమాన్ని దేశ స్వాతంత్ర్య పోరాటం లాగా కార్యదీక్షతో చేశారు. రాష్ట్ర సాధన దీక్షబూని ఆమరణ దీక్షకు దిగారు. రాదనుకున్న రాష్ట్రాన్ని సాధించి చూపెట్టారు. జరగదనుకున్న అభివృద్ధిని చేసి చూపించారు. మొత్తంగా తెలంగాణను ప్రపంచానికి సరికొత్తగా పరిచయం చేశారు. భారత స్వాతంత్ర్యోద్యమం అనగానే గాంధీ, నెహ్రూ, అంబేద్కర్, పటేల్, చంద్రశేఖర్ ఆజాద్, భగత్‌సింగ్ లాంటి మహనీయులు గుర్తుకువస్తారు. అలాగే తెలంగాణ అనగానే గుర్తొచ్చేవారిలో కేసీఆర్ ముందుంటారు. దీన్ని ఎవరూ మార్చలేరు.

# తెలంగాణ తల్లికి అవమానం





నాడు తెలంగాణ ఉద్యమంపై, ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన రేవంత్‌రెడ్డి నేడు తెలంగాణ ఆనవాళ్లపై, అస్తిత్వంపై, ఆత్మగౌరవంపై కర్కశంగా దాడి చేస్తున్నారు. పేనుకు పెత్తనం ఇస్తే నెత్తంతా కొరిగిందన్నట్టున్నది ప్రస్తుతం తెలంగాణ పరిస్థితి. తెలంగాణ ఉద్యమ సమయంలో మేధావులు ఎంతో మేధోమథనం చేసి సిరి సంపదలకు నెలవైన తెలంగాణ నేలకు తల్లి రూపాన్నిచ్చారు. ఆ తల్లి మెడలో కనకంబు మణిహారం, ఓ చేతిలో జొన్న కంకి, మరో చేతిలో తెలంగాణ సాంస్కృతిక చిహ్నమైన బతుకమ్మ, నెత్తిన బంగారు కిరీటం పెట్టి మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా, రాజసం ఉట్టిపడేలా, చూస్తేనే చేతులెత్తి మొక్కేలా తెలంగాణ తల్లిని ప్రతిష్ఠించారు. కానీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికార అహంతో ప్రస్తుత తెలంగాణ తల్లి విగ్రహాన్ని శక్తి హీనంగా, పేదరికం ఉట్టిపడేలా రూపొందించారు. పేద, మధ్యతరగతి, ధనిక వర్గాలనేవి దైవాధీనం. కానీ, మన తల్లి కలలో సైతం ఉన్నతంగానే ఉండాలని కోరుకుంటామన్న విషయాన్ని ఆయన మరిచారు. ఏ కొడుకైనా తన తల్లిని ఉన్నతంగా గౌరవంగా చూడాలనే కలలు గంటాడు. అందుకు తగ్గట్టుగా శ్రమ పడి తన తల్లికి ఆభరణాలు, పట్టువస్త్రాలు సమకూర్చుతాడు. కానీ, రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లి అంటే పేదరికానికి చిహ్నంగా ఉండాలన్న తీరులో రూపొందించారు. మన దేశంలోని 130 కోట్ల భారతీయులు కొలిచే భరతమాత సైతం నెత్తిన కిరీటంతో, ఆభరణాలతో, చేతిలో త్రిశూలంతో నిండుగా అమ్మతనం ఉట్టిపడే ఆహార్యంతో దర్శనమిస్తుంది. తెలుగు తల్లి కూడా అలాంటి ఆహార్యంతో ఉంటుంది. సంపద, శక్తి, సంస్కృతి తొణికిసలాడుతూ దర్శనమిచ్చే తెలంగాణ తల్లిని ముఖ్యమంత్రి పదవి చేపట్టగానే దొరల తల్లి, ఉన్నత వర్గాల తల్లి అంటూ అత్యంత హేయంగా మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి తన అక్కసును వెళ్లగక్కారు. అన్నట్టుగానే ఇప్పుడు ఆ తల్లి రూపాన్ని మార్చేసి పైశాచికానందాన్ని పొందుతున్నారు. బాధ్యత గల ముఖ్యమంత్రి పదవిలో ఉన్న రేవంత్‌రెడ్డి తెలుసుకోవాల్సిన విషయం ఏమంటే తెలంగాణ సమాజం సిరిసంపదలను లక్ష్మీదేవిగా, శక్తిని ఆదిపరాశక్తి దుర్గామాతగా కొలుస్తుంది. తెలంగాణ తల్లి చేతిలో ఉండే బతుకమ్మ సబ్బండ వర్గాలు కలిసిమెలిసి జీవించాలన్న సాంస్కృతిక సందేశం ఇచ్చే చిహ్నం. అడవిలో సహజంగా పెరిగే తీరొక్క పూలను తెచ్చి మన ఆడబిడ్డలు అందమైన బతుకమ్మగా పేరుస్తారు. వాటన్నింటినీ ఒకచోట పేర్చి అందమైన బతుకమ్మకు రూపం పోస్తారు. అంతటి విశిష్టత గల బతుకమ్మను తెలంగాణ తల్లి చేతిలోంచి మాయం చేయడం తెలంగాణ అస్తిత్వాన్ని కనుమరుగు చేసే ప్రయత్నమనే చెప్పాలి. తల్లి ఏ రూపాన ఉన్నా తల్లే. కానీ, రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి ఒక చేతిలో వరి, మొక్కజొన్న పంటను పెట్టి, మరో చేతిని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల చిహ్నమైన హస్తం గుర్తుగా ప్రచారం కోసం ఉంచినట్టు రూపొందించారు. కొత్తగా కచేరీలో చేరిన వాడికి దీర్ఘాలు ఎక్కువ అన్నట్టు కాంగ్రెస్ ఆనవాళ్లను పదిలపర్చడం కోసం రేవంత్‌రెడ్డి పడుతున్న ఆరాటం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తెలంగాణ సంస్కృతిపై, ఆత్మగౌరవంపై రేవంత్‌రెడ్డి వరుసగా దాడులు చేస్తూనే ఉన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీకలైన కాకతీయ కళాతోరణాన్ని, హైదరాబాద్‌కు మకుటం లాంటి చార్మినార్‌ను తెలంగాణ అధికారిక చిహ్నం నుంచి తొలగించేందుకు ప్రయత్నించి భంగపడ్డారు. ఉద్యమ సమయంలో మార్మోగిన 'జయ జయహే తెలంగాణ' గీతానికి సమకూర్చిన సంగీతాన్ని మార్చారు. ఆ గేయం ఇప్పుడు సినీ పాట తరహాలో ఉన్నదని పలువురు మేధావులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం కోసం కేటాయించిన స్థలంలో రాష్ట్రంతో ఎలాంటి సంబంధం లేని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ప్రతిష్ఠించడం అత్యంత హేయనీయం. పద్నాలుగేండ్లు అహరహం పోరాడి తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపిన మహా మనీషి కేసీఆర్. అంతేకాదు, రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పదేండ్లు పనిచేసి తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రపథాన నిలిపిన మహనీయుడు. అలాంటి మహోన్నత వ్యక్తి ఆనవాళ్లు లేకుండా చేస్తానని తరచూ గొప్పలకు పోతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందుకోసం అనేక రకాలుగా ప్రయత్నిస్తున్నాడు. అందులో భాగంగానే తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసేందుకు అనేక తంటాలు పడుతూ అక్కసును వెళ్లగక్కుతున్నారు. ఆఖరికి తన అధికారాన్ని చాటుకోవడానికి అమ్మ రూపంపై కూడా దాడికి తెగబడుతున్నారు. నాలుగు కోట్ల ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన తెలంగాణ రాష్ట్రాన్ని ఆగమాగం చేస్తూ రేవంత్‌రెడ్డి తన కురచ బుద్ధిని ప్రదర్శిస్తున్నారు. తల్లి రూపాన్ని మార్చడమంటే అది తెలంగాణ అమరవీరులకు జరిగిన అవమానంగానే భావించాలి. ఇలాంటి చిల్లర చేష్టలతో రాష్ట్రాన్ని పాలిస్తే తెలంగాణ చరిత్రలో రేవంత్‌రెడ్డి సాంస్కృతిక విధ్వంసకారుడిగా మిగిలిపోవడం ఖాయం. నాలుగేండ్ల తర్వాత మళ్లీ తెలంగాణ బిడ్డల పేగుబంధమైన బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే మన తెలంగాణ తల్లిని మనం అంగరంగ వైభవంగా పునఃప్రతిష్ఠించుకోవాలని ప్రతినబూనుదాం. జై తెలంగాణ!!

# దూకుడు తగ్గించాల్సిందే!



ఈకాలం పిల్లల్లో దూకుడు స్వభావం పెరుగుతున్నది. పెంపకంలో లోపం, తల్లిదండ్రుల గారాబమే ఇందుకు కారణంగా కనిపిస్తున్నది. అయితే, వారిని అదుపులో పెట్టడానికి అరవడం, తిట్టడం, కొట్టడం చేస్తే.. మరీ మొండిగా తయారయ్యే ప్రమాదం ఉంది. అది వాళ్ల ఎదుగుదల మీదా ప్రభావం చూపుతుంది. కాబట్టి.. పిల్లల్లో దూకుడు స్వభావాన్ని తగ్గించాలంటే, వారిని కాస్త నెమ్మదిగానే దగ్గరికి తీసుకోవాలి. అదెలాగంటే..

**ప్రశాంతతే ప్రధానం:** కొందరు పిల్లల్లో కోపం, విసుగు, అసహనం ఎక్కువగా ఉంటాయి. అలాంటివారితో ఎలాంటి సందర్భాల్లోనైనా ప్రశాంతంగానే వ్యవహరించాలి. వారు ఏదైనా తప్పుచేస్తే.. అందరిముందూ కోప్పడకుండా ప్రశాంతంగా వారిని దగ్గరికి తీసుకోవాలి. మీ భావోద్వేగాలు నియంత్రణలోనే ఉన్నాయని పిల్లలకు తెలిసేలా వ్యవహరించాలి. అప్పుడే పరిస్థితి తీవ్రతరం కాకుండా ఉంటుంది.

**భావోద్వేగాలతో బంధం:** పిల్లల్లో ప్రతికూల భావోద్వేగాలు ఉన్నప్పుడే.. వారిలో దూకుడు, నిరాశ, కోపం అనేవి పెరుగుతాయి. అలాంటి సమయంలో కొందరు తీవ్రమైన ఒత్తిడికి గురవుతారు. కాబట్టి.. మీ పిల్లలు తీవ్రమైన భావోద్వేగాలకు గురైనప్పుడు వారికి మద్దతుగా నిలవాలి. వాళ్ల ఫీలింగ్స్‌ను అర్థం చేసుకోవాలి. వారి భావాలను నిర్భయంగా పంచుకోవడానికి కావాల్సిన వాతావరణాన్ని కల్పించాలి. ఏదైనా విషయంలో వారు కలత చెందినట్లు అనిపిస్తే.. వారు ప్రశాంతంగా మారడానికి తగిన సమయం ఇవ్వాలి. వారిని కాసేపు అలా ఒంటరిగా వదిలేయాలి.

**స్నేహ హస్తం:** పిల్లలతో కఠినంగా ఉండకుండా.. స్నేహితులుగా మెలగండి. వారితో సరదాగా సమయం గడపడం వల్ల పిల్లల మనసులో ఉండే సంకోచాలు దూరమైపోతాయి. స్కూల్ నుంచి రాగానే హోమ్‌వర్క్ చేయమంటూ విసిగించకుండా.. స్కూల్‌లో సమయాన్ని ఎలా గడిపారో తెలుసుకోండి. దాంతో వాళ్లు మీకు మరింత దగ్గరవుతారు.

**దృష్టిని మళ్లించాల్సిందే:** కొన్నిసార్లు పిల్లల దృష్టిని మళ్లించడం కూడా వారిని కూల్ చేస్తుంది. పిల్లలు దూకుడు స్వభావాన్ని మార్చుకునేందుకు ప్రయత్నిస్తూ ఉంటే.. వారికి సపోర్ట్ చేయాలి. ఇవన్నీ కాకుండా, పరిస్థితి మరీ చేయి దాటిపోతున్నట్లు అనిపిస్తే.. చైల్డ్ సైకాలజిస్ట్ లేదా థెరపిస్ట్‌ని కలవడం మంచిది.

## ఫీచర్స్‌తో టాప్ రేపుతున్న స్మార్ట్ ఫోన్లు
# రూ.20 వేలల్లో ది బెస్ట్ ఇవే మరి







ప్రస్తుతం ప్రపంచంలో స్మార్ట్ ఫోన్స్ హవా నడుస్తుంది. ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్ ఉండాల్సి పరిస్థితి నెలకొంది. దీంతో ప్రతి నెలా సరికొత్త కొత్త ఫోన్‌లు లాంచ్ అవుతున్నాయి. అయితే భారతదేశంలో మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో బడ్జెట్ ఫ్రెండ్లీ స్మార్ట్ ఫోన్లను ఇష్టపడుతున్నారు. కాబట్టి ప్రస్తుం రూ. 20 వేల ధర పరిధిలో అందుబాటులో ఉన్న బడ్జెట్ ఫ్రెండ్లీ ఫోన్లపై ఓ లుక్కేద్దాం. ఐక్యూ జెడ్-9 స్మార్ట్ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 7200 ఆక్టా-కోర్ ప్రాసెసర్‌తో ఆధారంగా పని చేస్తుంది. ఈ ఫోన్ 120హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్‌తో 6.67 అంగుళాల ఎమోఎల్ఈడీ డిస్‌ప్లేతో ఆకర్షిస్తుంది. బ్యాక్ కెమెరా విషయానికి వస్తే 2 ఎంపీ సెకండరీ సెన్సార్‌తో జత చేసిన 50ఎంపీ ప్రైమరీ సెన్సార్ ఉంటుంది. అలాగే 16 ఎంపీ సెల్ఫీ కెమెరా ఉంది. 8 జీబీ ం 128 జీబీ వేరయంట్‌లో వచ్చే ఈ ఫోన్ 5000 ఎంఏహెచ్ బ్యాటరీతో వస్తుంది. అలాగే 44 వాట్స్ ఫాస్ట్ చార్జింగ్‌కు మద్దతునిస్తుంది. ఈ ఫోన్ ధర రూ.19,998గా ఉంది. ఐక్యూ జెడ్-9 స్మార్ట్ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 7200 ఆక్టా-కోర్ ప్రాసెసర్‌తో ఆధారంగా పని చేస్తుంది. ఈ ఫోన్ 120హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్‌తో 6.67 అంగుళాల ఎమోఎల్ఈడీ డిస్‌ప్లేతో ఆకర్షిస్తుంది. బ్యాక్ కెమెరా విషయానికి వస్తే 2 ఎంపీ సెకండరీ సెన్సార్‌తో జత చేసిన 50ఎంపీ ప్రైమరీ సెన్సార్ ఉంటుంది. అలాగే 16 ఎంపీ సెల్ఫీ కెమెరా ఉంది. 8 జీబీ ం 128 జీబీ వేరయంట్‌లో వచ్చే ఈ ఫోన్ 5000 ఎంఏహెచ్ బ్యాటరీతో వస్తుంది. అలాగే 44 వాట్స్ ఫాస్ట్ చార్జింగ్‌కు మద్దతునిస్తుంది. ఈ ఫోన్ ధర రూ.19,998గా ఉంది.

**1 / 5**

మోటో జీ 85 ఫోన్ స్నాప్‌డ్రాగన్ 6ఎస్ జెన్-3 ఆక్టా-కోర్ ప్రాసెసర్‌తో పని చేస్తుంది. 120 హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్‌తో 6.67 అంగుళాల పీఓఎల్ఈడీ డిస్‌ప్లేతో ఆకట్టుకుంటుంది బ్యాక్ కెమెరా సిస్టమ్‌లో 50 ఎంపీ ప్రైమరీ సెన్సార్, 8 ఎంపీ అల్ట్రా-వైడ్ లెన్స్ ఉన్నాయి. అయితే ఫ్రంట్ కెమెరా హై-రిజల్యూషన్ సెల్ఫీల కోసం 32 ఎంపీ సెన్సార్ ఆధారంగా పని చేస్తుంది. 33 వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్‌కు మద్దతు ఇచ్చే 5000ఎంఏహెచ్ బ్యాటరీ ఈ ఫోన్ ప్రత్యేకత. ఈ ఫోన్ ధర రూ.19,198గా ఉంది.

మోటో జీ 85 ఫోన్ స్నాప్‌డ్రాగన్ 6ఎస్ జెన్-3 ఆక్టా-కోర్ ప్రాసెసర్‌తో పని చేస్తుంది. 120 హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్‌తో 6.67 అంగుళాల పీఓఎల్ఈడీ డిస్‌ప్లేతో ఆకట్టుకుంటుంది బ్యాక్ కెమెరా సిస్టమ్‌లో 50 ఎంపీ ప్రైమరీ సెన్సార్, 8 ఎంపీ అల్ట్రా-వైడ్ లెన్స్ ఉన్నాయి. అయితే ఫ్రంట్ కెమెరా హై-రిజల్యూషన్ సెల్ఫీల కోసం 32 ఎంపీ సెన్సార్ ఆధారంగా పని చేస్తుంది. 33 వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్‌కు మద్దతు ఇచ్చే 5000ఎంఏహెచ్ బ్యాటరీ ఈ ఫోన్ ప్రత్యేకత. ఈ ఫోన్ ధర రూ.19,198గా ఉంది.

**2 / 5**

వన్ ప్లస్ నార్డ్ సీఈ-4 లైట్ 5 జీ ఫోన్ 1,080 %ఇ% 2,400 పిక్సెల్ రిజల్యూషన్‌తో 6.67 అంగుళాల ఫుల్ హెచ్‌డీ ప్లస్ ఎమోఎల్ఈడీ స్క్రీన్‌తో పని చేస్తుంది. స్నాప్ డ్రాగన్ 695 చిప్‌సెట్‌తో పని చేసే ఈ ఫోన్ ఆండ్రాయిడ్ 14 ఆధారంగా పనిచేస్తుంది. 50 ఎంపీ సోనీ లైట్-600 ప్రైమరీ సెన్సార్‌తో ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్, 2 ఎంపీ డెప్త్ సెన్సార్‌తో కూడిన డ్యూయల్ రియర్ కెమెరా సెటప్‌తో వచ్చే ఈ ఫోన్ 16 ఎంపీ సెల్ఫీ కెమెరాతో వస్తుంది. 5,500 ఎంఏహెచ్ బ్యాటరీ, 80 వాట్స్ వైర్డ్ ఫాస్ట్ ఛార్జింగ్, 5 వాట్స్ రివర్స్ ఛార్జింగ్‌కు మద్దతు ఇస్తుంది. ఈ ఫోన్ ధర రూ.16,999గా ఉంది.

వన్ ప్లస్ నార్డ్ సీఈ-4 లైట్ 5 జీ ఫోన్ 1,080 %ఇ% 2,400 పిక్సెల్ రిజల్యూషన్‌తో 6.67 అంగుళాల ఫుల్ హెచ్‌డీ ప్లస్ ఎమోఎల్ఈడీ స్క్రీన్‌తో పని చేస్తుంది. స్నాప్ డ్రాగన్ 695 చిప్‌సెట్‌తో పని చేసే ఈ ఫోన్ ఆండ్రాయిడ్ 14 ఆధారంగా పనిచేస్తుంది. 50 ఎంపీ సోనీ లైట్-600 ప్రైమరీ సెన్సార్‌తో ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్, 2 ఎంపీ డెప్త్ సెన్సార్‌తో కూడిన డ్యూయల్ రియర్ కెమెరా సెటప్‌తో వచ్చే ఈ ఫోన్ 16 ఎంపీ సెల్ఫీ కెమెరాతో వస్తుంది. 5,500 ఎంఏహెచ్ బ్యాటరీ, 80 వాట్స్ వైర్డ్ ఫాస్ట్ ఛార్జింగ్, 5 వాట్స్ రివర్స్ ఛార్జింగ్‌కు మద్దతు ఇస్తుంది. ఈ ఫోన్ ధర రూ.16,999గా ఉంది.

**3 / 5**

రియల్ మీ పీ1 స్మార్ట్ ఫోన్ 2400 %ఇ% 1080 పిక్సెల్‌ల రిజల్యూషన్‌తో 6.67 అంగుళాల ఫుల్ హెచ్‌డీ ప్లస్ ఎమోఎల్ఈడీ డిస్‌ప్లేతో పని చేస్తుంది. ఈ ఫోన్‌కు మూడేళ్లపాటు ఓఎస్ అప్‌డేట్‌లు, నాలుగేళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్ కూడా ఇస్తుంది. మీడియా టెక్ 7050 ప్రాసెసర్‌తో పని చేసే ఈ ఫోన్‌లో 50 ఎంపీ సోనీ లైట్ 600 ప్రైమరీ, 2 ఎంపీ సెకండరీ సెన్సార్‌ల ఆధారంగా పని చేస్తుంది. సెల్ఫీ, వీడియో కాలింగ్ అవసరాలను నిర్వహించడానికి 16 ఎంపీ సెల్ఫీ కెమెరాతో వస్తుంది. 45 వాట్స్ ఫాస్ట్ చార్జింగ్‌కు మద్దతునిస్తుంది. ఈ స్మార్ట్ ఫోన్ ధర రూ.18,999గా ఉంది. రియల్ మీ పీ1 స్మార్ట్ ఫోన్ 2400 1080 పిక్సెల్‌ల రిజల్యూషన్‌తో 6.67 అంగుళాల ఫుల్ హెచ్‌డీ ప్లస్ ఎమోఎల్ఈడీ డిస్‌ప్లేతో పని చేస్తుంది. ఈ ఫోన్‌కు మూడేళ్లపాటు ఓఎస్ అప్‌డేట్‌లు, నాలుగేళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్ కూడా ఇస్తుంది. మీడియా టెక్ 7050 ప్రాసెసర్‌తో పని చేసే ఈ ఫోన్‌లో 50 ఎంపీ సోనీ లైట్ 600 ప్రైమరీ, 2 ఎంపీ సెకండరీ సెన్సార్‌ల ఆధారంగా పని చేస్తుంది. సెల్ఫీ, వీడియో కాలింగ్ అవసరాలను నిర్వహించడానికి 16 ఎంపీ సెల్ఫీ కెమెరాతో వస్తుంది. 45 వాట్స్ ఫాస్ట్ చార్జింగ్‌కు మద్దతునిస్తుంది. ఈ స్మార్ట్ ఫోన్ ధర రూ.18,999గా ఉంది.

**4 / 5**

ఇన్ఫినిక్స్ నోట్ 40 ఎక్స్ స్మార్ట్ ఫోన్ అల్ట్రా నారో బెజెల్ 120 హెచ్‌జెడ్ ఎమో ఎల్ఈడీ డిస్‌ప్లేతో పిన చేస్తుంది. ఈ ఫోన్ గేమింగ్, స్ట్రీమింగ్‌కు అనువైనది. డ్యూయల్ వీడియో రికార్డింగ్, సూపర్ నైట్ మోడ్ వంటి ఫీచర్లతో 32 ఎంపీ ఫ్రంట్ కెమెరా, 108 %పీ% ట్రిపుల్ బ్యాక్ కెమెరా ఈ ఫోన్ ప్రత్యేకతలుగా ఉంటాయి. 33 వాట్స్ ఫాస్ట్ ఛార్జర్, 15 వాట్స్ వైర్‌లెస్ ఛార్జింగ్ సపోర్ట్‌తో 5000 ఎంఏహెచ్ బ్యాటరీతో పని చేస్తుంది. మీడియాటెక్ డైమెన్సిటీ 7020 ప్రాసెసర్ ద్వారా పని చేసే ఈ ఫోన్ ధర రూ.13,99గా ఉంది. ఇన్ఫినిక్స్ నోట్ 40 ఎక్స్ స్మార్ట్ ఫోన్ అల్ట్రా నారో బెజెల్ 120 హెచ్‌జెడ్ ఎమో ఎల్ఈడీ డిస్‌ప్లేతో పిన చేస్తుంది. ఈ ఫోన్ గేమింగ్, స్ట్రీమింగ్‌కు అనువైనది. డ్యూయల్ వీడియో రికార్డింగ్, సూపర్ నైట్ మోడ్ వంటి ఫీచర్లతో 32 ఎంపీ ఫ్రంట్ కెమెరా, 108 %పీ% ట్రిపుల్ బ్యాక్ కెమెరా ఈ ఫోన్ ప్రత్యేకతలుగా ఉంటాయి. 33 వాట్స్ ఫాస్ట్ ఛార్జర్, 15 వాట్స్ వైర్‌లెస్ ఛార్జింగ్ సపోర్ట్‌తో 5000 ఎంఏహెచ్ బ్యాటరీతో పని చేస్తుంది. మీడియాటెక్ డైమెన్సిటీ 7020 ప్రాసెసర్ ద్వారా పని చేసే ఈ ఫోన్ ధర రూ.13,99గా ఉంది.

# హ్యుందాయ్ కార్లు ప్రియం



ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన హ్యుందాయ్ మోటర్ ఇండియా కూడా తన వాహన ధరలు పెంచబోతున్నట్లు ప్రకటించింది. జనవరి 1 నుంచి అమలులోకి వచ్చేలా అన్ని రకాల వాహన ధరలను రూ.25 వేల వరకు పెంచుతున్నట్లు గురువారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు ఫారెక్స్ మార్కెట్లో కరెన్సీ హెచ్చుతగ్గుదలకు లోనుకావడం, లాజిస్టిక్స్ ఖర్చులు అధికం కావడం వల్లనే ధరలు పెంచాల్సి వచ్చిందని కంపెనీ డైరెక్టర్, సీవోవో తరుణ్ గార్గ్ వెల్లడించారు. కొత్త మాడల్‌తోపాటు పాత మాడళ్లకు కూడా ఈ ధరల పెంపు వర్తించనున్నదన్నారు. ప్రస్తుతం సంస్థ రూ.5.92 లక్షల విలువైన గ్రాండ్‌ఐ10 నియోస్ నుంచి రూ.46.05 లక్షల విలువైన ఎలక్ట్రిక్ వాహనం అయోనిక్ 5 మాడళ్లను దేశీయంగా విక్రయిస్తున్నది.

# పెళ్ళిళ్ళ సీజన్‌తో నగలకు భారీ డిమాండ్ మళ్ళీ
# పెరిగిన పసిడి, వెండి రేట్లు ప్రధాన నగరాల్లో నేటి ధరలు




ఏడాది చివరి నెలకు వచ్చేశాం.. చివరి త్రైమాసికంలో బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు చోటు చేసుకుంటూ అస్థిరంగా కొనసాగుతున్నాయి. ట్రంప్ అమెరిక అధ్యక్షుడిగా ఎంపిక అయ్యాక డాలర్ బలపడుతోంది. దీంతో దేశీయంగా బంగారం,వెండి ధరలు కొంత మేర దిగి వచ్చాయి. అయితే పెళ్ళిళ్ళ సీజన్ మొదలు కావడంతో నగలకు డిమాండ్ నెలకొంది. దీంతో తగ్గినట్లే తగ్గిన బంగారం, వెండి ధరలు మళ్ళీ ఈ రోజు స్వల్పంగా పెరిగాయి. కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు దిగి వచ్చాయి. దీంతో పసిడి ప్రియులు నగల కొనుగోలుకి ఆసక్తిని చూపించారు. అయితే గత మూడు రోజులుగా దేశీయంగా తగ్గిన బంగారం, వెండి ధరలకు కళ్ళెం పడింది. ఈ రోజు పసిడి , వెండి ధరలు మళ్ళీ పెరిగాయి. పెట్టుబడుదరులతో పాటు సామాన్యులు కూడా కొనుగోళ్ళపై ఆసక్తిని చూపిస్తుండడంతో మళ్ళీ పసిడి ధరలకు రెక్కలు వచ్చాయి. అదే బాటలో వెండి కూడా పయనిస్తోంది. ఈ నేపథ్యంలో ఈరోజు(డిసెంబర్ 6 వ తేదీ శుక్రవారం) తెలుగురాష్ట్రాల్లోని ప్రధాన నగరాలతో పాటు దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.. గత కొన్ని రోజులు దేశీయంగా తగ్గిన గోల్డ్, సిల్వర్ ధరలకు ఈ రోజు బ్రేక్ పడింది. ఈ రోజు ఉదయం బులియన్ మార్కెట్‌లో బంగారం ధర మళ్లీ పెరిగింది. శుక్రవారం ఉదయం నాటికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 130 పెరిగింది. దీంతో ఈ రోజు రూ.77,900లకు చేరుకుంది.


### తెలుగు రాష్ట్రాల్లో నేటి పసిడి ధర

శివ ధనుస్సుని శ్రీ రాముడి కంటే ముందు ఎవరు ఎత్తారో తెలుసా. హైదరాబాద్ లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.77,900లుగా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 71,410లకు చేరుకుంది. ఇవే ధరలు తెలుగురాష్ట్రాల్లో ప్రధాన నగారాలైన విజయవాడ, విశాఖ పట్నం, వరంగల్, పొద్దుటూరు వంటి ప్రాంతాల్లో కొనసాగుతున్నాయి.

### దేశంలోని ప్రధాన నగరాల్లో నేటి పసిడి ధర

దేశ రాజధాని హస్తినలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 71,560లుగా కొనసాగుతోంది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 78, 050లకు చేరుకుంది. ముంబయిలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 7,1410లుగా ఉంది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 7,7900లకు చేరుకుంది. చెన్నై లో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.7,1410 ఉంది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 7,790లకు చేరుకుంది. బెంగళూరు 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 7,1410ఉంది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 7,790 0 లుగా కొనసాగుతోంది. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో వెండి ధర కూడా స్వల్పంగా నమోదు అయింది. వెండి ధర కిలోకు ఏకంగా రూ. 1200 పెరిగింది. దీంతో హైదరాబాద్‌లో ఈ రోజు కిలో వెండి ధర మళ్ళీ రూ. 101,100 లకు చేరుకుంది. అయితే దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ. 92,100లుగా కొనసాగుతోంది. అయితే బంగారం, వెండి ధరలు ఈ రోజు మళ్ళీ పుంజుకోవడానికి కారణం పెళ్ళిళ్ళ సీజన్.. స్థానిక నగల దుకాణంలో ఉన్న డిమాండ్ అని తెలుస్తోంది.

# వడ్డీ రేట్లు యధాతథం..



రెపోరేటు 6.50 శాతంగా కొనసాగిస్తున్నట్లు ప్రకటించిన గవర్నర్ శక్తికాంత దాస్

దేశ ఆర్థిక వృద్ధి రేటు మందగించిన నేపథ్యంలో ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో ఆర్‌బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్‌బీఐ నగదు నిల్వల నిష్పత్తి ని 4.50 శాతం నుంచి 4 శాతానికి తగ్గించింది. ఈ నిర్ణయం బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని పెంచడంలో సహాయపడుతుందని, తద్వారా బ్యాంకులు వృద్ధిని వేగవంతం చేయడానికి మరింత ఎక్కువ రుణాలను పంపిణీ చేయగలవని భావిస్తున్నారు. ఆర్‌బీఐ తీసుకున్న ఈ నిర్ణయం రూ.1.16 లక్షల కోట్ల నగదును పెంచడంలో దోహదపడుతుంది. నుండి ఉపశమనం ఇవ్వలేదు. సెంట్రల్ బ్యాంక్ తన పాలసీ రేటులో అంటే రెపో రేటులో ఎలాంటి మార్పు చేయలేదు. రెపో రేటు 6.50 శాతం వద్ద కొనసాగుతోందని, ఫిబ్రవరి 2023 నుండి రెపో రేటులో ఎటువంటి మార్పు లేదని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు చేయకపోవడం వరుసగా ఇది 11వసారి. 2023 ఫిబ్రవరి నుంచి కేంద్ర బ్యాంకు ఈ రేటును ఇలాగే కొనసాగిస్తూ వస్తోంది. క్యాష్ రిజర్వ్ రేషియోలో 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. 4.50 శాతం నుండి 4 శాతానికి తగ్గించారు. నగదు నిల్వల నిష్పత్తి తగ్గింపును రెండు దశల్లో అమలు చేయనున్నారు. దీంతో బ్యాంకింగ్ వ్యవస్థలోకి రూ.1.16 లక్షల కోట్ల అదనపు నగదు అందుబాటులోకి వస్తుంది. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ మూడు రోజుల సమావేశం డిసెంబర్ 4న ప్రారంభం కాగా, ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను శుక్రవారం(డిసెంబర్ 6) ప్రకటించారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, వృద్ధిని కొనసాగించడంతోపాటు ధరలను స్థిరంగా ఉంచడమే మా లక్ష్యం అని ఆర్‌బిఐ గవర్నర్ అన్నారు. అదే సమయంలో వృద్ధిని కొనసాగించడం ముఖ్యమని, ఇది ఆర్‌బిఐ చట్టంలో కూడా ఉందన్నారు. జీడిపి వృద్ధి రేటు క్షీణతపై ఆర్‌బిఐ గవర్నర్ మాట్లాడుతూ, ఆర్థిక వృద్ధి రేటు క్షీణతకు కారణం పారిశ్రామిక ఉత్పత్తి క్షీణత. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో పారిశ్రామిక వృద్ధిరేటు 7.2 శాతం కాగా, రెండో త్రైమాసికంలో 2.1 శాతానికి తగ్గింది. తయారీ రంగం వృద్ధి రేటు తగ్గిందని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ పెరిగిందని, అయితే పట్టణ ప్రాంతాల్లో డిమాండ్ తగ్గుతోందని ఆర్‌బీఐ గవర్నర్ తెలిపారు. ఆర్‌బిఐ వృద్ధి రేటు అంచనాను తగ్గించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో, ఆర్‌బిఐ జిడిపి వృద్ధి రేటు 6.6 శాతంగా అంచనా వేసింది. ఇది అంతకుముందు 7.2 శాతం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో జీపీపీ వృద్ధి రేటు 6.6 శాతంగా, నాల్గవ త్రైమాసికంలో 6.8 శాతంగా ఆర్‌బీఐ అంచనా వేసింది.

## ట్రంప్ రాకతో దూసుకుపోతున్న క్రిప్టోకరెన్సీ
# లక్ష డాలర్లు దాటిన బిట్‌కాయిన్ విలువ



దేశవ్యాప్తంగానే కాదు.. ప్రపంచవ్యాప్తంగా పుష్ప-2 సినీ ప్రపంచాన్ని దున్నేస్తూ దూసుకుపోతోంది. పుష్ప-2 ను 'ది రూలర్' క్యాప్షన్‌తో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన విషయం తెలిసిందే..! సినీ ప్రపంచంలో ఇది రూల్ చేస్తుంటే.. సరిగ్గా ఇదే సమయంలో 'క్రిప్టో' ప్రపంచంలో బిట్‌కాయిన్ రూల్ చేస్తోంది..! క్రిప్టో కరెన్సీలో రారాజుగా వెలుగొందుతున్న బిట్‌కాయిన్ విలువ తాజాగా లక్ష డాలర్ల స్థాయిని దాటి రికార్డు సృష్టించింది. క్రిప్టో ప్రపంచంలో 'ది రూలర్'గా ఎవరికీ అందనంత ఎత్తుకు చేరుకుంది. క్రిప్టో కరెన్సీకి పూర్తి మద్దతు ప్రకటించిన డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకోక ముందే ఇంత భారీగా పెరుగుదల నమోదు చేసుకున్న బిట్ కాయిన్, జనవరిలో ఆయన అధ్యక్ష బాధ్యతలు చేపట్టే సమయానికి 1.25 లక్షల డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది జూలై చివర్లో, డొనాల్డ్ ట్రంప్ నాష్‌విల్లే బిట్‌కాయిన్ కాన్ఫరెన్స్‌కు చేరుకున్నప్పుడు ప్రపంచానికి ఓ సందేశం ఇచ్చారు. తాను అధికారంలోకి రాగానే అమెరికాను ప్రపంచానికి క్రిప్టో రాజధానిగా మారుస్తానని చెప్పారు. ఆ ఒక్క రోజే బిట్‌కాయిన్ ధరలో 4 శాతం కంటే ఎక్కువ పెరిగి ధర 67 వేల డాలర్లకు చేరుకుంది. నవంబర్ మొదటి వారంలో అమెరికన్ ఎన్నికల ఫలితాలు వస్తున్నప్పుడు, బిట్‌కాయిన్ ధర 67 నుండి 68 వేల డాలర్ల మధ్య ఉంది. అయితే ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టోకరెన్సీ అయిన బిట్‌కాయిన్ ధర ఇంత త్వరగా లక్ష డాలర్లు దాటుతుందని నాష్‌విల్లే సదస్సులోగానీ, అమెరికా ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన తర్వాత గానీ ఊహించలేదు. నవంబర్ 5 నుండి బిట్‌కాయిన్ ధర 50 శాతానికి పైగా పెరిగింది. ఏడాది క్రితం నాటి ధరతో పోల్చితే.. బిట్‌కాయిన్‌లో ఇన్వెస్ట్ చేసినవారు 145 శాతానికి పైగా సంపాదించారు.

### ఆల్ టైమ్ రికార్డు ధర

ధర 7 శాతం కంటే ఎక్కువ పెరుగుదలతో %వి%102,656.65 వద్ద ప్రస్తుతం ట్రేడవుతోంది. ట్రేడింగ్ సెషన్‌లో బిట్‌కాయిన్ ధరలు గరిష్టంగా 103,900.47కి చేరుకుంది. ఈ ట్రెండ్ చూస్తుంటే ఏ రకంగా చూసినా దీని ధర మరింత పెరిగే అవకాశం ఉందని క్రిప్టో మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. బిట్‌కాయిన్ ధర త్వరలో 1.25 లక్షల డాలర్లకు చేరుకోవచ్చని భావిస్తున్నారు. వచ్చే ఏడటాది జనవరి 20 తర్వాత బిట్‌కాయిన్ ఈ ధరకు చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు. అప్పటికి డోనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేస్తారు. అలాగే క్రిప్టోకరెన్సీ, దాని మార్కెట్‌కు సంబంధించి కొన్ని సానుకూల ప్రకటనలు, నిర్ణయాలు కూడా తీసుకునే అవకాశం ఉంది. యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్‌చేంజ్ కమిషన్ (%ూజుజ%)కు అధిపతిగా పాల్ ఆట్కిన్స్‌ను నియమించనున్నట్టు ట్రంప్ ఇప్పటికే సంకేతం ఇచ్చారు. ఆయన గతంలో %ూజుజ% కమిషనర్‌గా క్రిప్టో పాలసీ రూపకల్పనకు నాయకత్వం వహించారు. ప్రస్తుతం యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్‌చేంజ్ కమిషన్‌కు నేతృత్వం వహిస్తున్న గ్యారీ గెన్స్‌లర్ కఠినమైన నిబంధనలు, స్క్రూటినీ అమలు చేస్తున్నారు. ట్రంప్ నాయకత్వం సరళీకృత విధానాలతో ముందుకెళ్లనుంది. అందుకే క్రిప్టో మార్కెట్ సానుకూలంగా స్పందిస్తోంది.

### మారిన ట్రంప్ వైఖరి

డోనాల్డ్ ట్రంప్ మొదటి నుంచి క్రిప్టో కరెన్సీకి అనుకూలంగా లేరు. ఆయన మొదటి పర్యాయం అమెరికా అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో క్రిప్టో కరెన్సీని ఒక 'స్కామ్'గా అభివర్ణించారు. అయితే ట్రంప్ హయాంలో కార్పొరేట్ ట్యాక్స్ తగ్గించడం వల్ల మార్కెట్లో లిక్విడిటీ పెరిగి అది క్రిప్టో కరెన్సీలో పెట్టుబడులను ప్రోత్సహించింది. తర్వాత క్రిప్టో ప్రపంచం సామర్థ్యాన్ని గ్రహించిన ట్రంప్.. తాజా ఎన్నికల ప్రచారంలో తనను తాను "క్రిప్టో-ఫ్రెండ్లీ"గా ప్రకటించుకోవడంతో పాటు అమెరికాను క్రిప్టో కరెన్సీకి రాజధానిగా మార్చుతానని ప్రకటించారు.

# వాటి జోలికి వెళ్లొద్దు సెబీ

భారతీయ ప్రతిభూతి और विनिमय बोर्ड
Securities and Exchange Board of India

అనామక ఆన్‌లైన్ వేదికల ద్వారా లభించే అన్‌లిస్టెడ్ డెట్ సెక్యూరిటీస్‌తో జాగ్రత్తగా ఉండాలని, వాటికి జోలికి వెళ్లరాదని గురువారం ఇన్వెస్టర్లను మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ హెచ్చరించింది. ఈ అన్‌రిజిస్టర్డ్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్‌పై ఎటువంటి నియంత్రణా ఉండదని, మదుపరుల రక్షణ వ్యవస్థ కూడా లేదని ఓ ప్రకటనలో సెబీ పేర్కొన్నది. కంపెనీల చట్టం 2013ను ఉల్లంఘిస్తూ 200లకుపైగా ఇన్వెస్టర్లకు అన్‌లిస్టెడ్ సెక్యూరిటీస్‌ను అక్రమ సంస్థలు ఆఫర్ చేస్తున్నాయని సెబీ గుర్తించింది. ఈ క్రమంలోనే పైవిధంగా మదుపరులను అప్రమత్తం చేసింది. వీటిలో పెట్టుబడులు పెడితే చాలా ప్రమాదమని గుర్తుచేసింది. కాగా, లిస్టెడ్ డెట్ సెక్యూరిటీల్లో పెట్టుబడుల కోసం బీఎస్ఈ, ఎన్ఎస్ఈ ఆథరైజ్డ్ స్టాక్‌బ్రోకర్లు నిర్వహించే రిజిస్టర్డ్ ఆన్‌లైన్ బాండ్ ప్లాట్‌ఫామ్స్‌లోకి మాత్రమే వెళ్లాలని ఈ సందర్భంగా సెబీ సూచించింది. ఇదిలావుంటే గత 30 రోజుల్లో ఎలాంటి లావాదేవీలు జరుపని క్లయింట్స్ ఖాతాల్లోని ఫండ్స్ సెటిల్మెంట్‌కు సెబీ నడుం బిగించింది. 3 పనిదినాల్లో సమస్యను పరిష్కరించేలా స్టాక్ బ్రోకర్లకు సెబీ సూచిస్తున్నది. అలాగే ఈక్విటీ మార్కెట్లలో క్లోజ్ యాక్షన్ సెషన్‌ను సెబీ పరిచయం చేయాలని చూస్తున్నది. దేశంలోని ఈక్విటీ క్యాష్ మార్కెట్‌లో స్టాక్స్ క్లోజింగ్ ధర నిర్ధారణకే దీన్ని ప్రతిపాదిస్తున్నది. ఇక ఎక్స్ఛేంజీల రిపాజిటరీ ప్లాట్‌ఫామ్‌పై ఐపీవో డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయాల్సిందిగా మర్చంట్ బ్యాంకర్లను సెబీ ఆదేశించింది. మరోవైపు ఫిజికల్ సెటిల్మెంట్ తప్పనిసరిగా ఉన్న డెరివేటివ్స్ మార్కెట్‌లో సెటిల్మెంట్ రిస్క్‌లను పరిష్కరించేందుకు ఫ్యూచర్స్‌లోకి ఐటీఎం ఆప్షన్స్ డివాల్వింగ్‌పై ఓ కన్సల్టేషన్ పేపర్‌ను సెబీ ఇచ్చింది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethetelugudaily@gmail.com